పేజీలు :12
వెల :5/-

# మీడియా టుడే

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 98 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) గురువారం 09-7-2026 పేజీలు 12 వేల 5/-

## ఆ 1400 కోట్లు ఆంధ్రా కాంట్రాక్టర్లు ఇచ్చినవి కావా?

**క్విడ్‌ప్రో కో ద్వారా వచ్చినవి కావా?**

**ఆ సొమ్ములు అమరుల కుటుంబాలకు పంచిపెట్టండి**

**బీఆర్ఎస్‌కు కవిత డిమాండ్.. కేటీఆర్, హరీశ్‌లపై ధ్వజం**



**కొత్తగూడెం జూలై 9: మీడియా టుడే**
"బీఆర్ఎస్ ఖాతాలో ఉన్న రూ.1,400 కోట్లు క్విడ్ ప్రో కో ద్వారా వచ్చినవి కావా? అవి ఆంధ్రా కాంట్రాక్టర్లు ఇచ్చినవి కాదా?" అని తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపక అధ్యక్షురాలు, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత నిలదీశారు. పార్టీ ఖాతాలో ఉన్న ఆ అవినీతి సొమ్మును అమరవీరుల కుటుంబాలకు రూ.కోటి చొప్పున పంచాలని ఆమె డిమాండ్ చేశారు. కాళేశ్వరం అవినీతిలో అనకొండ అయిన హరీశ్‌రావునే బీఆర్ఎస్ ఇంకా ముందు పెడుతోందని, ఇక ఆ పార్టీ బాగుపడదని, జన్మలో అధికారంలోకి రాదని దుయ్యబట్టారు. తాను మళ్లీ బీఆర్ఎస్ లోకి వెళ్తానంటూ కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కానీ.. కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు మళ్లీ బీఆర్ఎసలో చేరేదే లేదని ఆమె తేల్చి చెప్పారు. బాయిబాట కార్యక్ర మంలో భాగంగా గురువారం కొత్తగూడెం పీవీకే- 5 ఇంక్లైన్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహి ంచిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. కేటీఆర్, హరీశ్‌రావులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "బీఆర్ఎస్ పార్టీని జోడెద్దలాగా నడపాల్సినోళ్లు.. ఇద్దరూ కూడా దున్నపోతుల్లాగా ప్రజల సమస్యలను మర్చిపోయి అడ్డగోలుగా అవినీతిపరులను కాపాడుతు న్నారు" అని నిప్పులు చెరిగారు. "ఇంగ్లిష్ పేపర్లలో నా గురించి వార్తలు వస్తే కేటీఆర్ ఢిల్లీకి ఫోన్ చేసి 'ఎందుకేస్తారు?' అని ఇంగ్లిష్‌లో అడుగు తాడట. వాళ్లు ఫోన్ చేసి చెప్తారు నాకు.. ఇంత సిగ్గులేని వ్యవహారమె ందుకు?" అని నిలదీశారు.

# మమ్మల్ని కొంత కాలం పని చేయనివ్వండి

**మీ కడుపులో విషాన్నంతా మా మీద, ప్రజల మీద కక్కకండి**

**చివరి 6 నెలలూ ఎలాంటి రాజకీయాలకైనా సిద్ధమే.. లేదంటే ఈ 30 నెలల ప్రగతిపై చర్చకు రావాలి**

**కాలుష్యకారక పరిశ్రమలన్నీ ఓఆర్ఆర్ బయటకు.. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే లక్ష్యం: సీఎం రేవంత్**

**రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం సీతారాంపూర్‌లో నెక్స్ జెన్ సోలార్ మాడ్యూల్ యూనిట్ ప్రారంభం**

**రంగారెడ్డి,జూలై 9: మీడియా టుడే**
"ప్రతి విషయంలో రాద్ధాంతం వద్దు. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు చేద్దాం. మమ్మల్ని కొంత కాలం పనిచేయనివ్వండి" అని సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్షాలకు సూచించారు. రాజకీయంగా ఎన్ని ఆరోపణలు వచ్చినా తమ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. రంగారెడ్డిజిల్లా షాబాద్ మండలం సీతారాంపూర్ పారిశ్రామిక వాడలో ప్రీమియర్ ఎనర్జీస్ సంస్థ నిర్మించిన నెక్స్ జెన్ సోలార్ మాడ్యూల్ తయారీ యూనిట్‌ను గురువారం ప్రారంభించిన సీఎం.. అల్యూమినియం ప్లాంటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించి, ప్రతిపక్షాల తీరుపై విమర్శలు చేశారు. "ప్రతి రోజూ మీలో బాధ, దుఃఖంతో పాటు అధికారం కోల్పోయిన అసహనం కన్పిస్తోంది. మీ కడుపులో ఉన్న విషాన్నంతా ప్రభుత్వం, ప్రజల మీద కక్కకండి" అని విపక్షాలనుద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రజలకు తమకు 5 ఏళ్లపాటు అ?ధికారాన్నిస్తూ ఇచ్చారని గుర్తుచేసిన సీఎం.. చివరి ఆరు నెలలూ ఏ రాజకీయాలకైనా తాము సిద్ధమేనన్నారు. "ఈ రోజు మేము చేసిందేమిటి? ఆ రోజు మీరు చేసిందేమిటి? అనేదానిపై చర్చిద్దాం. కాదూ కూడదంటే.. గడిచిన 30 నెలల్లో విద్య, ఆరోగ్యం, ఆర్థిక



రంగాలకు సంబంధించి తాజాగా కేంద్రం విడుదల చేసిన నివేదికల మీద చర్చిద్దాం రండి" అని విపక్షాలకు సవాల్ విసిరారు. 2024లో విద్యారంగంలో దేశంలో 36 స్థానంలో ఉన్న తెలంగాణ ఇప్పుడు 18వ ర్యాంకులోకి వచ్చిందని గుర్తుచేశారు. రాబోయే రోజుల్లో రాష్ట్రాన్ని విద్యతోపాటు.. ఆరోగ్యం, ఆర్థిక రంగాల్లో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే.. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే ఉత్తమ నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు సీఎం చెప్పారు. హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాలను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాజధానిని కాలుష్యరహితంగా మార్చడం కోసం.. త్వరలోనే నగరంలోని కాలుష్య కారక పరిశ్రమలనన్నింటినీ ఔటర్ రింగ్ రోడ్ బయటకు తరలించనున్నట్లు వెల్లడించారు. ఔటర్ రింగ్ రోడ్- రీజనల్ రింగ్ రోడ్ మధ్య ఉన్న ఖాళీ ప్రదేశాల్లో పారిశ్రామిక వాడలను అభివృద్ధి చేస్తామన్నారు.

# మీ ఆస్తి.. మీ అధికారం..

## భవిష్యత్తులోనూ ఆక్రమించకుండా కట్టుదిట్టం: సీఎం చంద్రబాబు

**రాజముద్రతో పాస్ పుస్తకాల జారీ.. రైతులకు ఆస్తి పన్నును ఎన్టీఆర్ రద్దు చేశారు**

**నేను ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాను.. సరిహద్దు రాళ్లపై నాడు జగన్ బొమ్మలు**

**తండ్రికి సమాధి వద్ద పూజలు.. తల్లికి క్షోభ.. ఇలాంటి వాడు సమాజానికి అవసరమా?**

**సీతమ్మను నీచంగా మాట్లాడిన రావణ్‌కు గొడ్డలి పార్టీ ఆర్థిక సాయం.. ఇది న్యాయమా?**

**గత ఐదేళ్లూ రాయలసీమలో రక్తచరిత్ర.. దాన్ని స్వర్ణ, రైజింగ్ సీమగా మారుస్తున్నా**

**2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70,605 పుస్తకాల పంపిణీయే లక్ష్యం**

**నంద్యాల జిల్లా బనగానపల్లెలో సీఎం వెల్లడి.. రైతులకు పాస్ పుస్తకాల పంపిణీ**

**నంద్యాల, జూలై 9: మీడియా టుడే**
భవిష్యత్‌లోనూ ప్రజల ఆస్తులను ఆక్రమించకుండా, ప్రజల ఆస్తిపై ప్రజలకే సర్వహక్కులు ఉండేలా రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలను అందజేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. నంద్యాల జిల్లా బనగానపల్లెలో గురువారం జరిగిన 'మీ భూమి- మీ హక్కు' గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. ముందుగా బనగానపల్లె తహశీల్దార్ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం 'మీ భూమి- మీ హక్కు' గ్రామ సభలో రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... గడిచిన రెండేళ్లుగా రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన ప్రజలకు అందుతోందన్నారు. గత పాలకుల పాపాలు ప్రజలకు శాపాలుగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. "గత ఐదేళ్ల పాలనలో తమ మాట వినని రైతుల భూములను 22ఏలో పెట్టి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములను లాక్కునేందుకు ప్రయత్నం చేశారు. మేం అధికారంలోకి రాగానే ఆ దుర్మార్గ చట్టాన్ని రద్దు చేసి, భూ వివాదాలకు చెక్ పెట్టాం. ధృడ సంకల్పంతో ముందుకుపోతున్నాం. గత పాలకులు భూమి పత్రాలపైనా..సర్వే రాళ్లపైనా తమ ఫొటోలు ముద్రించుకున్నారు. ఆ ఫొటోల పిచ్చిని తొలగించేలా, కట్టుదిట్టమైన రాజముద్రతో పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తున్నాం. అంతేకాకుండా నవాబుల పాలన నుంచీ సుదీర్ఘంగా ఉన్న భూ సమస్యలను కూడా పరిష్కరించాం. పేద రైతుల కష్టాలను





గుర్తించి భూములపై పన్నును రద్దు చేసిన మహనీయుడు ఎన్టీఆర్. అదే స్ఫూర్తితో 2027 మార్చి నాటికి 9833 గ్రామాల్లో 72,70,605 పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసి, ఎలాంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడమే నా లక్ష్యం." అని చంద్రబాబు అన్నారు. సంతృప్తి స్థాయిలో నంద్యాల జిల్లా రాష్ట్రంలో 16వ స్థానంలో ఉందని, మరింత మెరుగైన ఫలితాలను సాధించాలని చంద్రబాబు కలెక్టర్ రాజకుమారికి దిశ నిర్దేశం చేశారు. అదేవిధంగా కొలిమిగుండ్లలో జలధార- జలహారతి అతి తక్కువ రోజుల్లోనే 1,700 ఎకరాలకు సాగునీరు అందేలా చేసిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని అభినందించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే...

**సీమలో గొడ్డలి పార్టీ రక్త చరిత్ర**
"గత ఐదేళ్లలో గొడ్డలి పార్టీ రాయలసీమలో రక్త చరిత్ర రచించింది. సొంత బాబాయిని హత్య చేసి నాపై తప్పుడు ప్రచారం చేశారు. గంజాయి, రౌడీలు, గూండాలను ప్రోత్సహించే దిశగా గొడ్డలి పార్టీ వ్యవహరించింది. గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వం రాయలసీమలో అభివృద్ధి.. సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.

## కడియంకు దమ్ముంటే మంత్రి పదవి తెచ్చుకోవాలి

**లేదంటే రాజీనామా చేయాలి: కొండా సురేఖ**

**శ్రీహరిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని**

**టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌కు మంత్రి ఫిర్యాదు**



**హైదరాబాద్, జూలై 9 : మీడియా టుడే**
"కడియం శ్రీహరి 40 ఏళుగా రాజకీయాల్లో ఉన్నారు. మంత్రిగా పనిచేశారు. ఇప్పుడు ఎమ్మెల్యేగా ఇమడలేకపోతున్నారు. ఆయనకు దమ్ముంటే మంత్రి పదవి తెచ్చుకోవాలి. లేకుంటే నోరుమూ సుకుని రాజీనామా చేసి ఇంట్లో కూర్చోవాలి" అని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. విలువలు ఉన్న వ్యక్తి అయితే కడియం శ్రీహరి పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ జెండా మీద గెలవాలని సవాలు విసిరారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్ ఎమ్మెల్యేనని చెప్పుకుంటున్నారని, బిడ్డని మాత్రం కాంగ్రెస్ కండువా కప్పి గెలిపించుకున్నారని అన్నారు. తన భర్త పదవి ఉండగానే వైసీపీలో చేరినప్పుడు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారని సురేఖ గుర్తు చేశారు. కాంగ్రెస్‌లోకి వచ్చినపుడు బీఆర్ఎస్ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవి నాలుగేళ్లు ఉండగానే రాజీనామా చేశామన్నారు. దేవాదాయ శాఖపై కడియం శ్రీహరి సమీక్ష చేశారన్న వివాదంపై ఇప్పటికే అధిష్టానం, సీఎంకు ఫిర్యాదు చేసిన మంత్రి కొండా సురేఖ తాజాగా టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కూడా ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో.. మహిళా మంత్రినైన తనను కడియం శ్రీహరి రాజకీ యంగా ఇబ్బంది పెడుతున్నాడని, ఆయనపైన పార్టీ పరంగా క్రమశిక్షణా చర్యలు తీసుకోవా లని కోరారు. మహేశ్‌గౌడ్ స్పందిస్తూ ఈ వివాదంపైన త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని కొండా సురేఖకు హామీ ఇచ్చారు. అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ కడియం శ్రీహరి తీరుపై పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి మీనాక్షీ నటరాజన్‌కూ 14న స్వయంగా ఫిర్యాదు చేస్తానన్నారు.

## బండి భగీరథ్‌కు బెయిల్

**షరతులతో మంజూరు చేసిన హైకోర్టు**

**ప్రతి వారం పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలి**

**బాధితురాలిని, సాక్షులను సంప్రదించవద్దు**

**మీడియాతో మాట్లాడొద్దు..**

**పాస్‌పోర్టును కోర్టులో సరెండర్ చేయాలి: న్యాయస్థానం**


**పోక్సో కేసులో 55 రోజులు జైలులో భగీరథ్**




**హైదరాబాద్, జూలై 9: మీడియా టుడే**
పోక్సో కేసులో నమోదైన ఆరోపణల నేపథ్యంలో జైలులో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజ య్ కుమారుడు బండి సాయి భగీరథ్‌కు హైకోర్టు గురువారం పలు షరతులతో బెయిల్ మంజూరు చేసింది. నిందితుడు భగీరథ్ 55 రోజులుగా జైల్లో ఉండటం, ఇప్పటికే 25 మంది సాక్షుల విచారణ జరగటం, దర్యాప్తు సైతం దాదాపు పూర్తి అయిన నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ కే సుజన ధర్మాసనం బెయిల్ ఇస్తున్నట్లు పేర్కొంది. అయితే ఫిర్యాదుదారుల అభ్యంతరాలను దృష్టిలో పెట్టుకుని కఠిన షరతులు విధిస్తున్నట్లు తెలిపింది. 'పిటిషనర్ రూ.లక్ష వ్యక్తిగత బాండ్‌తోపాటు ట్రయల్ కోర్టు నిర్ణయం మేరకు రెండు పూచీకత్తులు సమర్పించాలి. 8 వారాల వరకు లేదా చార్జిషీటు దాఖలయ్యే వరకు ప్రతి సోమవారం పోలీస్ స్టేషన్‌లో హాజరు కావాలి. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగాగానీ బాధితురాలు, ఫిర్యాదు దారు, సాక్షులతో ఎలాంటి సంప్రదింపులు జరపరాదు. బాధితురాలికి సంబంధించిన ఇల్లు, పరిసరాలు, విద్యాసంస్థలు, ఇతర ప్రదేశాలకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లకూడదు. బెదిరింపులు, కఠినంగా వ్యవహరించడం వంటి చర్యలకు పాల్పడవద్దు. మీడియా, సోషల్‌మీడియాలో ప్రస్తుత నేరం లేదా ఇతర అంశాల గురించి మాట్లాడరాదు. అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లరాదు. పాస్‌పోర్ట్‌ను సరెండర్ చేయాలి. ఈ షరతులను భగీరథ్ ఉల్లంఘిస్తే ఫిర్యాదుదారులు బెయిల్ రద్దును కోరవచ్చు' అని హైకోర్టు స్పష్టం చేసింది.

# హెచ్1బీ, గ్రీన్‌కార్డ్ మరింత కఠినం

**- అమెరికా ఇమ్మిగ్రేషన్ నిబంధనల్లో భారీ మార్పులు - ఆగస్టు నుంచి కొత్త రూల్స్.. - భారతీయ విద్యార్థులు, ఉద్యోగులకు కష్టాలే**



**న్యూఢిల్లీ, జూన్ 9: మీడియా టుడే**
తమ దేశంలోకి వలసదారుల రాకను నియంత్రిస్తున్న అమెరికా సర్కార్.. ఇప్పుడు మరిన్ని ఆంక్షలతో ఇమ్మిగ్రేషన్ నిబంధనలను కఠినతరం చేస్తోంది. హెచ్1బీ, స్టూడెంట్ వీసా, గ్రీన్‌కార్డు ప్రాసెస్‌ను కఠినం చేస్తూ కొత్త రూల్స్ ప్రతిపాదించింది. దీంతో విదేశీ నిపుణులు, విద్యార్థులు, కంపెనీలకు కష్టాలు పెరగనున్నాయి. ముఖ్యంగా అమెరికాకు వలస వెళ్లే వారిలో ఎక్కువగా ఉండే భారతీయులకు ప్రతిపాదిత నిబంధనలు చిక్కులు తెచ్చిపెట్టనున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ (డీహెచ్ఎస్), కార్మిక, విదేశాంగ శాఖల ఏకీకృత నియంత్రణ అజెండాలో భాగంగా ఆ నిబంధనలు తయారు చేశారు. ఇప్పటి వరకు అవి అమల్లోకి రాకపోయినా, వాటి ఉద్దేశం మాత్రం స్పష్టంగా వెల్లడైంది. ఆ నిబంధనలు అమలైతే, అర్హత ప్రమాణాలు కఠినమవుతాయి. అలాగే పేపర్ వర్క్ పెరుగుతుంది. విదేశీ ఉద్యోగులను తెచ్చుకునే కంపెనీలపై నిశిత పరిశీలన ఉంటుంది. వారి కి ఖర్చులు కూడా తలకుమించిన భారమవుతాయి. ఈ కొత్త నిబంధనల ప్రభావం ఎక్కువగా హెచ్1బీపై పడనుంది. ప్రస్తుతం ఈ వీసాపై ఏటా 85 వేల విదేశీ ఉద్యోగులను తీసుకొచ్చి అమెరికా కంపెనీలు నియమించుకుంటున్నాయి. ఆగస్టు నెలలో డీహెచ్ఎస్ తీసుకొచ్చే ఓ కొత్త నిబంధన ద్వారా హెచ్1బీ ప్రోగ్రామ్‌లో మార్పులు రానున్నాయి. ప్రస్తు తం వర్సిటీలకు, పరిశోధన సంస్థలకు ఉన్న మినహాయింపులు ఇకపై పరిమితం అవుతాయి. థర్డ్ పార్టీ క్లయింట్ సైట్ల ద్వారా హెచ్1బీ వర్కర్లను నియమించుకునే కంపెనీలకు నిబంధనలు కూడా కఠినం కానున్నాయి. ఈ థర్డ్ పార్టీ ప్లేస్‌మెంట్ విధానాన్ని భారతీయ ఐటీ, కన్సల్టింగ్ కంపెనీలు ఎక్కువగా వినియోగిస్తాయి. ఇకపై వీరు నియమించుకునే ఉద్యోగి ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉన్నాడని పేపర్లతో పాటు రుజువు చేయాల్సి ఉంటుంది.

**గ్రీన్‌కార్డు స్పాన్సర్‌షిప్ మరింత ఖరీదు**
హెచ్1బీ వీసాలు, ఉద్యోగ ఆధార గ్రీన్‌కార్డుల స్పాన్సర్‌షిప్ ఫీజును పెంచాలని కార్మిక శాఖ భావిస్తోంది. ప్రస్తుతం ఉన్న హెచ్1బీ, పీఈఆర్ఎమ్ లేబర్ సర్టిఫికేట్ ఉన్న వారి వేతన స్థాయిలను సవరించనుంది. ఈ ప్రతిపాదనతో ఎంట్రీ స్థాయి వేతనం 17 పర్సంటైల్ నుంచి 34 పర్సంటైల్‌కు పెరగనుంది. ఉన్నత స్థాయి వేతనాలు కూడా పెంచాల్సి ఉంటుంది. దీనివల్ల విదేశీ కార్మికులకు స్పాన్సర్ కంపెనీలు కనీస వేతనాలను భారీగా పెంచాల్సి వస్తుంది.

# కవిత సంచలన ఆరోపణలు

**"క్విడ్ ప్రో కో" ఇచ్చిపుచ్చుకునే ఒప్పందం ద్వారా కేటీఆర్ అవినీతికి పాల్పడ్డారు**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నీటి మీద కనీస అవగాహన లేదు**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 09:**
"బి.ఆర్.ఎస్ పార్టీ బ్యాంకు ఖాతాల్లోని రూ.1,400 కోట్లు ఆంధ్ర కాంట్రాక్టర్ల నుండి ఇచ్చిపుచ్చుకునే పద్ధతిలో వచ్చాయి.అది అవినీతి సొమ్ము మరియు దానిని తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1 కోటి చొప్పున పంపిణీ చేయాలి.ఆంధ్రోళ్ల పైసలతో బతుకుతున్న బీఆర్ఎస్ పార్టీ అని తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు.నేను బ్రతికి ఉన్నంత వరకు బి.ఆర్.ఎస్ లో చేరను.ప్రదీప్ కన్స్ట్రక్షన్స్‌తో జరిగిన "క్విడ్ ప్రో కో" ఇచ్చిపుచ్చుకునే ఒప్పందం ద్వారా కేటీఆర్ అవినీతికి పాల్పడ్డారు.హరీష్ రావు కంపెనీ శ్రీ చైతన్య విద్యాసంస్థలకు పాలు సరఫరా చేస్తుంది. 500 మందికి పైగా విద్యార్థులు ఉన్న అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు విజయ డెయిరీ నుండి పాలు కొనుగోలు చేయడాన్ని ప్రభుత్వం తప్పనిసరి చేయాలి.ఈ కళాశాలలు భారీ ఫీజులు వసూలు చేయడం లేదా?.ది పయనీర్‌ను బి.ఆర్.ఎస్ స్వాధీనం చేసుకుంది.188 కోట్లు పెట్టి "ది పయనీర్" ఇంగ్లీష్ పేపర్ ను కేటీఆర్ కొన్నాడు.అంటే ఎంత అవినీతి సొమ్ము ఉందో అర్థం అవుతుంది.అందులో వచ్చేదేదీ నమ్మకండి.ఫీనిక్స్ ను కేటీఆర్, హరీష్ రావు పోషించి, రక్షించలేదా? ఈ ఫీనిక్స్ అనే వ్యక్తి ఎవరు? అతను తెలంగాణకు చెందినవాడా లేక ఆంధ్రకు చెందినవాడా?.కేసీఆర్ ప్రభుత్వం మరియు హరీష్ రావు కేటాయించిన అన్ని భూములను మేము సమీక్షిస్తాము. కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర కాంట్రాక్టర్లకు. అటువంటి భూమిలోని ప్రతి చదరపు గజం తిరిగి తీసుకోబడుతుంది.పార్టీ పెట్టుకుని నా పని నేను చేసుకుంటూ ముందుకు సాగుతుంటే, మా పార్టీతో ఎలాంటి భయం లేదు అని చెప్పే బీఆర్ఎస్ నాయకులే ఎన్నికల సంఘానికి వెయ్యికి పైగా ఫిర్యాదులు చేసి తమ అభద్రతాభావాన్ని బయటపెట్టుకున్నారు.సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాల కోసం కచ్చితంగా నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టి పెండింగ్ లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాలు క్లియర్ చేయాలి. మెడికల్ బోర్డు పెడతామంటూ అనుబంధ సంఘాలతో లీకులు ఇప్పించడం కాదు, ప్రభుత్వం తరఫున స్పష్టమైన ప్రకటన చేయాలి. లేదంటే ప్రజాస్వామ్యయుతంగా నిరాహార దీక్ష చేస్తా.అధికారులు చెప్పింది మాట్లాడటం తప్ప, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నీటి మీద కనీస అవగాహన లేదు. మేడిగడ్డతో సంబంధం లేకుండా అరకిలోమీటర్ రాళ్ల గోడ కట్టి కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉన్నప్పటికీ అహంకారం, గత ప్రభుత్వంపై కక్షతో రైతులకు అన్యాయం చేస్తున్నారు.

# జిల్లాలోని రైతులకు అనువైన పంటల సాగు పై అవగాహన

**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 9**

వాతావరణం లో ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడుచున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని రైతులకు అనువైన పంటల సాగు పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ అధికారులను ఆదేశించారు.గురువారం రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావం వల్ల ఇప్పటి వరకు జిల్లాల వారీగా కురిసిన వర్షాలు, రిజర్వాయర్ లో ఉన్న నీటి లభ్యత, రైతులకు ఇవ్వాల్సిన సూచనల పై రాష్ట్ర ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎల్ నినో ప్రభావం వల్ల రాష్ట్రంలో ఇప్పటి వరకు లోటు వర్షపాతం నమోదు అయ్యాయని, రానున్న మూడు నెలలు సైతం ఆశించిన స్థాయిలో వర్షాలు పడే అవకాశం లేదని వాతావరణ శాఖ నివేదికలు ఇస్తున్న నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్లు జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులతో ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించి రైతులకు పంట మార్పిడి పై తగిన సూచనలు, సలహాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లను సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇరిగేషన్, వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు.జూరాల, రామన్ పాడ్ రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వలు, రిజర్వాయర్ లోకి వస్తున్న నీటి పై ఇరిగేషన్ అధికారులకు వివరాలు అడిగారు. ప్రస్తుతం జూరాలకు పై నుండి ఎలాంటి నీటి ప్రవాహం లేవని, కర్ణాటకలో వర్షాలు బాగా పడితే ఆల్మట్టి నుండి నీరు వదిలితే కాస్త వచ్చే అవకాశం ఉందని అవి తాగు నీటికి సరిపోతుందని ఇరిగేషన్ సి.ఈ రహిమొద్దీన్ వివరించారు. స్పందించిన కలెక్టర్ నీటి లభ్యత, ఎల్ నినో ప్రభావం దృష్ట్యా మండలాల వారిగా రైతులతో మాట్లాడి ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా పంటలు సాగు చేసే విధంగా అవగాహన కల్పించాల్సిందిగా విషయం వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. బోరు ఉండి రెండెకరాలకు పైన ఉన్న రైతులు పామాయిల్ పంట సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మినుములు, కందులు వంటి ఇతర పంటలు సాగు చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, ఇరిగేషన్ సీఈ రహీముద్దీన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆంజనేయులు, ఉద్యానవన శాఖ అధికారి విజయ భాస్కర్, ఇరిగేషన్ ఈ ఈ లు, డి. ఈ లు తదితరులు పాల్గొన్నారు.




# విబిజిరామ్‌జీ పథకాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో శాశ్వత ప్రభుత్వ ఆస్తులు నిర్మించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను శాస్త్రీయంగా రూపొందించాలి**

**పాఠశాలలు, అంగన్‌వాడీలు, గ్రంథాలయాలు, గోదాములు, కోల్డ్ స్టోరేజీలతో సహా 318 రకాల పనులకు అవకాశం**

**కనీసం 50 శాతం నిధులను ఆస్తుల సృష్టికే వినియోగించాలి - రోడ్లు, డ్రైన్లకే పరిమితం కాకుండా గ్రామాల భవిష్యత్ తరతరాలకు ప్రయోజనం చేకూరే పనులు చేపట్టాలి**

**ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక - గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక పై 10 మండలముల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**జగిత్యాల మీడియా టుడే- జూలై 9**

వి.బి.జి.రామ్‌జీ (ఎదీ+=ూవీ+) పథకాన్ని సద్వినియోగం చేసుకుని గ్రామాల్లో శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సూచించారు.గురువారం జిల్లా కలెక్టరేట్‌లో 10 మండలాలు సారంగాపూర్, బీర్ పూర్, రాయికల్, జగిత్యాల రూరల్, జగిత్యాల అర్బన్, ధర్మపురి, బుగ్గారం, ఎండపెల్లి, వెల్గటూర్, గొల్లపెల్లి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు. మాస్టర్ ట్రైనర్/ ఎం.పి.డి.ఓ. చిరంజీవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, వి.బి.జి.రామ్‌జీ పథకం, నరేగా పథకంలో వచ్చిన మార్పులను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ, 2005లో గ్రామీణ ప్రాంతాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని, గత 21 సంవత్సరాలుగా ఈ పథకం విజయవంతంగా అమలై గ్రామీణ ప్రాంతాల్లో పేదరికం గణనీయంగా తగ్గిందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు, విద్యా స్థాయి కూడా ఎంతో మెరుగుపడ్డాయని తెలిపారు.గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని, చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, మంజూరైన నిధులతో పూర్తయిన పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు.?గ్రామనలోని వనరులను వినియోగిం చుకుని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.ప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి, పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని,గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని,ఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసే విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.మారిన పరిస్థితులకు అనుగుణంగా ఉపాధి కల్పించడంతో పాటు గ్రామాల్లో శాశ్వత ఆస్తుల సృష్టే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం వి.బి.జి.రామ్‌జీ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. గతంలో ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజుల ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఉండగా, కొత్త పథకం ద్వారా గ్రామాలకు ఉపయోగపడే ఆస్తుల నిర్మాణంపై ప్రధానంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం జూలై 1 నుంచి అమల్లోకి వచ్చిందన్నారు.గతంలో నరేగా నిధుల్లో అధిక భాగం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికే వినియోగించారని, కొత్త పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తే గ్రామాలను అద్భుతంగా అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.నరేగా పథకంలో ప్రభుత్వ పాఠశాలలకు అదనపు తరగతి గదుల నిర్మాణానికి అవకాశం లేకపోయినా, కొత్త వి.బి.జి.రామ్‌జీ పథకంలో ఆ అవకాశం కల్పించారని తెలిపారు. జిల్లాలో అవసరమైన ప్రభుత్వ పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, సైన్స్ ల్యాబ్‌లు, మరుగుదొడ్లు, కిచెన్ షెడ్లు, ప్రహరీ గోడల నిర్మాణాన్ని ఈ పథకం ద్వారా చేపట్టాలని



సూచించారు.అదేవిధంగా గ్రామీణ గ్రంథాలయాలు, అంగన్‌వాడీ భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, సోలార్ వీధి దీపాలు, బస్ స్టాండ్లు, గోదాములు, కోల్డ్ స్టోరేజీలు తదితర 318 రకాల అభివృద్ధి పనులను ఈ పథకం ద్వారా చేపట్టే అవకాశం ఉందన్నారు. కేవలం సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికే పరిమితం కాకుండా గ్రామాలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరే పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.మొత్తం నిధుల్లో కనీసం 50 శాతం నిధులను శాశ్వత ఆస్తుల సృష్టికే వినియోగించేలా గ్రామపంచాయతీలు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లు నిర్మించడం అవసరమే అయినప్పటికీ, గ్రామానికి తరతరాల పాటు ఉపయోగపడే ఆస్తులను సృష్టిస్తే ప్రజలు చిరకాలం గుర్తుంచుకుంటారని ప్రజాప్రతినిధులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజ గౌడ్, జెడ్పీ సి ఈ ఓ గౌతం రెడ్డి, డి ఆర్ డి ఓ రఘువరన్, డిపిఓ మధుసూదన్, మాస్టర్ ట్రైనర్/ ఎం.పి.డి.ఓ. చిరంజీవి, సంబంధిత జిల్లా అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాల్లో భూముల రీ సర్వే ప్రక్రియను సాంకేతిక పరిజ్ఞానంతో పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి జూలై 9**

భూ రీసర్వే ప్రక్రియ, భూ భారతి కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారంపై సీసీఎల్ఏ లోకేష్ కుమార్ గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు. డీజీపీఎస్ రోవర్స్, జీఐఎస్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు.రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. భూ భారతి పెండింగ్ దరఖాస్తులకు సంబంధించి 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సర్వే సంబంధిత ప్రతి దరఖాస్తును సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. భూ రీసర్వే పనులు, భూ భారతి పెండింగ్ ఫైళ్ల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రైతులకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందేలా కృషి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏవో భాను ప్రకాష్, సర్వే ఏడి శ్రీనివాసులు, రెవెన్యూ సెక్షన్స్ సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# పినపాక మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా చిట్టిమల్ల ప్రసాద్

**పినపాక జులై 09(మీడియా టుడే )**



పినపాక మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా చిట్టిమల్ల ప్రసాద్ ను రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల రమేష్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పినపాక మండలంలో చురుకుగా పనిచేస్తున్నందుకు నియమించినట్లు తెలిపారు. పినపాక మండలంలోని పలువురు నాయకులు చిట్టిమల్ల ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ.... ఈ అవకాశాన్ని కల్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు, రాష్ట్ర, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. శక్తివంచన లేకుండా పని చేస్తానని ప్రసాద్ తెలిపారు.

# వేములకొండలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశంను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం**

**ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి**


**మీడియా టుడే వలిగొండ జూలై : 09**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామంలో బుధవారం రోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపలుపుల రాములు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేసి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఏర్పుల వెంకటేశం చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వాకిటి అనంతరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బత్తిని సహదేవ్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సామ రాంరెడ్డి, వలిగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ ఎస్.కె రసూల్, సీనియర్ నాయకులు కాసుల వెంకన్న వేములకొండ గ్రామపంచాయతీ వార్డు మెంబర్లు తదితర నాయకులు ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు

# హాలియా మున్సిపాలిటీలో నీ 2002 ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**



కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక సమగ్ర ఓటర్ జాబితా (ఎస్ ఐ ఆర్) లో భాగంగా ప్రతి ఒక్క ఓటరుకు ఎన్యుమరేషన్ ఫారమ్స్ అందజేయడం జరిగింది.మీ యొక్క 2002 ఓటు వివరాలు తెలువక కొంతమంది ఇబ్బంది పడుతున్నారని, నా యొక్క పర్యవేక్షణలో నాకు తెలిసింది.అట్టి విషయంపై మీకు తెలియజేయునది ఏమనగా 2002లో ఓటు వివరాలను తెలుసుకోవాలంటే మీకు నేను ఒక ఆన్లైన్ వీడియో రికార్డ్ చేసి షేర్ చేస్తున్నాను. మీ యొక్క 2002 వివరాలను తెలుసుకొనిమీ ఎన్యుమరేషన్ ఫామ్ లో నింపి త్వరగా సంబంధిత బి.ఎల్.ఓ గారికి సబ్మిట్ చేయగలరు. మీ యొక్క సంబంధిత బి ఎల్ ఓ ఫోన్ నెంబర్ మరియు పేరు, మీ యొక్క ఎనిమిరేషన్ ఫామ్ పైన ఉంటుంది గమనించగలరు.ఇంకా 10 రోజులు గడువు మాత్రమే ఉన్నది.లేనియెడల మీయొక్క ఓటరు గుర్తింపు రద్దు చేయడం జరుగుతుంది.కావున హాలియా మున్సిపాలిటీ ఓటర్ మహాశయులందరూ ఇట్టి విషయాన్ని గమనించి మీ యొక్క ఓటుని కాపాడుకోగలరు అని హాలియా ప్రజలను ఉద్దేశించి మున్సిపాలిటీ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు పత్రిక సమావేశంగా వివరించినారూ

# అర్హత గల ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు

**హాలియా టౌన్ నల్లగొండ జిల్లా మీడియా టుడే రిపోర్టర్**



గురువారం రోజు హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు లో చెన్నోజు పారిజాత కు మంజూరు అయిన ఇందిరమ్మ ఇంటి భూమిపూజ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గౌరవ సలహాదారు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు మజహర్ మొహియుద్దీన్, వార్డు ఆఫీసర్ చిలుముల వెంకయ్యలలు, పాల్గొని నిర్మాణ పనులు ప్రారంభించి లబ్ధిదారుకు మంజూరి పత్రం అందించడం జరిగినది.అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ,నాగార్జునసాగర్ నియోజకవర్గ శాసనసభ్యులు కుందూరు జైవీర్ గారు అర్హత గల ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారని నియోజకవర్గం అభివృద్ధి కొరకై నిరంతరం శ్రమిస్తున్నారని తెలపడంతోపాటుగా హాలియా మున్సిపాలిటీ మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుటకు కృషి చేస్తున్నారని తెలిపినారు ఇట్టి కార్యక్రమంలో డిసిసి సహాయ కార్యదర్శి పొదిల కృష్ణ, నియోజకవర్గ ఎస్టి సెల్ అధ్యక్షులు సపావత్ పాండునాయక్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్మటి వెంకట్ రెడ్డి, నియోజకవర్గ ఐఎన్టియుసి అధ్యక్షులు అన్వరుద్దీన్,వార్డు ముఖ్యులు ముత్యాల జానయ్య,చీమట పుల్లయ్య, ముత్యాలరావు, లబ్ధిదారులు తదితరులు పాల్గొనడం జరిగినది.

# వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 9 న్యూస్**



మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ లో గల ప్రజాభవన్ లో జరిగిన అనూష మరియు రమేష్ ల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవర ులను ఆశీర్వదించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు

**జగిత్యాల మీడియా టుడే- జూలై 9**



జగిత్యాల పట్టణం లోని స్థానిక హనుమాన్ వాడ లో పోచమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహించారు.. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకొని అమ్మవారిని కొలుస్తూ వెళ్లి నైవేద్యం సమర్పించారు..కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు అయ్యోరి సుధాకర్ కౌన్సిలర్ కూతురు శేఖర్ బుసి మల్లేష్ పాలకుర్తి రాజు బుసి మణి మామిడి శ్రీనివాస్ లక్కం మల్లేష్ ప్రణయ్ మున్నూరుకపు యువజన సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పిటి జి గురుకుల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ చికిత్స అందిస్తున్న వైద్యులు

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 9):**




అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూర్ పిటిజి గురుకుల విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కావడంతో వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థులకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు.చికిత్స వివరాలను టిపిసిసి ఉపాధ్యక్షులు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఫుడ్ పాయిజన్ పై ఆరా తీశారు.మన్ననూర్ పీటీజీ గురుకులంలో ఫుడ్ పాయిజన్‌కు గురైన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ వెంటనే స్పందించారు.వైద్యులను ఫోన్ ఇన్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు, వైద్య సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆన్లైన్ ద్వారా "సర్(ఎస్ఐఆర్)ఓటర్ ప్రక్రియ"పూర్తి చేసిన ఫామ్‌ను సద్దాంకు అందచేసిన అఫ్రోస్ పటేల్

**"సర్(ఎస్ఐఆర్)ఓటర్ ప్రక్రియ" లో బీఎల్ఓల పాత్ర కీలకం**

**- బి ఆర్ ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు అఫ్రోస్ పటేల్**


**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 09:**



ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియపై ప్రతి ఓటరికి అవగాహ కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని బి ఆర్ ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు అఫ్రోస్ పటేల్ తెలిపారు.బాగ్ అంబర్పేట్ రెడ్ బిల్డింగ్ వద్ద గత వారం రోజులుగా సహాయక కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఆన్లైన్ ఆఫ్లైన్ పద్ధతిలో ప్రజలకు మరింత సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా అంబర్పేట్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు మొహమ్మద్ సద్దాం హుస్సేన్ ఎన్యుమరేషన్ ఫామ్ ను ఆన్లైన్ ద్వారా విజయవంతంగా పూర్తి చేశారు. ఆ ఫామ్ ను మొహమ్మద్ సద్దాం హుస్సేన్ కు అఫ్రోస్ పటేల్ , మొహమ్మద్ అజార్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఎల్ఓలు వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌ల పరిధిలో ఎన్యుమరేషన్ పత్రాలను ఓటర్లకు పంపిణీ చేసి వివరాలు సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు.ఈ ప్రక్రియ గురించి వివరించి అవగాహన కల్పించేందుకు తను పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారు. తాము డివిజన్ ప్రజల కోసం మూడు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశామని వారు తెలిపారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని తప్పులు ఉంటే సరిచేసుకునే అవకాశం ఉందని .అప్రమత్తంగా లేకపోతే ఓటు గల్లంతయ్యే ప్రమాదం ఉందని తెలిపారు.

## విద్యార్థులంతా సురక్షితంగా ఉన్నారు.డాక్టర్ మహేష్.

**మీడియా టుడే అచ్చంపేట (జూలై 9):**



అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మన్ననూరు ప్రభుత్వ గిరిజన పి టి జి బాలుర గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల హస్తవ్యస్తకు గురైన 26 మంది విద్యార్థులు అందరూ సురక్షితంగానే ఉన్నారని డాక్టర్ మహేష్ మీడియాకు తెలిపారు. ఆసుపత్రికి రాగానే అందులో ముగ్గురు విద్యార్థులకు వాంతులు మిగతా వారికి కడుపునొప్పి తో చేరారని తెలిపారు. వారంతా కోరుకుంటున్నారని రెండు, మూడు గంటల్లో ఆస్పత్రి నుండి డిస్చార్జ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణకు పూర్తిగా వివరించామని తెలిపారు.

## 3వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో మెదక్‌కు పతకాల పంట

**విజేతలను అభినందించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**



కరీంనగర్‌లో జూలై 7, 8 తేదీల్లో నిర్వహించిన 3వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్--2026లో మెదక్ జిల్లా పోలీసులు ప్రతిభ చాటుతూ మొత్తం 8 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో విజేతలను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, డ్యూటీ మీట్‌లు పోలీసు సిబ్బంది వృత్తి నైపుణ్యాలను మెరుగుపర్చేం దుకు ఎంతో దోహదపడతాయని అన్నారు. విధి నిర్వహణలో నైపుణ్యం, సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు పెంచుకుంటూ రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ మెదక్ జిల్లా ప్రతిష్ఠను నిలబెట్టాలని సూచించారు.పోటీల్లో ట్రాకింగ్ విభాగంలో మహేష్, నార్కోటిక్స్ విభాగంలో శ్రావణ్, యాక్సెస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్‌నెస్, ఆఫీస్ ఆటోమేషన్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ విభాగాల్లో సతీష్ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. అలాగే పోలీస్ వీడియోగ్రఫీ, ఫోటోగ్రఫీ విభాగంలో శ్రీధర్ విజేతగా నిలిచారు. వివిధ విభాగాల్లో సాధించిన ఈ విజయాలతో మెదక్ జిల్లా ఖాతాలో మొత్తం 8 పతకాలు చేరాయి.విజేతలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, ఇదే స్ఫూర్తితో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లోనూ రాణించి జిల్లా పోలీసు శాఖకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



# జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో వనపర్తి పోలీసుల విజయపతాకం

**జిల్లా ఎస్పీ :సునిత రెడ్డి, ఐపీఎస్.,**



**వనపర్తి జిల్లా వీడియో టుడే ప్రతినిధి రమేష్ రెడ్డి జూలై 9**

11 పతకాలతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత విజేతలను ఘనంగా సన్మానించిన ఎస్పీ పోలీసు డ్యూటీ మీట్‌లు వృత్తి నైపుణ్యాలకు పదును పెట్టే ఉత్తమ వేదికలు ఎస్పీశాస్త్రీయ దర్యాప్తు, సాంకేతిక పోలీసింగ్‌లో ప్రతిభ చాటిన వనపర్తి జిల్లా పోలీసులు 5 బంగారు, 5 రజత, 1 కాంస్య పతకాలతో రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత జూలై 6 నుంచి 8 వరకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్, నారాయణపేట జిల్లాలకు చెందిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్న జోగులాంబ జోన్--7 జోనల్ పోలీస్ డ్యూటీ మీట్--2026 అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది.ఈ డ్యూటీ మీట్‌లో శాస్త్రీయ దర్యాప్తు, ఫింగర్ ప్రింట్స్, సహాయక శాస్త్రీయ పద్ధతులు, యాంటీ సబోటేజ్ చెక్,ఫోరెన్సిక్ సైన్స్,ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్,బాంబ్ డిస్పోజల్, కంప్యూటర్ అవేర్‌నెస్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ తదితర విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో వనపర్తి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది అసాధారణ ప్రతిభ కనబర్చి మొత్తం 11 పతకాలు (5 బంగారు, 5 రజత, 1 కాంస్య) సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. ఈ విజయంతో పలువురు అధికారులు, సిబ్బంది రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కు అర్హత సాధించారు.ఈ సందర్భంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.,లి విజేతలను ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ డ్యూటీ మీట్‌లు పోలీసు సిబ్బందిలో వృత్తి నైపుణ్యాలను మరింత పదును పెట్టే అత్యంత కీలకమైన వేదికలు అని అన్నారు. శాస్త్రీయ దర్యాప్తు పద్ధతులు, నేరాల విచారణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, పేలుడు పదార్థాల గుర్తింపు, భద్రతా తనిఖీలు, కంప్యూటర్ ఆధారిత పోలీసింగ్ వంటి అంశాల్లో సిబ్బందికి ప్రాయోగిక అనుభవాన్ని ఈ పోటీలు అందిస్తాయని పేర్కొన్నారు. ఇలాంటి పోటీలు పోలీసు సిబ్బందిలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, సమన్వయంతో పనిచేసే నైపుణ్యం, క్లిష్ట పరిస్థితులను వేగంగా విశ్లేషించి పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ప్రతి సవాలును సమర్థవంతంగా ఎదుర్కొనేలాఈ పోటీలు పోలీసు సిబ్బందిని తీర్చిదిదు ్దతాయని అన్నారు. అలాగే, రాష్ట్రంలోని వివిధ జిల్లాల పోలీసు సిబ్బందితో అనుభవాలను పంచుకోవడం ద్వారా ఉత్తమ విధానాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని, ఆధునిక పోలీసింగ్‌లో అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత సమర్థంగా వినియోగించుకునే సామర్థ్యం పెరుగుతుందని ఎస్పీ వివరించారు.జోన్ స్థాయిలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన అధికారులు, సిబ్బంది ఇదే స్ఫూర్తితో కఠినంగా సాధన చేసి రాష్ట్ర స్థాయిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి వనపర్తి జిల్లా పోలీసులకు మరింత పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

**విజేతల వివరాలు:**

క్రైమ్ సీన్ పోటోగ్రఫి విభాగంలో --ఎస్సై, అంజద్ ప్రథమ స్థానం సాధించారు.పొట్రేట్ పార్లి విభాగంలో పీసీ -వి,రాజశేఖర్ (ప్రథమ స్థానం సాధించారు. కంప్యూటర్ అవేర్నెస్ విభాగంలో పిసి - సతీష్, ప్రథమ స్థానం సాధించారు. బాంబు ఎక్స్ ప్లోజివ్ విభాగంలో --పోలీస్ జాగిలం "మెస్సి ", హ్యాండ్లర్లు, పీసీ, ప్రవీణ్, ద్వితీయ స్థానం సాధించారు.బాంబు డిస్పోజల్ టీమ్ రూమ్ సెర్చ్ విభాగంలో యాక్సిస్ కంట్రోల్ విభాగంలో పీసీ- జుబేర్, మునీంద్రమ్మ-- ప్రథమ స్థానం సాధించారు. బాంబు డిస్పోజల్ వెహికిల్ సెర్చ్, విభాగంలో పీసీ- గంగాధర్, జుబేర్, ద్వితీయ స్థానం సాధించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, షీ టీం, భరోస,ఎస్సై, అంజద్, జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో పతకాలు సాధించిన పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గీతంలో బీబీఏ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్) కోర్సు

**బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సహకారంతో ప్రారంభం**

**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, జూలై 9 :** బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సహకారంతో హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ ఒక వినూత్నమైన బీబీఏ (ఎంటర్ ప్రెన్యూర్ షిప్) కోర్సును 2026-27 విద్యా సంవత్సరం నుంచి ప్రారంభిస్తున్నట్టు గురువారం విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ కోర్సు విద్యార్థులకు అద్భుతమైన విద్యా నైపుణ్యం, ఆచరణాత్మక వ్యాపార నిర్మాణ అనుభవాలను అందించి, వారిని భవిష్యత్ పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలు, వ్యాపార నాయకులుగా తీర్చిదిద్దేలా రూపొందించా మన్నారు. ఈ నాలుగేళ్ల అండర్ గ్రాడ్యుయేట్ కోర్సు, ఫైనాన్స్, మార్కెటింగ్, స్ట్రాటజీ, ఆపరేషన్స్, అనలిటిక్స్, మేనేజ్ మెంట్ వంటి ప్రధాన వ్యాపార విభాగాలను, వెంచర్ క్రియేషన్ లో అభ్యాసంతో అనుసంధానిస్తుందని తెలిపారు. స్టార్టప్ ల్యాబ్ లు, వ్యవస్థాపకులతో ముఖాముఖి, ఇన్నోవేషన్ స్టూడియోలు, కేస్ స్టడీస్, కస్టమర్ డిస్కవరీ, వెంచర్ డెవలప్ మెంట్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారని వివరించారు. హైదరాబాదులోని టి-హబ్ లో ఉన్న బోవర్ స్కూల్ ఆఫ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ద్వారా పరిశ్రమతో ఈ కార్యక్రమానికి బలమైన అనుసంధానం ఉండటం దీనిలోని ఒక ముఖ్యమైన విశేషంగా అభివర్ణించారు. విద్యార్థులకు మార్గదర్శులు, పెట్టుబడి దారులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, భారతదేశంలోని అత్యంత చైతన్యవంతమైన వ్యవస్థాపక పర్యావరణ వ్యవస్థలలో ఒకదానికి అనుసంధానమవుతారని తెలిపారు. బ్లూమ్ బెర్గ్ సర్టిఫికేషన్, ఇన్నోవేషన్ ల్యాబులు, ప్రోటోటైపు ఫండింగ్ అవకాశాలు, మొదటి ఏడాది నుంచే స్టార్టప్ ఇంటర్న్ షిప్పులు, ఇంకా యాక్సిలరేటర్లు, పిచ్ పోటీలలో పాల్గొనడం వంటివి అభ్యాస అనుభవాన్ని మరింతగా పెంచుతాయన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020కి అనుగుణంగా ఉన్న ఈ పాఠ్య ప్రణాళిక, 162 క్రెడిట్ల ఫ్రేమ్ వర్కుతో ఎనిమిది సెమిస్టర్ల పాటు కొనసాగుతుందని, ఇందులో ప్రత్యేకమైన వెంచర్ ల్యాబులు కూడా ఉన్నాయని వివరించారు. ఇవి విద్యార్థులకు ఆలోచన దశ, వ్యాపార ధ్రువీకరణ, నిధుల సమీకరణ, విస్తరణ, వెంచర్ వృద్ధి వరకు మార్గనిర్దేశం చేస్తాయన్నారు. ఈ కోర్సు పూర్తిచేసిన వారు స్టార్టప్ వ్యవస్థాపకులు, వెంచర్ డెవలప్ మెంట్ మేనేజర్లు, ఇన్నోవేషన్ మేనేజర్లు, ప్రొడక్ట్ మేనేజర్లు, బిజినెస్ డెవలప్ మెంట్ నిపుణులు, వెంచర్ క్యాపిటల్ విశ్లేషకులు, యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ మేనేజర్లు, కుటుంబ వ్యాపార నాయకులు, సామాజిక పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ ఇన్నోవేటర్లు వంటి విభిన్న కెరీర్ అవకాశాలకు సిద్ధమవుతారని స్పష్టీకరించారు. ఈ కోర్సు పారిశ్రామికత, నిర్వహణ, ఆవిష్కరణ రంగాలలో ఉన్నత విద్యకు బలమైన పునాదిని కూడా కల్పిస్తుందన్నారు. గుర్తింపు పొందిన బోర్డు నుంచి ఇంటర్మీడియట్ లేదా 10౦2లో కనీసం 50 శాతం మార్కులు సాధించి, గీతం ప్రవేశ పరీక్ష (గాట్-2026)లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ కోర్సులో చేరడానికి అర్హులని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థులకు ప్రతిభ ఆధారిత ఉపకార వేతనాలను (స్కాలర్ షిప్) గీతం అందిస్తుందన్నారు. మరింత సమాచారం కోసం గీతం వెబ్ సైట్ డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ గీతం.ఎడ్యూను సందర్శించాలని, లేదా సందీప్ రావళ్ల (87120 18804), వై.శ్రీనివాస్ (87120 18805) లను సంప్రదించాలని సూచించారు.

# ఉపాధి కోల్పోయిన కార్యకర్తకు అండగా నిలిచిన పద్మా దేవేందర్‌రెడ్డి

**ముస్సిపల్ ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ కార్యకర్త హబీబ్ ఆటోను దుండగులు దగ్ధం చేసిన ఘటన..**

**జీవనోపాధి కోల్పోయిన కార్యకర్తకు ఆటో కొనుగోలు చేసిన పద్మా దేవేందర్‌రెడ్డి..**

**హబీబ్‌కు మళ్లీ ఉపాధి.. ఆటో వాహన పత్రాలు అందజేసిన మాజీ మంత్రి తన్నీరు. హరీశ్‌రావు.**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**

మెదక్ మున్సిపల్ ఎన్నికల వేళ దుండగుల దాడిలో ఆటో కోల్పోయి జీవనోపాధి లేక ఇబ్బందులు పడుతున్న బీఆర్ఎస్ కార్యకర్త హబీబ్‌కు మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి అండగా నిలిచారు. బాధితుడి పరిస్థితిని గుర్తించి స్వయంగా ఆటోను కొనుగోలు చేసి, ఇన్సూరెన్స్‌తో పాటు అన్ని అవసరమైన వాహన పత్రాలను పూర్తి చేయించారు. దీంతో హబీబ్‌కు తిరిగి జీవనోపాధి లభించింది.ఈ నేపథ్యంలో గురువారం మాజీ మంత్రి హరీశ్‌రావు నివాసంలో జరిగిన కార్యక్రమంలో హరీశ్‌రావు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ తదితరులు హబీబ్‌కు ఆటో వాహన పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ..పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు కష్టకాలంలో అండగా నిలవడం తమ బాధ్యత అని అన్నారు. ఎన్నికల సమయంలో ఆటో దగ్ధమై జీవనోపాధి కోల్పోయిన హబీబ్‌కు మళ్లీ ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో పద్మా దేవేందర్‌రెడ్డి ఆటోను కొనుగోలు చేసి అందించారని తెలిపారు.తనకు ఆటోను అందించి జీవనోపాధిని పునరుద్ధరించిన పద్మా దేవేందర్‌రెడ్డి, హరీశ్‌రావుతో పాటు పార్టీ నాయకత్వానికి హబీబ్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్ గడ్డమీద కృష్ణగౌడ్, యువ నాయకుడు జీవన్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, మున్సిపల్ కౌన్సిలర్లు బట్టి ఉదయ్‌కుమార్, జుబేర్ అహ్మద్, దీపక్ కుమార్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, నాయకులు సాయి, కసాపురం కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాజిపేట పీఎస్ పరిధిలో పట్టపగలు హౌస్ బ్రేకింగ్ కేసు చేధించిన పోలీసులు



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జులై 9):** నాగర్ కర్నూలు జిల్లా తిమ్మాజిపేట పీఎస్ పరిధిలో పట్టపగలు హౌస్ బ్రేకింగ్ కేసు ను పోలీసులు ఛేదించారు గోరిట గ్రామంలో జరిగిన బంగారు నగల చోరీ కేసును పోలీసులు చేదించారని సిఐ అశోక్ రెడ్డి గురువారం వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. సందర్భంగా వారు మాట్లాడుతూముగ్గురు అంతరాష్ట్ర దొంగలను నాగర్‌కర్నూల్ పోలీసులు అరెస్ట్ చేశారని,నిందితులపై తెలంగాణ వ్యాప్తంగా 20--25 చోరీ కేసులు నమోదైనట్లు సే అశోక్ వెల్లడించారు.2016 నుంచి వరుసగా చోరీలకు పాల్పడుతున్న నిందితులు తాళం వేసిన ఇళ్లను టార్గెట్ చేసి పట్టపగలు చోరీలకు ఈ ముఠా పాల్పడుతున్నారని.ఒకరు ఇంట్లోకి ప్రవేశిస్తే ఇద్దరు బయట కాపలా కాసే విధంగా చోరీలు చేస్తున్నారని ,గోరిటలో రూ. విలువైన బంగారు నగలు నిందితులు అపహరించినట్లు తెలిపారు.వనపట్ల గ్రామంలో జరిగిన మరో చోరీ కేసు కూడా వెలుగులోకి వచ్చిందని,మే 30, 2026న ఇద్దరు నిందితులు బంగారు వస్తువులు అమ్ముతుండగా అరెస్టు చేయడం జరిగిందని,జూలై 8, 2026న ప్రధాన నిందితుడు ఆర్టీసీ బస్టాండ్ వద్ద పట్టుబడ్డారని, నిందితుల వద్ద నుంచి 13 తులాల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. మరో కేసులో 6 తులాల బంగారం, 20 తులాల వెండి వస్తువులు రికవరీ చేసి,స్వాధీనం చేసుకున్న నగలను బాధితు లకు అప్పగించే ప్రక్రియ ప్రారంభించామని తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామని అన్నారు.ప్రతి ఇంటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసుల సూచించారు .అనుమా నాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కేసును ఛేదించిన సీఐ వై. అశోక్ రెడ్డి, ఎస్ఐలు గోవర్ధన్, ఎం. రమేష్,పి. శ్రీనివాసరావు, పోలీసు సిబ్బందిని ఎస్‌డీపీఓ అభినందించారు.

# బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కొల్కూరి లక్ష్మారెడ్డిని పరామర్శించిన మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**



ఇటీవల అనారోగ్యానికి గురైన శంకరంపేట(ఆర్) మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కొల్కూరి లక్ష్మారెడ్డిని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి గురువారం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. లక్ష్మారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నరు. వైద్యుల సూచనల మేరకు చికిత్స కొనసాగిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకుని మునుపటిలాగే పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. అలాగే ధైర్యంగా ఉండాలని సూచిస్తూ మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పట్లూరి రాజు, మాజీ సర్పంచ్‌లు మంచాల లక్ష్మణ్, సుల్ల దయానంద్ యాదవ్, పడాల శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి, మండల నాయకులు రామ్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్, ధర్మారెడ్డి, సంజీవ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థినికి అండగా 'పోలీస్ అక్క'

**భయపడొద్దు.. 'పోలీస్ అక్క'ను ఆశ్రయించండి**

**విద్యార్థినుల భద్రతకు 'పోలీస్ అక్క' అండగా నిలుస్తుంది: జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**

విద్యార్థినుల్లో భద్రతా భావన పెంపొందించడం, మహిళల రక్షణపై అవగాహన కల్పించడం, వారికి స్నేహపూర్వక పోలీసు సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ పోలీసు శాఖ చేపట్టిన 'పోలీస్ అక్క' కార్యక్రమాన్ని మెదక్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి విద్యాసంస్థలో విద్యార్థినులకు భరోసాగా నిలవడమే 'పోలీస్ అక్క' కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా భయపడకుండా లి'పోలీస్ అక్క'లిను సంప్రదించాలని సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రతి ఫిర్యాదును సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.'పోలీస్ అక్క' విద్యాసంస్థలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ విద్యార్థినులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, బాల్య వివాహాల నివారణ, మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. అవసరమైన సందర్భాల్లో బాధితులకు పోలీసు, న్యాయపరమైన సహాయం అందేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించి సహాయం అందించడం 'పోలీస్ అక్క' ప్రధాన బాధ్యతలని వివరించారు.సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు, బ్యాంకు సమాచారం పంచుకోవద్దని విద్యార్థినులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే డయల్--112, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్--1930 సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో చదువుకొని జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఎలాంటి సమస్య ఎదురైనా దాచిపెట్టకుండా తల్లిదండ్రులు, అధ్యాపకులు లేదా పోలీస్ అక్క' కు తెలియజేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, కళాశాల ప్రిన్సిపాల్, సీఐలు రేణుక, కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**-డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు - తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు ఆశీర్వాద సభకు చింతకాని వేదిక**

**-9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ**

**-తక్కువ నీటితో అధిక ఆదాయం వచ్చే పంటలపై రైతులు దృష్టి పెట్టాలి**

**-150 స్టాల్స్ ఏర్పాటు అంచనాలకు మించి 11 వేల మంది రైతుల హాజరు**

**-మెగా రైతు మేళాలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు.చింతకాని మండలం జగన్నాధపురం గ్రామంలో గురువారం నిర్వహించిన మెగా రైతు మేళాకు రైతులు విశేషంగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మంత్రివర్గం రైతుల అవసరాలు, వ్యవసాయ రంగ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు. విత్తనం వేసినప్పటి నుంచి పంట కొనుగోలు వరకు ప్రతి దశలో రైతులకు ప్రభుత్వం అండగా ఉంటోందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని తెలిపారు. రైతు సంక్షేమంపై ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తున్నాయని, తమ ప్రభుత్వం మాటలకు పరిమితం కాకుండా చేతల్లో చూపించే ప్రభుత్వమని అన్నారు. దశాబ్దాల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన నాగార్జున సాగర్, శ్రీరాం సాగర్, కడెం వంటి సాగునీటి ప్రాజెక్టులు నేటికీ రైతులకు నీరందిస్తున్నాయని, గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం కుంగిపోవడం ఆ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ఖమ్మం జిల్లాలో ప్రతి కుటుంబానికి వ్యవసాయంతో అనుబంధం ఉందని, అందుకే ఇక్కడ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా కేవలం 9 రోజుల్లో రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. ప్రభుత్వానికి అనేక సమస్యలు ఉన్నప్పటికీ ధాన్యం, మొక్కజొన్న తదితర పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేశామని తెలిపారు. వ్యవసాయ ఆధునికీకరణ కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని, ఖమ్మం నుంచి ఆదిలాబాద్ వరకు ప్రతి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగును విస్తరిస్తున్నామని తెలిపారు.రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రత్యామ్నాయ పంటలపై శాస్త్రవేత్తలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి సహా తెలంగాణ మంత్రివర్గం మొత్తం హాజరవుతుందని అన్నారు.ప్రస్తుతం రైతులకు అందుతున్న ప్రతి నీటి చుక్క కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్మించిన సాగునీటి ప్రాజెక్టుల ద్వారానే వస్తోందని తెలిపారు. రైతులను మాయమాటలతో మోసం చేసే పార్టీలకు ప్రజలు అవకాశం ఇవ్వబోరని అన్నారు.రైతు సంక్షేమానికి పునాదులు వేసిన ప్రభుత్వాలను రైతులే కాపాడుకుంటారని, ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్న అబద్ధాలను ప్రజలు నమ్మరని పేర్కొన్నారు. చింతకాని మండలంలో మూడు లక్షల మంది రైతులతో భారీ రైతు ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నామని తెలిపారు.వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక మార్పులను రైతులకు అందించాలనే లక్ష్యంతో స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. రైతుల అభివృద్ధికి అవసరమైన ప్రతి కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని, శాస్త్రవేత్తలు చెప్పే అంశాలను రైతులు శ్రద్ధగా విని గ్రామాలకు తీసుకెళ్లాలని కోరారు.ఆధునిక సాగు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు ఫిషరీస్, హార్టికల్చర్ తదితర అనుబంధ రంగాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం తెలిపారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూఖమ్మం జిల్లాలో జూన్ 30న నిర్వహించాల్సిన రైతు ఆశీర్వాద సభ వర్షాల కారణంగా జూలై 10వ తేదీకి వాయిదా పడిందన్నారు. తెలంగాణ చరిత్రలోనే అతిపెద్ద రైతు సభను చింతకాని మండలంలో నిర్వహిస్తున్నామని తెలిపారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు సకాలంలో కురవడం లేదని, ఈ ఏడాది నీటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు ఎలా వ్యవసాయం చేయాలనే అంశాలపై వ్యవసాయ శాఖ శాస్త్రీయ సూచనలు అందిస్తోందన్నారు.వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వైరా ప్రాజెక్టుకు గోదావరి జలాలు అందించాలని చేసిన విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వినియోగించుకుంటూ రాజీవ్ లింక్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలిస్తున్నామని, దీంతో వర్షాలతో సంబంధం లేకుండా దాదాపు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని చెప్పారు.తక్కువ కాలంలో, తక్కువ నీటితో పండే పంటలను రైతులు సాగు చేయాలని సూచించారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మొక్కజొన్నను కొనుగోలు చేయలేదని, రైతులు నష్టపోకుండా ఉండేందుకు డిప్యూటీ సీఎం రూ.5 వేల కోట్లు కేటాయించి మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేశారని తెలిపారు. మొక్కజొన్నతో పాటు జొన్న, సోయా తదితర పంటలను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేసిన ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమేనన్నారు. మొక్కజొన్న విక్రయించిన రైతుల ఖాతాల్లో మద్దతు ధర చెల్లింపులు రేపటిలోగా జమ చేస్తామని స్పష్టం చేశారు. జూలై 10న జరిగే రైతు ఆశీర్వాద సభ చారిత్రక ఘట్టమని, రైతులకు అవసరమైన ప్రతి సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే రైతు ఆశీర్వాద సభకు లక్షలాది మంది రైతులు హాజరై విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఉద్యమాలు, పోరాటాలు, వ్యవసాయ రంగంలో ఖమ్మం జిల్లాకు ఘన చరిత్ర ఉందని, జిల్లాలో అత్యధికంగా ఆయిల్‌పామ్ సాగు జరుగుతోందన్నారు. సంప్రదాయ పంటలతోపాటు ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు దృష్టి సారించాలని, అధిక ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని సూచించారు.సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల ద్వారా వచ్చే వేతనం కంటే ఆయిల్‌పామ్ సాగుతో అధిక ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం, ప్రకృతి సహకరించకపోయినా రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. రైతులకు అవసరమైన యూరియాను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి సమకూరుస్తున్నామని, యూరియా యాప్ ద్వారా అవసరమైన మేరకే కొనుగోలు చేయాలని సూచించారు. యూరియా యాప్ వల్ల దుర్వినియోగానికి అవకాశం లేకుండా పోయిందన్నారు.రైతులకు వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నామని, మార్కెట్లో డిమాండ్ ఉన్న వరి విత్తనాలను అందుబాటులో ఉంచామని తెలిపారు. ప్రపంచంలో ఉన్న అత్యాధునిక వ్యవసాయ సాంకేతికతను రైతులకు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. మెగా రైతు మేళా, రైతు ఆశీర్వాద సభ నిర్వహణకు అద్భుతమైన ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం, అధికారులు, సిబ్బందిని మంత్రి అభినందించారు.వ్యవసాయ శాఖ సంచాలకులు గోపి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలను రైతులకు వివరించేందుకు ఈ మెగా రైతు మేళా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆదర్శ రైతులు అనుసరిస్తున్న వ్యవసాయ విధానాలను ఇతర రైతులకు పరిచయం చేయడం కూడా ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు.పంట మార్పిడి విధానం అమలు చేయడం, ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, మార్కెట్లో డిమాండ్ ఉన్న పంటల సాగు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ మెగా రైతు మేళా కోసం మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖతో పాటు హార్టికల్చర్, ఫిషరీస్, పశుసంవర్ధక శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మెగా రైతు మేళాకు 5 వేల మంది రైతులు వస్తారని అంచనా వేయగా దాదాపు 11 వేల మంది రైతులు హాజరయ్యారని తెలిపారు. రైతుల కోసం ఆధునిక వ్యవసాయ యంత్రాలు, సాంకేతిక పరికరాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.తక్కువ వ్యయంతో అధిక దిగుబడులు ఎలా సాధించాలి, ఆధునిక సాంకేతికతను వ్యవసాయ రంగంలో ఎలా వినియోగించుకోవాలి అనే అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పిస్తారని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు విచ్చేయనున్నారని, 'రైతు ఆశీర్వాదం' పేరుతో మూడు లక్షల మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించన ున్నట్లు పేర్కొంటూ, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఐటిఐ/ఎటిసిలలో ప్రవేశాలకు దరఖాస్తుల గడువు జూలై 10 వరకు పొడిగింపు



మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9

మెదక్ జిల్లాలోని మెదక్ ప్రభుత్వ పారిశ్రా మిక శిక్షణ సంస్థ (ఐటిఐ), ఎటిసిలలో 2026--27 విద్యా సంవత్సర ప్రవే శాలకు దరఖాస్తుల గడువును జూలై 10 వరకు పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి శిక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని మెదక్ ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ గుమ్మకొండ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతవరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థులు వెంటనే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, 8వ తరగతి లేదా 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండా లని, ꣿజూం://ꣿఙ్.వꣿశ్రీఖఅస్త్రుఖు.ꣿశీజ.అఅ వెబ్సైట్ ద్వారా జూలై 10 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు తమ ఎస్ఎస్సీ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనాఫైడ్ వంటి అన్ని సర్టిఫికేట్లను స్పష్టంగా స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని ఆధార్లో పేరు పుట్టిన తేదీ ఎస్ఎస్సీ మెమో ప్రకారం ఉండాలని సూచించారు. 1.ఎలక్ట్రిషియన్, 2.ఫిట్టర్, 3.మెకానిక్ డీజిల్, 4.డ్రాఫ్ట్మన్ సివిల్, 5.కోపా, ఎటిసి ట్రేడ్లు 1.ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 2.సీఎన్సీ మెషీనింగ్ టెక్నీషియన్, 3.ఇండస్ట్రియల్ రోబోటిక్స్ డిజిటల్ మాన్యు ఫాక్చరింగ్ టెక్నీషియన్, 4.మాన్యుఫాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమే షన్, 5.మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, 6.వర్చువల్ అనాలిసిస్. కోర్సులు అందుబా టులో ఉన్నాయని, అభ్యర్థులు ఎక్కువ సంఖ్యలో ట్రేడ్లు, ఐటీఐలను అప్షన్ లు గా ఎంపిక చేసుకోవాలని, మరింత సమాచారం కోసం కార్యాలయ పని వేళల్లో ఉదయం 10:00 నుండి సాయంత్రం 5:00 వరకు నేరుగా ప్రభుత్వ ఐటిఐ/ఎటిసి, మెదక్ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని మెదక్ ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపల్ గుమ్మకొండ శ్రీనివాసులు ప్రకటనలో పేర్కొన్నారు.

## భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్**

**మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే**

**డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ సాంకేతికతతో పారదర్శక సర్వే**

**60 రోజులకు మించి భూ భారతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు**

**రీ సర్వే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి**

**భూముల రీ సర్వే, నక్ష భూములపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన**

**రెవెన్యూ శాఖ కార్యదర్శి**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**

భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే, నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మెదక్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఏడి ల్యాండ్ సర్వే కిషన్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు.డీజీపీఎస్ (ఱ+ూా), రోవర్స్, జీఐఎస్ (+×ూ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు.రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉందని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు. రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో అసాధారణ జాప్యం పై ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, సాధారణ విధులు నిర్వహించడానికి కోర్టు ఆదేశాలు అవసరమా అని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు. ప్రస్తుతం ప్రతి అధికారి వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై హైకోర్టు వివరణ కోరుతోందని, స్పందించేందుకు నాలుగు వారాల గడువు లభించిందన్నారు. రెవెన్యూ కార్యాలయంలోనూ భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ వీసీ లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## మెదక్ పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దలి

**కలెక్టర్ ప్రతిమా సింగ్**

**మీ జిల్లా మీడియా టుడే జూలై 9**



పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగామహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా విద్యాశాఖ అధికారులతో కలెక్టరేట్లో గురువారం జిల్లా పోషణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తీవ్ర పోషణ లోపంతో ఉన్న పిల్లలను గుర్తించి, వారిని వైద్య శాఖ సాయంతో ఎన్ఆర్సీకిపంపిం చాలన్నారు. అక్కడ ప్రత్యేక ఆహారం, చికిత్స ద్వారా పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని తెలిపారు. మునగ, కరివేపాకు, నిమ్మ వంటివి ఆహారంలో భాగంగా తీసుకోవాలని చెప్పారు.అలాగే అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో పోషణ వాటికలు ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు. పోషణ వాటికలలో కచ్చితంగా మునగ మొక్కలు ప్రతి అంగన్వాడి కేంద్రంలో పెట్టాలని చెప్పడం జరిగిందని 15వ తేదీ వరకు అందరూ పిల్లల పోషణ స్థాయిని గుర్తించి ఈ నెలకు సంబంధించిన పూర్తి నివేదికను అందించాలన్నారు .జిల్లాల వైద్య ఆరోగ్యశాఖ ద్వారా పిల్లలకు వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించినట్లు తెలిపారు . విద్యాశాఖ ద్వారా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రణాళిక అబద్ధంగా ముందుకు పోవాలన్నారుఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమఅధికారి హేమ భార్గవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గణేష్ వర్ విద్యాశాఖ అధికారి రాజు ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## దాతల సహకారంతో అన్నదానం నిర్వహించడం అభినందనీయం: తాసిల్దార్ ఎల్ మంగ



**నడిగూడెం, జూలై 09(మీడియా టుడే ):-**

నడిగూడెంసాయిబాబా మందిరంలో ప్రతి గురువారం దాతల దాతృత్వంతో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీ యమని నడిగూడెం మండల తాసిల్దార్ ఎల్ మంగ అన్నారు గురువారం నడిగూడెం సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నడిగూడెంలో తాసిల్దారుగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టి తొలిసారి మందిరానికి విచ్చేసిన తాసిల్దార్ ను సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో సాయి సేవా సమితి ప్రధాన కార్యదర్శి ఎం వి రమణ రావు, మహేష్ ఉషారాణి, సునీల మందిర పూజారి రాజశేఖర్ శర్మ ఆర్ ఐ గోపాలకృష్ణ అన్నదాతలు భక్తులు పాల్గొన్నారు.

# ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలి

### గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచుకోవాలి

### గ్రామ పంచాయతీ - సమగ్ర అభివృద్ధి ప్రణాళికతో మూడేళ్ల అభివృద్ధికి

### కార్యాచరణ రూపొందించాలి -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**

గ్రామ పంచాయతీలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. గ్రామ పంచాయతీ--సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాల్లో మెదక్ నియోజకవర్గానికి చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న నిధులను సద్వినియోగం చేసుకుని చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇప్పటివరకు జిల్లాలో వివిధ అభివృద్ధి పనులకు మంజూరైన నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామ వనరులను వినియోగించుకుని ఆదాయాన్ని పెంచుకోవాలిప్రతి గ్రామ పంచాయతీ తమ పరిధిలో ఉన్న సహజ వనరులు, స్థానిక ఆదాయ మార్గాలను గుర్తించి పంచాయతీ ఆదాయాన్ని పెంచుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం అయితేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యతగ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన ప్రధాన సమస్యలను ప్రతి గ్రామ పంచాయతీ గుర్తించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ రాబోయే మూడు సంవత్సరాల కాలానికి గ్రామ పంచాయతీ--సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (ఫ్రాణ్యా) ను రూపొందించుకోవాలని సూచించారు. ప్రణాళిక తయారీలో ప్రధానంగా ఏడు అంశాలపై వివిధ శాఖలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించుకోవాలని తెలిపారు. ఘన వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టిఘన వ్యర్థాల నిర్వహణ ప్రతి ఇంటి నుంచి ప్రారంభం కావాలన్నారు. ఇంటి వద్దనే చెత్తను వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. చెత్త సేకరణ సమయంలో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు, తదితరాలను వేర్వేరుగా సేకరించి శాస్త్రీయ పద్ధతిలో పారవేయాలని తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటిలో మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా పర్యవేక్షించాలని సూచించారు. జీ రామ్ జీ పథకం ద్వారా



ఉపాధి కల్పనజీ రామ్ జీ పథకంలో భాగంగా జాబ్ కార్డు కలిగిన ప్రతి గ్రామీణ పేద కుటుంబానికి 125 రోజుల పని దినాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంచడంతో పాటు కుటుంబాల ఆర్థిక స్థితి మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే గ్రామాల్లో మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడే వీఓ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక కేవలం పత్రాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు జరిగేలా సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి విద్యారావ్ జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ,డీపీఓ యాదయ్య,, మిషన్ భగీరథ ఈ.ఈ సంపత్ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు

### -పెన్షనర్లు ఉద్యమాలకు సిద్దంకండి -ఎస్జీపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

సమస్యల వలయంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సతమత మౌతు న్నారని, పెన్షనర్లు ఉద్యమబాట పట్టకముందే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం (ఎస్జిపిఏటి)జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య డిమాండ్ చేసారు. గురువారం నాడు ఎస్జిపిఏటి జిల్లా కార్యాలయం కృషిభవన్ లో జరిగిన పెన్షనర్ల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడారు. 2024 మార్చి నుండి ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు సమస్యతో వందలాది పెన్షనర్లు తల్లడిల్లుతున్నారని, పదుల సంఖ్యలో పెన్షనర్లు తనువు చాలించారని,స్వతంత్ర భారతచరిత్రలో పెన్షనర్ల పాలిట చీకటికాలం గా నిల్చిపోతున్నదని పరిశపుల్లయ్య అన్నారు. ఐదు విడతల డిఏ మంజూరు కాక పెన్షనర్లు, ఉద్యోగులు ఆర్థిక సమస్యలతో సతమతమౌతు న్నారని,అత్యధిక డిఏ బకాయిలు ఉన్న రాష్ట్రం గా మనరాష్ట్రం చరిత్రలో నిల్చిపోయిందని, ఇక పిఆర్ సి గడువుతీరి మూడు సంవత్సరాలు గడిచినా ప్రభుత్వం స్పందించక పోవటం శోచనీయం అని పరిశపుల్లయ్య విమర్శించారు. పెన్షనర్లు,ఉద్యోగుల నుండి రెండు నెలల ప్రీమియం మినహాయించిన రాష్ట్ర ప్రభుత్వం హెల్త్ కార్డులు ఇవ్వనందున వందలాది ఉద్యోగ, పెన్షనర్ కుటుంబాలు నగదు రహిత వైద్యం అందక మానసిక వ్యధకు లోనవుతున్నారని, సత్వరం ఈ సమస్యను పరిష్కరించాలని ఎస్జిపిఏటి కోరుతున్నదని పుల్లయ్య అన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని తమ సంఘం కోరుతున్నదని, రానున్న కాలంలో సమస్యల పరిష్కారానికై ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని ఎస్జిపిఏటి జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య పెన్షనర్లను కోరారు. కార్యక్రమంలో ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన పాకనాటి నాగిరెడ్డి, దండాభాస్కరరావులకు ఎస్జిపిఏటి జ్ఞాపికలు అందించింది. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి రాయలరవికుమార్, సంయుక్త అధ్యక్షులు కనపర్తివెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు పెదమళ్ళసత్యానారాయణ, కొలికొండశరత్ బాబు,ఊడుగు వెంకటేశ్వర్లు, కశ్యాంసుందర్మహిళా కార్యదర్శులు బోజెడ్ల కృష్ణకుమారి, తాడి అంజలి,జిలక్ష్మసుజాత, కార్యదర్శులు బెల్లంరాధా కృష్ణమూర్తి, మధుకరరెడ్డి,ప్రసాదరావు, ఊడుగుసుధాకర్, కంచుమర్తిపుల్లయ్య, యండిహుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా మాత అమ్మవారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన పూజలో

# పాల్గొన్న అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్

**అమీన్ పూర్ ప్రతినిధి, మీడియా టుడే, జూలై 9 :**

పటాన్‌చెరు నియోజకవర్గం, అమీన్ పూర్ మండలం పటేల్‌గూడ గ్రామం ఇందిరమ్మ కాలనీలో శ్రీ దుర్గా మాత అమ్మవారి ఆలయ నిర్మాణ శంకుస్థాపన, పూజా కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ బీజేపీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ముఖ్యంగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ సనాతన ధర్మమే భారతీయ సంస్కృతికి జీవనాధారమని, ధర్మాన్ని కాపాడటం ప్రతి హిందువు నైతిక బాధ్యత అని అన్నారు. దేవాలయాలు సమాజానికి ఆధ్యాత్మిక శక్తిని, సంస్కృతి పరిరక్షణను అందించే పవిత్ర కేంద్రాలని పేర్కొన్నారు. హిందూ సమాజం ఐక్యంగా నిలిచి సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన అన్నారు. ప్రజా సేవతో పాటు ధార్మిక, సామాజిక కార్యక్రమాల్లోనూ ప్రజలకు అండగా నిలవడం భారతీయ జనతా పార్టీ లక్ష్యమని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కాలనీ సొసైటీ అధ్యక్షులు మంగలి వెంకటేష్,



జనరల్ సెక్రటరీ గులకుంట కృష్ణ ముదిరాజ్, నాయకులు చంద్రకళ, రాజు, మల్లేష్ యాదవ్, తిరుపతి స్వామి మారుతి. కేశవులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంఆర్ పిఎస్ తెలంగాణ ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రికి మెమోరాండం

### -ఎల్ విఆర్ దళితరత్న అవార్డు గ్రహీత ఖమ్మం జిల్లా



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :-**

రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జగనాథపురంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు ఎల్ వి ఆర్ దళిత రత్న అవార్డు గ్రహీత ఆధ్వర్యంలో చింతకాని మండలంలో గత ప్రభుత్వం దళిత బంధు ఇవ్వడం జరిగింది చింతకాని మండల 26 గ్రామపంచాయతీలలో కొంతమందికి మూడు లక్షలు నాలుగు లక్షలు ఐదు లక్షల రూపాయలు మిగిలి ఉన్న డబ్బులు వాళ్లు ఏ స్కీము పెట్టుకుంటే ఆ స్కీముకు మిగిలి ఉన్న డబ్బులు వెంటనే మంజూరు చేయాలని రేపు మీటింగ్ కు మన రాష్ట్ర సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి వస్తున్నారు వారికి ఈ విషయం తెలియపరుస్తూ దళిత బంధు మిగిలిన డబ్బులు వెంటనే మంజూరు చేయాలని భట్టి కి వినతి పత్రం ఇస్తూ వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో చింతకాని మండల అధ్యక్షులు సింగారపు బాబురావు మాదిగ మండల నాయకులు బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గంధం జగజీవన్ రావు మాదిగ ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ మాదిగ తదితరులు పాల్గొని వినతిపత్రం ఇవ్వటం జరిగినది.

# ఎస్ఐ ఆర్ ప్రక్రియలో నిర్లక్ష్యమా?

**మీడియా టుడే, జూలై09/ఆలేరు ఆర్సీ:**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ ఐ ఆర్)ప్రక్రియలో భాగంగా నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ కార్యక్రమం యాదాద్రి భువనగిరి జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బందికరంగా మారిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీలో కొందరు బూత్ లెవల్ అధికారులు(బీఎల్ఓలు) నిర్లక్ష్యం గా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ ఫారాల్లో బీఎల్ఓల ఫోన్ నెంబర్లు ముద్రించినప్పటికీ కొన్ని ఫోన్ నెంబర్లు పని చేయటం లేదని ఓటర్లు ఆరోపిస్తున్నారు. దీంతో ఫారాలకు సంబంధించిన సందేహాలు నివృత్తి చేసుకోవడం. అవసరమైన సమాచారం పొందడం కష్టంగా మారుతోందని వాపోతున్నారు. నిబంధనల ప్రకారం బీఎల్ఓలు ఇంటింటికి వెళ్ళి ఎన్యూమరేషన్ ఫారాలను అందచేసి ,వివరాలు సేకరించాల్సి ఉండగా కొందరు మాత్రం కమ్యూనిటీ హాళ్లు,గ్రామ పంచాయతీ కార్యాలయంల్లో లేదా ఒకేచోట కూర్చొని ప్రజలే వచ్చి ఫారాలు తీసుకోవాలని సూచిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో వృద్ధులు, దివ్యాంగులు, ఉద్యోగులు, మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. ఆలేరు నియోజకవర్గంలోని కొన్ని మండలాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈనెల24వ తేదీ వరకు గడువు ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో5 50శాతం వరకు ఎన్యూమరేషన్ ఫారాలు అందలేదనే ఆరోపణలు వస్తున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచి, బీఎల్ఓలు నిబంధనల ప్రకారం ఇంటింటికి వెళ్లి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే బీఎల్ఓల ఫోన్ నెంబర్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుని, ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్ధవం తంగా పూర్తి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎంపీ వద్దిరాజు మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ తదితర ప్రముఖులతో కలిసి స్వర్గీయ మలిశెట్టి జయమ్మకు ఘన నివాళులు

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



ఖమ్మం వాస్తవ్యులు,ప్రముఖ వ్యాపారవేత్త మలిశెట్టి వెంకటేశ్వర్లు (గీతా వెంకన్న) సతీమణి జయమ్మ గత నెల 30వతేదీన మృతి చెందారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్, బీఆర్ఎస్ నాయకులు తోట రామారావు తదితర ప్రముఖులతో కలిసి గురువారం ఖమ్మం గాంధీనగర్ లోని గీతా వెంకన్న నివాసానికి వెళ్లి జయమ్మ చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించి,ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. అలాగే,ప్రముఖులు పగడాల మోహన్ రావు,ముత్యం కొండల్ రావు,సుంకర పుల్లారావు,గడియల మధు,మార్త నర్సింహారావు,కస్తూరి లక్ష్మీ నారాయణ,కోనేటి నారాయణ, జయప్రకాష్,సంపటం నర్సింహారావు తదితరులు జయమ్మ చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు. వారంతా కలిసి శోకతప్త హృదయులైన స్వర్గీయ జయమ్మ భర్త గీతా వెంకన్న, నర్సింహారావు, శ్రీనివాసరావు, సతీష్ తదితర కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేతగా రాజ్యసభ సభ్యుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర నియామకం

**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**



బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేతగా రాజ్యసభ సభ్యుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్రను నియమిస్తూ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) ప్రకటించారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్సీ, రాష్ట్ర కార్యదర్శి తాతా మధుసూదన్ తో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, మెచ్చ నాగేశ్వరరావు, మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు శాలువా కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రాష్ట్ర కార్యదర్శి తాతా మధుసూదన్ మాట్లాడుతూ పార్లమెంటులో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, రాష్ట్ర హక్కులు, అభివృద్ధి అంశాలను మరింత బలంగా వినిపిస్తూ, రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో వద్దిరాజు రవిచంద్ర సమర్థవంతమైన పాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. పార్టీ అధినేత కేసీఆర్ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, పార్లమెంట్ వేదికగా తెలంగాణ గౌరవాన్ని మరింత ఇనుమడింపజేస్తారని ఆకాంక్షించారు. ఈ నియామకం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని నింపిందని, పార్టీ బలోపేతానికి కొత్త ఊపు తీసుకువస్తుందని పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి

### రూ.5 వేల ఆర్థిక సాయం

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**



ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుర్తివాడ గ్రామానికి చెందిన సంజులు భార్య జయమ్మ కుటుంబ సభ్యులను గురువారం కంఠరెడ్డి తిరుపతిరెడ్డి పరామర్శిం చారు. ఈ సందర్భంగా జయమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసిన ఆయన, రోడ్డు ప్రమాదంలో జయమ్మ మృతి చెందడం ఎంతో బాధాకరమని అన్నారు. బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ. 5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్, మాజీ గ్రామ అధ్యక్షుడు సిద్ధిరామిరెడ్డి, మాజీ ఏడుపాయల దేవస్థానం డైరెక్టర్ మోహన్‌రావు,బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల సతీష్, కల్వకుంట సర్పంచ్ అందె కొండల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, విల్సన్, చంద్రమోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార భద్రత చట్టంలోని అంతోదయ కార్డును రద్దు చేసే విధానాన్ని విరమించుకోవాలి

**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**



మెదక్ జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ చౌరస్తా వద్ద సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జె సంతోష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే మల్లేశం మాట్లాడుతూ..దేశంలో 80 కోట్ల మంది తెల్ల రేషన్ కార్డులు కలిగి ఉన్నారని అన్నారు. దేశంలో సుమారుగా 35 కోట్ల మంది అంత్యోదయ కార్డులు ఉన్నాయని అన్నారు .మెదక్ జిల్లాలో 213873 తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి ..జిల్లాలో 13,857 అంత్యోదయ కార్డులు కలిగి ఉన్నారని అన్నారు. మెదక్ జిల్లాలో సుమారుగా 15000 కుటుంబాలు 35 కిలోల బియ్యాన్ని నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో అందరికీ అన్నం పెడతామని గొప్పలు చెబుతున్న అంత్యోదయ కార్డులను రద్దు చేయడం దుర్మార్గం అని అన్నారు .ఆహార భద్రత చట్టం ప్రకారం అందరికీ పేదలకు అన్నం పెట్టాలని చట్టంలో ఉందని అన్నారు .చట్టం ప్రకారం పేదలకు అన్నాం పేట్టే విధానాన్ని పెంచాలని అన్నారు. దేశంలో జనాభా ప్రకారం అందరికీ అన్నం పెట్టే ఆహార భద్రత చుట్టాన్ని సవరించడం న్యాయం కాదని అన్నారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి అంతోదయకారులను కొనసాగించాలని పేదలను గుర్తించి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వికలాంగుల సంఘం జిల్లా నాయకులు కె.కవిత వై దుర్గ రైతు సంగం సిహెచ్ బచ్చా గౌడ్ . రాణి అజయ్ తదితరులు పాల్గొన్నారు..

## ఆర్మూర్ కోర్టుకు హాజరైన తీన్మార్ మల్లన్న

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 9 :**



ఆర్మూర్ పట్టణం తీన్మార్ మల్లన్నపై ఆర్మూర్ న్యాయస్థానంలో నమోదైన కేసుల విచారణ సందర్భంగా ఆయన గురువారం ఉదయం కోర్టుకు హాజరయ్యారు. ఉదయం 10:30 గంటల సమయంలో ఆర్మూర్ కోర్టుకు చేరుకున్న తీన్మార్ మల్లన్న, సంబంధిత కేసుల్లో న్యాయమూర్తి ఎదుట హాజరై విచారణలో పాల్గొన్నారు. కేసుకు సంబంధించిన న్యాయపరమైన అంశాలపై ఆర్మూర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జక్కుల శ్రీధర్, మాజీ ప్రధాన కార్యదర్శి జెస్సు అనిల్ కుమార్ వాదనలు వినిపించారు. కేసు నేపథ్యం, తదుపరి విచారణకు సంబంధించిన అంశాలను న్యాయమూర్తి పరిశీలించినట్లు తెలిసింది. తీన్మార్ మల్లన్న కోర్టుకు హాజరవుతున్నారనే సమాచారం అందడంతో పలువురు అభిమానులు, ప్రజలు కోర్టు పరిసరాలకు చేరుకున్నారు. అయితే కోర్టు కార్యకలాపాలకు ఎలాంటి అంతరాయం కలగకుండా న్యాయస్థాన నిబంధనలకు అనుగుణంగా విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు కేసుకు సంబంధించిన వివరాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లి, తమ వాదనలను సమర్పించారు. తదుపరి విచారణ తేదీని న్యాయస్థానం నిర్ణయించనుంది.

మీడియా టుడే
శుక్రవారం, జూలై 10, 2026

## మర్యాద పూర్వకంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యాదగిరిగుట్ట దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు



మీడియా టుడే, జూలై 09/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నూతన పాలక మండలి సభ్యులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంసీఆర్ హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమావేశంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన ఈ బోర్డు సభ్యులు ఈనెల 11న ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భమున ముఖ్యమంత్రిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట దేవస్థానం బోర్డు చైర్మన్ ఎం. సత్యనారాయణ రెడ్డి, బోర్డు సభ్యులైన ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి, కొణిదెల సురేఖ, విజయ రాజం, పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, డాక్టర్ మల్లయ్య, స్వాతి కాంతమనేని, ఎం. రాఘవేందర్ రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట క్షేత్ర అభివృద్ధి, భక్తుల సౌకర్యాల కల్పనపై నూతన పాలక మండలికి ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేస్తూ దిశానిర్దేశం చేశారు.

## ఎస్ ఐ ఆర్ కోసం రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల కోసం హెల్ప్ డెస్క్ ఏర్పాటు




మీడియా టుడే, జూలై09/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆఫీస్లో ఎస్ ఐ ఆర్(సర్)హెల్ప్ డెస్క్(2026)ఏర్పాటు చేసిన కోఆర్డినేటర్ ఏఎంసి డైరెక్టర్ సిల్వేరు బాలరాజ్ గౌడ్. అనంతరం వారు మాట్లాడుతూ మన మండలంలోని ప్రతి ఒక్క ఓటరు ఓటును నష్టపోకుండా పరిశీలించి నమోదు చేయించాల్సిన బాధ్యత బి ఎల్ ఏ లపైన ఉన్నదని గ్రామ సర్పంచు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు, ప్రజలు కూడా పూర్తి స్థాయిలో బీఎల్ఓ లకు సహకరించాలని కోరినాడు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ గౌడ్, బుడిగ పెంటయ్య గౌడ్, రాజపేట ఉపసర్పంచ్ కేదారి గౌడ్, గౌర బక్కయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జన్న గణేష్, తదితరులు పాల్గొన్నారు. 00

## తాడిచెర్ల కోల్ బ్లాక్ -2 ను సింగరేణి సంస్థకు కేటాయించిన కేంద్రం

బోపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జూలై 09: తాడిచెర్ల కోల్ బ్లాక్-×× ను ఎలాంటి బిడ్డింగ్ లేకుండా నేరుగా కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థకు కేటాయించినందుకు ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి. ఈ సందర్బంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయం ఎదుట మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈరోజు శంషాబాద్ విమానాశ్రయంలో పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు రాష్ట్రానికి చేరుకున్న కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు జెపి నడ్డా కు మరియు బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి కి ఘనస్వాగతం పలికి సింగరేణి కి తడిచేర్ల-2 కోల్ బ్లాక్ కేటాయించి నందుకు కిషన్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మరియు దుర్గం అశోక్, కందుల సంధ్యారాణి, సునీల్ రెడ్డి, ముకేశ్ గౌడ్, అందుగుల శ్రీనివాస్, పూనమ్ చంద్ తదితరులు.

## విపత్తుల సమయంలో ఎస్డీఆర్ఎఫ్ కీలకం

**ఎప్పుడైనా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సర్దాపూర్ లోని 17 వ బెటాలియన్ లో ఎస్డీఆర్ఎఫ్ యంత్రాలు, పరికరాల ప్రదర్శన**

**హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే**



రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 09 : విపత్తుల సమయంలో స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్ డీ ఆర్ ఎఫ్) అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధి సర్దాపూర్ లోని 17 వ బెటాలియన్ లో స్టేట్ డిసాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎస్ డీ ఆర్ ఎఫ్) ఆద్వర్యంలో విపత్తులు, వరదలు వచ్చే సమయంలో ఉపయోగించే యంత్రాలు, పరికరాల ప్రదర్శన గురువారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాధితులను గుర్తించే కెమెరా, రిమోట్ కంట్రోల్ లైఫ్ బోయ్ (ప్రాణరక్షక తేలియాడే పరికరం), తనిఖీ రంధ్రం చేసే పరికరం, ఎత్తైన వెలుతురు స్తంభం (లైట్ మాస్ట్), రక్షణ కార్యక్రమాల కోసం ఉపయోగించే రోటరీ కట్టింగ్ యంత్రం, గాలి ద్వారా బరువులను ఎత్తే లిఫ్టింగ్ బ్యాగ్, పీవీసీ రక్షణ దుస్తులు, హైడ్రాలిక్ స్ప్రెడర్ కట్టర్ (లోహాన్ని విప్పే, కత్తిరించే పరికరం) ప్రదర్శన లో పెట్టగా, జిల్లా కలెక్టర్, ఎస్పీ, అధికారులతో కలిసి పరిశీలించారు. ఒక్క యంత్రం పనితీరు, వాటిని ఉపయోగించే విధానాన్ని వివరించారు. గత ఏడాది వరదలు వచ్చినప్పుడు కామారెడ్డి, వరంగల్ ఇతర ప్రాంతాల్లో ఎస్ డీ ఆర్ ఎఫ్ టీమ్ అందించిన సేవల వీడియోలను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ .. జిల్లాలో నాలుగు రిజర్వాయర్లు ఎగువ మానేరు, మధ్య మానేరు, అన్నపూర్ణ, మల్కపేట ఉన్నాయని తెలిపారు. వర్షాకాలంతో పాటు సెప్టెంబర్, అక్టోబర్ నెలలో భారీ వరదలు వచ్చే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. ఎస్ డీ ఆర్ ఎఫ్ బృందం శిక్షణ లో నేర్చుకున్న అంశాలు విపత్తులు సంభవించినప్పుడు తక్షణమే వినియోగించాల్సి వస్తుందనిఈ తెలిపారు. అప్పుడు ప్రతి నిమిషం విలువైందని స్పష్టం చేశారు. రెవెన్యూ, పోలీస్, ఫైర్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులు ఒక టీమ్ గా సమాచారం చేరవేస్తూ.. వరదలు వచ్చినప్పుడు సమన్వయంతో సేవలు అందించాలని ఆదేశించారు. గత ఏడాది వరదలు వచ్చినప్పుడు వివిధ జిల్లాల్లో ఉత్తమ సేవలు అందించిన ఎస్డీఆర్ఎఫ్ బృందం, ఇతర అధికారులను అభినందించారు. ఎప్పుడైనా సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.. వర్షాలు వస్తే సేవలు అందించేందుకు ఎప్పుడైనా సిద్ధంగా ఉండాలని సూచించారు. గత ఏడాది వరదలు సంభవించి ఇబ్బంది పడిన చోట్ల అధికారులు పరిశీలించి.. ఇంకా కావలసిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. విపత్తులు సంభవించినప్పుడు వాడే పరికరాలు, యంత్రాలతో మాక్ డ్రిల్ నిర్వహించాలని ఆదేశించారు. ఇంకా ఏమైనా యంత్రాలు, పరికరాలు కావాల్సి ఉంటే ముందస్తుగా తెప్పించాలని సూచించారు. ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులు, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, కమాండెంట్ పీ జె.పి.సి. ఛటర్జీ, అడిషనల్ కమాండెంట్ ఎంఐ సురేష్, అసిస్టెంట్ కమాండెంట్ సురేష్, ఎస్డీఆర్ఎఫ్ ఆర్ఐ బండి శ్రీనివాస్, తహసీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# సౌకర్యాలు లేని ప్రభుత్వ ఆసుపత్రులు

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు



మీడియా టుడే, జూలై09/ఆలేరు ఆర్సీ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి సౌకర్యాలు రైతులకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి అధిక నిధులు కేటాయిస్తూ అన్ని రకాల అభివృద్ధి చేస్తున్నామని నిత్యం గొప్పలు చెప్పుకుంటున్న గొప్పలు చెప్పుకుంటున్నది కానీ ప్రభుత్వ హాస్పిటల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని మండలంలో సుమారు 37,582 మంది జనాభా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక రోజువారీగా వైద్యం కోసం వస్తున్న ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయని ఎమర్జెన్సీ చికిత్స నిమిత్తం పాము కరిసిన ఇతర అత్యవసర వైద్య కోసం వచ్చిన పేషెంట్లకు ఎమర్జెన్సీగా మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం లేదా ఇతర హాస్పటల్ కు పంపడం కోసం అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక సమస్యలకు గురవుతు న్నారని సరిపడా డాక్టర్స్ లేరని డాక్టర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ల్యాబ్ పరికరాలు లేవని నిధులు కేటాయించి అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించాలని శానిటేషన్ సమస్య ఉన్న అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వఆసుపత్రిలో సౌకర్యలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా మండల కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రేకల శ్రీశైలం, నాయకులు సత్యనారాయణ, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ ఎయిమ్స్ అభివృద్ధి పనులపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో

## పాల్గొన్న:కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జెపి నడ్డా మరియు భువనగిరి ఎంపీ చామల

మీడియా టుడే, జూలై 09/ఆలేరు ఆర్సీ: యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఏఐఐఎంఎస్)అభివృద్ధి మరియు వివిధ పనుల పురోగతిపై గురువారం రోజు కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ, రసాయనాలు మరియు ఎరువుల శాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డా ముఖ్య అతిథ్యత్వంలో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం మరియు పనుల పరిశీలన జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా పాల్గొని స్థానిక అంశాలపై చర్చించారు. ఈ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, ఎయిమ్స్ కమిటీ సభ్యులు మరియు రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, డి.కె. అరుణ మరియు ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అమిత అగర్వాల్, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీ జగత్ ప్రకాష్ నడ్డా గారు మరియు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గారు కలిసి ఎయిమ్స్ లోని వివిధ విభాగాలు, అందుతున్న వైద్య సేవలు మరియు నిర్మాణంలో ఉన్న భవనాల పనులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించారు. ఎంపీ చామల మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలకు అంతర్జాతీయ స్థాయి వైద్య సేవలను త్వరితగతిన పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పన, అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటు, వైద్య సిబ్బంది మరియు విద్యార్థులకు అవసరమైన వసతులపై అధికారులకు పలు సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం మరియు స్థానిక



ప్రజాప్రతినిధుల సమన్వయంతో బీబీనగర్ ఎయిమ్స్‌ను దేశంలోనే ఒక ఆదర్శవంతమైన వైద్య సంస్థగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, ఎయిమ్స్ ఉన్నతాధికారులు, వైద్యులు మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్(సర్)నింపడంలో చుక్కలు చూస్తున్న ఓటర్లు

**ఎస్ఐఆర్-2002 వివరాలు తెలియక తంటాలు**

**ఎన్యూమరేషన్ పత్రం నింపడంలో అయోమయం**

మీడియా టుడే, జూలై09/ఆలేరు ఆర్సీ: ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-సర్)లో భాగంగా ఎన్యూమరేషన్ పత్రాలను నింపడంలో ఓటర్లకు చుక్కలు కనిపిస్తున్నాయి. ఎస్ఐఆర్-2002వివరాలు అందుబాటులో లేకపోవడంతో పత్రాలను ఎలా పూరించాలో అర్థమవక, తప్పులు రాస్తే ఓటు పోతుందోనని ఆందోళన చెందుతున్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలు ఇలా... ఎన్యూమరేషన్ పత్రంలో ఎస్ఐఆర్-2002 వివరాలను ఏ బాక్సులో నింపాలి. ఎలా నింపాలి?ఒకవేళ 2002లో ఓటరుగా నమోదు అయితే ఆ వివరాలను ఎలా సేకరిం చాలి? చాలామంది ఓటర్లు పట్టణాలు, జిల్లాలు, రాష్ట్రాలు మారారు. అప్పటివివరాలు అందుబాటులోలేవు. ఇలాంటి పరిస్థితుల్లో ఏంచేయాలి?ఆన్‌లైన్‌లోవివరాలు తీసుకుందామంటే ఓటరు పేరు నమోదుచేస్తే ఎస్ఐఆర్-2002తో మ్యాచ్ కావడంలేదు. నగరాలు, జిల్లా కేంద్రాలు, పట్టణాల్లో వందల్లో పోలింగ్‌బూత్‌లు ఉన్నాయి. ఏ బూత్‌లో ఓటు ఉందో వెతకడం ఇబ్బందికరంగా మారుతోంది. చాలామంది ఓటర్ల చిరునామాలు మారాయి. ప్రస్తుతమున్న ఇళ్లకే కొత్త ఇంటినంబర్లు వచ్చాయి. పోలింగ్‌బూత్‌ల కేంద్రాలు, నంబర్లు మారాయి. కీలకం... ఎస్ఐఆర్-2002 వివరాలు: ఓటర్ల వద్దకు ఎన్యూమరేషన్ పత్రాలు రావడమే గగనంగా ఉంది. కొన్నిచోట్ల బీఎల్‌వోల ఫోన్‌నంబర్లను తెలుసుకుని వారివద్దకే వెళ్లి పత్రాలను తీసుకోవాల్సి వస్తోంది. ఎన్యూమరేషన్ పత్రాల్లో రెండు బాక్సుల రూపంలో కాలమ్‌లు ఉన్నాయి. ఓటరుకు ఎస్ఐఆర్-2002లో ఓటు నమోదై ఉంటే... మొదటి బాక్సు కాలమ్‌లో ఆ వివరాలను నమోదు చేయాలి. ఓటరు పేరు, గుర్తింపు కార్డు, జిల్లా, రాష్ట్రం, నియోజకవర్గం సంఖ్య, భాగం సంఖ్య, క్రమ సంఖ్య వివరాలను నింపాలి. అయితే చాలామందికి ఈ వివరాలు తెలియడం లేదు. ప్రధానంగా పట్టణాలు, నగర ప్రాంతాల్లో ఉంటున్న, ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డవారికి తమ పాత వివరాలను తెలుసుకోవడం కష్టంగా మారుతోంది. ఈసీఐనెట్ యాప్‌లో, వెబ్‌సైట్‌లో ఎస్ఐఆర్-2002 వివరాలను తెలుసుకోవచ్చని ఎన్నికల సంఘం ప్రకటనలు చేస్తున్నా... ఆన్‌లైన్‌లో వివరాలు సక్రమంగా రావడం లేదు. మరోవైపు పేర్లలో చిన్న తేడా ఉన్నా వాటి వివరాలు ఆన్‌లైన్‌లో చూపించడం లేదు. 2002 జాబితాలో పేరు లేని ఓటరు...రెండో బాక్సు(కాలమ్) లో తల్లిదండ్రులు, తాతా, నానమ్మ వివరాల్లో ఏదో ఒకటి నమోదు చేయాలి. ఇందులో వారి తల్లి/తండ్రి ఓటరు పేరు, గుర్తింపు కార్డు, జిల్లా, రాష్ట్రం, నియోజకవర్గంసంఖ్య, భాగం ఒఖ్య, క్రమ సంఖ్య వివరాలను నింపాల్సి ఉంటుంది. ఎస్ఐఆర్-2002 జాబితాలో పేర్లులేని, తల్లిదండ్రుల వివరాలు సైతం లేనివారు ఈ 2 బాక్సులను వదిలేసి కిందఉన్న మూడోబాక్సును మాత్రమే నింపాల్సి ఉంటుంది. ఇది తెలియక ఓటర్లు అవస్థలు పడుతున్నారు. ఆ రెండు బాక్సులు నింపకుంటేనే నోటీసులు... ఎన్యూమరేషన్ పత్రాల్లో పైననున్న రెండు బాక్సులను నింపకుంటే...సర్వే పూర్తయిన తర్వాత జులై 31 నుంచి ఆయా ఓటర్లకు నోటీసులను అందిస్తారు. ఈ సమయంలో ఎన్నికల సంఘం సూచించిన ధ్రువపత్రాలను ఈఆర్వోకు చూపించాల్సి ఉంటుంది. వాటిని సమయానికి ఈఆర్వో ముందు సమర్పించలేకపోతే ఓటును తీసి వేస్తారు. 2.38 కోట్ల ఓటర్లకు మ్యాపింగ్: ఎన్నికల సంఘం అధికారులు నిర్వహించిన మ్యాపింగ్‌లో 2,38,62,332 మంది ఎస్ఐఆర్-2002 జాబితాతో లింక్ అయి ఉన్నట్లు గుర్తించారు. చాలాచోట్ల బీఎల్‌వోలు స్థానికులు, గ్రామపెద్దలు, కాలనీ సంఘాలతో మాట్లాడి ఓటర్లను మ్యాపింగ్ చేశారు. ఎన్నికల అధికారుల రికార్డుల్లో మాత్రం మ్యాపింగ్ జరిగినట్లు ఉంటుంది. ఎన్యూమరేషన్ పత్రాలను నింపే సమ యంలో మాత్రం ఈ మ్యాపింగ్‌కు సంబంధించిన ఎస్ఐఆర్-2002 వివరాలను చెప్పడంలో మాత్రం బీఎల్‌వోలు ఇబ్బందులు పడుతున్నారు.

# రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో కేసులను సకాలంలో నమోదు చేస్తూ, ప్రతి కేసు అప్డేట్ చేయాలి.**

**"చట్ట ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను మరింత వేగవంతం చేయాలి."**

**జోనల్ డ్యూటీ మీట్‌లో రాణించిన జిల్లా అధికారులకు అభినందించిన జిల్లా ఎస్పీ**

**మంత్లీ క్రైమ్ రివ్యు మీటింగ్ లో భాగంగా అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ. టి శ్రీనివాసరావు,**




గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జి నాగరాజు (జూలై 09) జోగులాంబ గద్వాల్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో గురువారం జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని సర్కిల్స్, పోలీస్ స్టేషన్లలో ఉన్న పెండింగ్ కేసులు, దర్యాప్తులో నాణ్యత, నేరాల నియంత్రణ అంశాలపై ఎస్పీ సమీక్షించారు. అలాగే ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని పోలీస్ స్టేషన్లలో సి.సి.టి.ఎన్.ఎస్. (2.0)లో ప్రతి కేసును సకాలంలో నమోదు చేస్తూ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించి కేసులను వేగంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండేలా దర్యాప్తు చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేస్తే సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలి అని తెలిపారు. దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను వినియోగించి లాంగ్ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి, దొంగిలించిన సొత్తును బాధితులకు అందించాలన్నారు. విలేజ్ పోలీస్ అధికారులు గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో మమేకమై సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలని, ఎస్.హెచ్.ఓ. లు తమ పరిధిలోని ప్రతి గ్రామాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకోవాలని సూచించారు. విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహనతో ముందస్తు సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. చట్ట ఉల్లంఘనల పై కఠిన చర్యలు తీసుకుంటూ ఎన్‌ఫోర్స్‌మెంట్ వర్కను మరింత వేగవంతం చేయాలి వంటి అంశాలపై జిల్లా ఎస్పీ గారు సూచనలు ఇవ్వడమైనది. అదేవిధంగా సి.సి.టి.ఎన్.ఎస్. (2.0) వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రతి కేసును సకాలంలో నమోదు చేసి, సంబంధిత వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం ద్వారా దర్యాప్తు మరింత వేగవంతం అవుతుందని తెలిపారు. సి.సి.టి.ఎన్.ఎస్.లో అందుబాటులో ఉన్న అన్ని టూల్స్, ఫీచర్లను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా పారదర్శకత, సమాచార సమన్వయం, సేవల నాణ్యత మరింత మెరుగుపడుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆర్థిక నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, ముఖ్యంగా సైబర్ నేరాల నివారణ కోసం గ్రామ స్థాయి వరకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అక్రమ గంజాయి రవాణా, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్స్ ను గుర్తించి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ తగిన నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నిర్వహణను మెరుగుపరుస్తూ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెల 6, 7 తేదీలలో జోగులాంబ జోన్, మహబూబ్ నగర్ నందు జోనల్ లెవల్ డ్యూటి మీట్ లో కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్స్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ప్రొఫెషన్ ఫోటో మరియు వీడియోగ్రాఫీల్లో విభాగాల్లో పోటీపడి, స్టేట్ లెవెల్ డ్యూటి మీట్ కు ఎంపిక అయిన సిఐ గద్వాల టంగుటూరి శ్రీను, ఎస్సై గద్వాల్ రూరల్ శ్రీకాంత్, ఎస్సై మల్దకల్ శ్రీ హరి, ఎస్సై కోదండపూర్ తరుణ్ కుమార్ రెడ్డి, రాజోళి పి.సి. ప్రహల్లాద్, డాగ్ - జిమ్మీ , డాగ్ హండ్లర్ రాఘవేంద్ర, పి.ఆర్.ఓ. నవీన్ కుమార్ లను జిల్లా ఎస్పీ అబినందించారు. ఈ సమావేశంలో డీఎస్పీ మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు టి. శ్రీను, వి. ప్రదీప్ కుమార్, శంకర్, డి.సి.ఆర్.బి. ఇన్స్పెక్టర్ టాటా బాబు, సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్ రవి, అలాగే అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సౌకర్యాలు లేని ప్రభుత్వ ఆసుపత్రులు

**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు**



**మీడియా టుడే, జూలై09/ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి సౌకర్యాలు రైతులకు ప్రజలకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు అన్నారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బొమ్మలరామారం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి అధిక నిధులు కేటాయిస్తు అన్ని రకాల అభివృద్ధి చేస్తున్నామని నిత్యం గొప్పలు చెప్పుకుంటున్న గొప్పలు చెప్పుకుంటున్నది కానీ ప్రభుత్వ హాస్పిటల్లో కనీస సౌకర్యాలు కూడా లేవని మండలంలో సుమారు 37,582 మంది జనాభా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు లేక రోజువారీగా వైద్యం కోసం వస్తున్న ప్రజలకు ఇబ్బందులు జరుగుతున్నాయని ఎమర్జెన్సీ చికిత్స నిమిత్తం పాము కరిసిన ఇతర అత్యవసర వైద్య కోసం వచ్చిన పేషెంట్లకు ఎమర్జెన్సీగా మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రం లేదా ఇతర హాస్పటల్ కు పంపడం కోసం అంబులెన్స్ సౌకర్యం లేకపోవడంతో ప్రజలు అనేక సమస్యలకు గురవుతున్నారని సరిపడా డాక్టర్స్ లేరని డాక్టర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ల్యాబ్ పరికరాలు లేవని నిధులు కేటాయించి అన్ని రకాలుగా సదుపాయాలు కల్పించాలని శానిటేషన్ సమస్య ఉన్న అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వఆసుపత్రిలో సౌకర్యలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని ఇప్పటికైనా మండల కేంద్రంలో ఉన్న ఆసుపత్రికి అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రేకల శ్రీశైలం, నాయకులు సత్యనారాయణ, లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**మీడియా టుడే, జూలై09/ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం చిన్నలక్ష్మాపూర్ గ్రామ వాస్తవ్యులు రచన రెడ్డి – శ్రీకాంత్ రెడ్డిల వివాహానికి సర్పంచ్ గ్రామపెద్దలతో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్.

## తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో విజయలక్ష్మి

**స్వాగతం పలికిన గ్రామ సర్పంచ్ ర్యాకల శ్రీనివాస్**



**మీడియా టుడే,జూలై 09/ఆలేరు ఆర్సీ:**
నూతనంగా బాధ్యతలు చేపట్టిన భువనగిరి మండల ఎంపీడీవో విజయలక్ష్మి తాజ్ పూర్ గ్రామాన్ని సందర్శించిన సందర్భంగా వారికి సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ హార్దిక శుభాకాంక్షలు తెలిపి గ్రామానికి స్వాగత పలికారు.ఎంపీడీఓ విజయలక్ష్మి గ్రామపంచా యతీకి సంబంధించిన తీర్మానాలను , సిబ్బందికి సంబంధించిన వివరాలను గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అడిగి తెలుసుకున్నారు . ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో ఇటీవల చేసిన పునరుద్ధరణ పనులను మధ్యాహ్న భోజన రుచి, శుచి పరిశీలించి సర్పంచ్ ర్యాకల సంతోష్ శ్రీనివాస్ ని అభినందించారు . పల్లెప్రకృతి వనం నర్సరీ ని సందర్శించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి నర్సింగ్ రావు, ఉప సర్పంచ్ వరిగంటి కృష్ణ, వార్డు సభ్యులు మహ్మద్ గాలిబ్ యాకుబ్, బొమ్మారపు రామక్రిష్ణ, బొమ్మారపు లక్ష్మి బాలరాజ్, వరిగంటి మానస నాగరాజు, షైక్ అహ్మద్, ఫీల్డ్ అసిస్టెంట్ రామస్వామి, వి ఓ ఏ అనురాధ, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రైతులకు గుడ్‌న్యూస్

**యాప్ లేకపోయినా నో ప్రాబ్లమ్.**

**రూ.10తో యూరియా బుక్ చేసుకోండిలా!**




**మీడియా టుడే, జూలై09/ఆలేరు ఆర్సీ:**
తెలంగాణలోని రైతులకు మరింత ఊరటనిస్తూ వ్యవసాయ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. స్మార్ట్‌ఫోన్ వాడకం తెలియక లేదా సాంకేతిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ అధికారిక 'ఫర్టిలైజర్ యాప్' ద్వారా యూరియా బుక్ చేసుకోలేని రైతుల కోసం మీసేవ కేంద్రాల్లో ఈ సేవలను అందుబాటులోకి తెచ్చింది. కేవలం రూ. 10 నామినల్ రుసుము చెల్లించి రైతులు తమకు కావలసిన యూరియాను మీసేవ సెంటర్ల ద్వారా సులభంగా బుక్ చేసుకోవచ్చు.ఈ ప్రక్రియ కోసం రైతులు తమ పట్టాదార్ పాస్‌బుక్ నంబర్, ప్రస్తుత సాగు విస్తీర్ణం మరియు పండిస్తున్న పంట వివరాలను మీసేవ కేంద్రంలో అందించాల్సి ఉంటుంది. ఈ వివరాలన్నింటినీ సిస్టమ్‌లో నమోదు చేసిన తర్వాత, రైతు రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు ఒక వన్-టైమ్ పాస్‌వర్డ్ (ఓటీపీ)వస్తుంది. ఆ ఓటీపీ ని వెరిఫై చేసిన వెంటనే బుకింగ్ ప్రక్రియ పూర్తయి, ఒక ప్రత్యేకమైన బుకింగ్ ఐడీ జారీ అవుతుంది.అయితే, రైతులు గమనించాల్సిన ముఖ్యమైన విషయం ఏంటంటే... ఈ బుకింగ్ ఐడీకి పరిమిత కాల పరిమితి ఉంటుంది. యూరియా బుక్ చేసిన తేదీని మినహాయించి, ఆ తర్వాత కేవలం 48 గంటల పాటు (రెండు రోజులు) మాత్రమే ఈ ఐడీ చెల్లుబాటులో ఉంటుంది.అందువల్ల రైతులు నిర్దేశిత గడువు ముగిసేలోపే తమకు కేటాయించిన డీలర్ లేదా సొసైటీ వద్దకు వెళ్లి, ఆ బుకింగ్ ఐడీని చూపించి తమ యూరియా స్టాక్‌ను సేకరించుకోవాల్సి ఉంటుంది. గడువు దాటితే బుకింగ్ రద్దవుతుంది.కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సకాలంలో ఉపయోగించుకోవాలని వ్యవసాయ అధికారులు అధికారులు సూచిస్తున్నారు.

# నేటి విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేయండి

**పి.డి.ఎస్.యూ. పి వై ఎల్**



**మీడియా టుడే, జూలై09/ ఆలేరు ఆర్సీ:**
తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగం తీవ్ర సంక్షోభంలో ఉందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ రాష్ట్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాలు నేడు(జూలై 10న)రాష్ట్రవ్యా ప్తంగా "విద్యా సంస్థల బంద్" నిర్వహించాలని పి వై ఎల్, పి.డి.ఎస్.యూ. రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో వేలాది ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం భర్తీ చేయడం లేదని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయకుండా నిర్వీర్యం చేసే విధానాలను అమలు చేస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యతను ప్రభుత్వం విస్మరిం చిందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల కొరత, హాస్టళ్లలో సమస్యలు, స్కాలర్‌షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న టీచర్, లెక్చరర్,ఎంఇఓ, డిఇఓ,తదితర పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న జీవో నెం. 7, 8, 9లను రద్దు చేయాలని , ఇంటర్, డిగ్రీ, యూనివర్సిటీ విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని, హాస్టళ్లు, గురుకులాలు, ప్రభుత్వ విద్యాసంస్థల్లో నాణ్యమైన సౌకర్యాలు అందించాలని, విద్యార్థినుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యాసంస్థలో ఐసీసీ కమిటీలను ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ విద్యా వ్యవస్థ నియంత్రణకు చర్యలు తీసుకోవడంతో పాటు, విద్యపై ప్రభుత్వ వ్యయాన్ని పెంచాలని,ఈ డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా నేడు(జూలై 10న)నిర్వహించనున్న విద్యా సంస్థల బంద్ ను విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాసంఘాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎమ్మార్పీఎస్ డిమాండ్**

**చిన్నంబావి: మీడియా టుడే న్యూస్ జులై 9**
చిన్నంబావి మండల పరిధిలోనికొప్పునూర్ గ్రామ శివారులో దళితుడిపై కులం పేరుతో దూషిస్తూ దాడికి యత్నించిన ఘటనపైఎమ్మార్పీఎస్, మాదిగ దండోరా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్నంబావి మండల ఎమ్మార్పీఎస్ కమిటీ ఆహ్వానం మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుని తండ్రి చిన్న నరసింహ తెలిపిన వివరాల ప్రకారం, జూన్ 20వ తేదీ రాత్రి తగరం వెంకటస్వామి రెండు లగేజీ బ్యాగులు, ఒక వాటర్ బాటిల్‌తో కాలినడకన వెళ్తూ మొబైల్ ఫోన్ టార్చ్ వెలుతురుతో నడుచుకుంటూ. కొప్పునూర్ గ్రామ శివారులో అంగడి స్వామిరెడ్డి బావి సమీపానికి చేరుకోగానే అదే గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి, పశు వుల భరత్ యాదవ్ అని ఇద్దరు వ్యక్తులు పొలంలో మద్యం సేమిస్తూ ఎవడురా నీవు నీ పేరు చెప్పురా అంటూ అన్నారు. నేను ఉప సర్పంచ్ తమ్ముని అని చెప్పగానే మాదిగ లంజా కొడకా మీపనిఅయిపోయింది రా!అంటూ కులం పేరుతో దూషిస్తూ దాడికి యత్నించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొమ్ము చెన్నకేశవులు మాట్లాడుతూ, దళితులను కులం పేరుతోఅవమానించడం, బెదిరించడం రాజ్యాంగ విరుద్ధమని, ఇలాంటి ఘటనలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమన్నారు. వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబానికి పూర్తి రక్షణ కల్పించడంతో పాటు గ్రామంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు బాధిత కుటుంబాన్ని పరామర్శించినట్లు తెలిపారు.స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు గడిచినా దళితులు, మాదిగలపై కుల వివక్ష, దాడులు కొనసాగడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో చైతన్యవంతంగా ఎదుగుతున్న దళితులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరగడం. ఆందోళన కరమన్నారు .వనపర్తి జిల్లాలోని దళితులపై ఎక్కడో ఒకచోట దాడులు జరుగుతున్నాయి వాటిని అరికట్టేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, సంబంధిత అధికారులు ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఆర్డీవో, తహసీల్దార్, స్థానికప్రజా ప్రతినిధులు బాధిత కుటుంబాన్ని స్వయంగా పరామర్శించి ధైర్యం చెప్పాలని కోరారు. ప్రతి నెల 30 వ తేదీన నిర్వహించే పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామాలను సందర్శించి పరిస్థితులను సమీక్షించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ సామాజిక న్యాయం కోసం నిరంతర పోరాటం చేస్తోందని, దళితులు, బడుగు బలహీన వర్గాలు, వికలాంగులు, వితంతువులు సహా అన్ని పేద వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం కొనసాగిస్తోందని తెలిపారు. బాధిత కుటుంబానికి ఎమ్మార్పీఎస్ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు దేవని రమేష్ మాదిగ, కొప్పునూరు గ్రామ అధ్యక్షులు తగరం గోపాల్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి పరశురాం మాదిగ, ఎమ్మార్పీఎస్ కొల్లాపూర్ తాలూకా ఇన్చార్జి వీరపాగ రాముడు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బత్తిని పరమేష్ మాదిగ, పెంట్లవెల్లి మండల అధ్యక్షుడు కురుమయ్య మాదిగ, కొల్లాపూర్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సంకటి కురుమయ్య మాదిగ, శ్రీరంగాపూర్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పర్వతాలు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అజయ్ మాదిగ, పెంట్లవెల్లి ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి శ్రీనివాసులు మాదిగ, తగరం నాగరాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు తగరం ఉగ్ర నరసింహ మాదిగ, మండల నాయకులు తగరం గోపాల్ మాదిగ,తగరం హిట్లర్ నరసింహ మాదిగ, మండల నాయకులు కత్తి నరసింహ మాదిగ, మాజీ సర్పంచ్ ఆంజనేయులు నాగేంద్రం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## అడ్మిషన్ల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలి

**పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన**



**మంథని జూలై 09 (మీడియా టుడే):**
మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్లు పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా ఇంటర్ విద్యాధికారిణి కల్పన అన్నారు. గురువారం మంథనిలోని బాలికల, బాలుర కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో కళాశాలలో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పనులను చేపడుతున్నామన్నారు. గత సంవత్సరంలో చేపట్టిన అడ్మిషన్ల కన్నా ఎక్కువగా అడ్మిషన్లు అయ్యేలా చూడాలన్నారు. అధ్యాపకులు విద్యార్థుల సంఖ్యను పెంచేలా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు ఉంటేనే కళాశాలలు నిలబడతాయని, విద్యార్థుల సంఖ్య తగ్గకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల నోట్ బుక్సను తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాళ్ళు బాలోజీ, ఉషా అధ్యాపకులు ఉన్నారు.

## గద్వాల శాఖ ఘనంగా ఏబీవీపీ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భారీ ర్యాలీ లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు**

**గద్వాల జిల్లా మీడియా ప్రతినిధి జీ నాగరాజు (జూలై 09)**




గద్వాల పట్టణంలోని భరతమాత చౌరస్తాలో జాతీయ విద్యార్థి దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అక్యారి మహేష్ పాల్గొని స్వామి వివేకానంద భరతమాత చిత్రపటాలకు పుష్పార్చన చేసి ఏబీవీపీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా దేశ నిర్మాణంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకుందని 5 మంది విద్యార్థులతో ప్రారంభమై కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అటాక్ నుంచి కటక్ వరకు 78 లక్షల విద్యార్థుల సభ్యత్వం తో ప్రపంచములోనే అతిపెద్ద విద్యార్థి సంఘంగా నిలిచిందని ఎబివిపి నినాదాలు నేడు దేశానికి విధానాలుగా మారాయిఅని, కాశ్మీర్ ఆర్టికల్ 360 రద్దు కై నినదించి ఉద్యమించి విజయం సాధించిన ఘనత ఎబివిపిదే అని అన్నారు అక్రమ వలసదారుల ఏరివేతకు సేవ్ అస్సాం టుడే సేవ్ ఇండియా టుమారో అని అక్రమ వలసదారుల వల్ల ఏర్పడే జాతీయ భద్రత విషయంలో ఎబివిపి చేసిన ఉద్యమాలు నేడు ఈశాన్య రాష్ట్రాలు భారత్ తో బలంగా నిలుచుటకు ఆధారం అయిందని, తెలంగాణ, బెంగాల్, కేరళ దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వామపక్ష విదేశీ కుట్రలను, నరహంతక నక్సలైట్ల తూటాలకు ఎదురించి, జాతీయ వాదాన్ని పెంపొందించటానికి భారత్ మాతాకి జై అంటూ అనేక మంది ఎబివిపి కార్యకర్తలు ప్రాణత్యాగాలు సైతం చేశారని, అన్నారు భారత్ మాతాకి జై అని నినదిస్తున్న ఈ వేలాదిగా విచ్చేసిన విద్యార్థుల సంఖ్య వారి ఉచ్చాహం సాక్ష్యం అని వామపక్ష వాదుల వ్యక్తి నిర్మూల సిద్ధతం నేడు భారత పటంలో శాశ్వితంగా నిర్మూలింపబడిందని, జాతీయవాద వ్యక్తి నిర్మాణ సిద్ధాంతం పల్లె పల్లెలో ప్రతి ఇంటిలో విస్తరించిందని అన్నారు, భారత దేశంను ప్రపంచంలోనే విశ్వ గురువుగా నిలుపుటకు ఎబివిపి 78 సంవత్సరాలుగా చేస్తున్న ఈ ప్రయాణంలో ప్రతి విద్యార్థి భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేష్ పటేల్ నగర ఉపాధ్యక్షులు పుష్పలీల గీత శ్రీవిద్య హీూాణ డిగ్రీ కళాశాల అధ్యక్షులు తేజ్మా+ కళాశాల సెక్రటరీ నరేష్ నగర్ ఎస్ ఎఫ్ డి కన్వీనర్ నరేందర్ సోషల్ మీడియా ఇన్చార్జ్ సురేష్ నగర్ హాస్టల్ కన్వీనర్ పవన్ మురళి తదితరులు పాల్గొన్నారు

## ఉన్నత చదువులతో రాణించాలి

**విద్యార్థికి సూచించిన కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**కులాంతర వివాహం చేసుకున్న జంటకు ప్రోత్సాహకం**



**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి జీ నాగరాజు (జూలై 09)**
అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభు త్వం అనేక సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టిందని, విద్యార్థు లకు సైతం సహకారం అందిస్తున్నం దున ఉన్నత చదువులు అభ్యసించి రాణించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ఇటిక్యాల మండలం వావిలాల గ్రామానికి చెందిన విద్యార్థి లెవిన్ కుమార్ కు గురువారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్ లో ఎస్సీ అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉన్నత చదువులకు సహాయంగా ల్యాప్టాప్ ను అందజేశారు. అలాగే ఐజ మండలం చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన రమేష్ సురేఖ దంపతులు కులాంతర వివాహం చేసుకోవడంతో ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రోత్సాహకంగా రూ.2.50 లక్షల విలువైన ఎఫ్ డి(ఫిక్స్డ్ డిపాజిట్) పత్రాన్ని కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి నుషిత,ఏఎస్విడబ్ల్యూఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన

**-గొర్రెలు మేకలు సహకార సమైక్య రాష్ట్ర చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య**

**గద్వాల జిల్లా మీడియా టుడే ప్రతినిధి నాగరాజు (జూలై 09)**



జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కుర్తిరావులచెరువుగ్రామ నాయకులు భగవంతు తల్లిమృతి చెందిన విషయం తెలుసుకున్న సరిత తిరుపతయ్య నేడు వారి నివాసానికి వెళ్లారు.అక్కడ పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పెద్దపల్లి సర్పంచ్ శిరీష రాజశేఖర్ రెడ్డి, పెదొడ్డి సర్పంచ్ రామకృష్ణ, సద్దాలోనిపల్లి గోపాల్, మాజీ కౌన్సిలర్ ఎల్లప్ప, మాల్దాకల్, మాదిలేటి, అయ్యప్ప, మళ్ళీ గౌడ్, లక్ష్మణ్, అంజనేయులు మరియు ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించిన ఎస్.హెచ్.ఓ

**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 9 :**




ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఆధ్వర్యంలో ఆర్మూర్ టౌన్ లో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ ఎన్ఫోర్స్మెంట్ నిర్వహించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురిని కోర్టులో హాజరు పరచగా ముగ్గురికి ఒక్కొక్కరికి పదివేల చొప్పున మొత్తం 30000/- రూపాయల జరిమానా మరియు ఒకరికి ఒక్కరికి నాలుగు రోజుల సాధన జైలు శిక్ష సెకండ్ క్లాస్ ఆర్మూర్ మేజిస్ట్రేట్ గట్టు గంగాధర్ విధించినారు. వాహనదారులు తమ మద్యం సేవించి వాహనాలు నడపరాదు వాహనదారులకు మోటార్ వెహికల్ నూతన చట్ట ప్రకారం భారీగా జరిమాణాలు మరియు జైలుశిక్షలు కూడా పెంచడం జరిగింది. ఆర్మూర్ పట్టణం నందు దుకాణ యజమానుదారులు తమ యొక్క దుకాణాలను నిర్మిత సమయంలోపు మూసివేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ యొక్క మైనర్ పిల్లలను వాహనాలు ఇవ్వకూడదని ఎస్ హెచ్ ఓ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి: ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, జులై 9 (మీడియా టుడే):**



మిర్యాలగూడ మండలంలోని వెంకటాద్రి పాలెం, తుంగపాడు, దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామంలో బూత్‌లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యక్షంగా సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతి బూత్‌లో నమోదవుతున్న దరఖాస్తులు, ఓటరు వివరాల సవరణ ప్రక్రియ, అర్హులైన ఓటర్ల నమోదు, అవసరమైన ధ్రువపత్రాల పరిశీలన, ప్రజలకు అందుతున్న సేవలపై ఎమ్మెల్యే సమగ్రంగా ఆరా తీశారు. కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్ణీత గడువులోపు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం బూత్ లెవల్ అధికారులతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ, ఎవరూ ఇబ్బందులు పడకుండా సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా బూత్ లెవల్ ఏజెంట్లు కూడా పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తూ, ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని, ఓటరు జాబితా సవరణ కార్యక్రమం విజయవంతం కావడానికి అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల ప్రక్రియలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడి పేరు జాబితాలో ఉండేలా అధికారులు, బిఎల్ఓ, బిఎల్ఏ లు, సమిష్టిగా కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ పునరుద్ధరణకు జన జాగరణ యాత్రను విజయవంతం చేయాలి

### - రేగుల సంజీవ్ కుమార్ ముదిరాజ్

**రాజన్న సిరిసిల్ల మండల రిపోర్టర్: మీడియా టుడే, జూలై 9:**



(టి.ఎస్ సి.పి.ఎస్.ఈ.యు) పాత పెన్షన్ విధానం (ఓ.పి.యస్) పునరుద్ధరణ కోసం ఈ జూలై 27న నిర్వహించనున్న జన జాగరణ యాత్ర పోస్టర్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రేగుల సంజీవ్ కుమార్ మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే పునరుద్ధరించాలని, కోరారు జూలై 27న జరిగే జన జాగరణ యాత్రలో జిల్లాలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సంజీవ్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కత్తి రమేష్, ఉపాధ్యక్షులు కవిత, తిరుపతి, రవీందర్, కార్యదర్శి ప్రత్యూష రెడ్డి, సంపత్ అనిల్ కుమార్, కమల్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్లు ఇంకా ఎప్పుడు..?

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 09 న్యూస్,**



వృద్ధాప్య పెన్షన్లు - ఒంటరి మహిళ పెన్షన్లు వికలాంగుల పెన్షన్లు - వితంతు మరియు ఇతర సామాజిక భద్రతా పెన్షన్లు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఎక్కడ. అర్హులైన పేద ప్రజలు ఇంకా ఎంతకాలం ఎదురుచూడాలి..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న రేవంత్ ప్రభుత్వం, వెంటనే స్పందించి అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త పెన్షన్లను మంజూరు చేయాలి. పేదల సంక్షేమం మాటల్లో కాదు... చేతల్లో చూపించండి! కొత్త పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి!బీఆర్ఎస్ పార్టీ తరపున మా గట్టి డిమాండ్. సిల్వేరి సాంబశివ సోషల్ మీడియా కన్వీనర్‌బీఆర్ఎస్ పార్టీమహేశ్వరం నియోజకవర్గం । బాలాపూర్ 62వ డివిజన్

## శ్రీనివాసుల సమక్షంలో ఘనంగా శ్రీనివాసుని వివాహం

**కరీంనగర్: మీడియా టుడే :జూలై 9:**

అత్యంత అరుదైన, విశిష్టమైన, ఆధ్యాత్మిక విశేషంగా నిలిచే ఒక శుభ ఘట్టం కరీంనగర్ లో ఘనంగా జరిగింది. పెళ్లికొడుకు శ్రీనివాసుడు కాగా, పిల్లనిచ్చిన మామ శ్రీనివాసుడు, అలాగే మేనమామ కూడా శ్రీనివాసుడే కావడం ఈ వేడుకకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అంతేకాకుండా వివాహానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారందరి పేర్లు కూడా శ్రీనివాసులు కావడం మరో విశేషం. అలాగే వేదికపై కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి (శ్రీనివాసుడు) వారి నిత్యకళ్యాణ చిత్రపటాన్ని నూతన దంపతులకు బహూకరించి, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని శ్రీనివాస నామధేయులు హృదయపూర్వకంగా ఆశీర్వదించారు. ఒకే పేరుతో ఉన్న బంధువులు, అతిథులు, శుభాకాంక్షలు తెలిపిన పెద్దలు ఒకే వేదికపై చేరడం ఈ వివాహ వేడుకను మరింత అపూర్వంగా, ఆధ్యాత్మికంగా మార్చింది. ఈ అరుదైన దృశ్యం అక్కడికి విచ్చేసిన వారందరినీ విశేషంగా ఆకట్టుకుని, కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి వూట్కూరి, పైడ శ్రీనివాస్, ఇజ్జగిరి శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, పెద్ది శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాస్ రెడ్డి, పొలాస శ్రీనివాస్, గోనే శ్రీనివాస్, పడమటింటి శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, పాక శ్రీనివాస్, గాజుల శ్రీనివాస్, సూర శ్రీనివాస్, బోగ శ్రీనివాస్, మోతుకూరి శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, గట్టు శ్రీనివాస్, దూస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.000


## యాదగిరిగుట్ట పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందచేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, జూలై09/ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం పాలక మండలి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని వారి కార్యాలయంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,దేవస్థాన అర్చకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేసి, ప్రమాణ స్వీకార వేడుకకు విచ్చేసి ఆశీర్వదించాలని కోరారు.

# రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి





**రాయికల్-మీడియా టుడే-జూలై 9:**

రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో గురువారం 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రారంభించారు. అనంతరం 10లక్షలతో మహిళ సమాఖ్య భవన నిర్మాణానికీ, 8లక్షల నిధులతో సీసీ రోడ్డు పనుల ప్రారంభానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసారు. పలువురి ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమాలకు హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, గెలుపు ఓటములు సహజమని ప్రజలకు సేవ చేయడమే ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, సర్పంచ్ తలారి నాగమణి రాజేష్, ఉప సర్పంచ్ దొంగ ప్రణయ్ రెడ్డి, పాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, తహశీల్దార్ నాగార్జున, డిఈ మిలింద్, నాయకులు గోపి రాజిరెడ్డి, గన్నె రాజిరెడ్డి, రవీందర్ రావు, సురేందర్ నాయక్, కోల శ్రీనివాస్, బెజ్జంకి మోహన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**బీటీ రోడ్డు పనుల పరిశీలన..**

మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన మాదాసు నర్సవ్వ గంగారాం, కిష్టంపేట గ్రామానికి చెందిన ఎలిగేటి గంగలక్ష్మి శ్రీనివాస్...ముల్క కళావతిల ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై శుభాకాంక్షలు తెలిపి చీర కానుకగా అందజేశారు. అనంతరం కోటి 56 లక్షలతో కిష్టంపేట నుండి చల్లల్ వరకు జరుగుతున్న బీటీ రోడ్డు పనులను ఎమ్మెల్యే పరిశీలించి పనులు త్వరిత గతిన నాణ్యతతో చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రావు, ఆకుల అంజన్న గౌడ్, తిరుపతి గౌడ్మ తంగేళ్ల రమేష్, సిరిపురపు సత్తన్న, ముఖేద్, దొబ్బల వేణు, నరేష్, ఏజాజ్, ప్రేంచంద్. శ్రవణ్ అరుణ్ శ్రీనివాస్, గంగనర్సయ్య, లచ్చక్క తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లాలో ట్రాఫిక్ ఇబ్బందులు ఇక ఉండవు

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, జూలై 09:**

నిర్మల్ జిల్లా అయ్యాక జిల్లా కేంద్రం లో వాహన దారులకు ట్రాఫిక్ కష్టాలు చాలా ఎదురయ్యాయి. ప్రధాన కూడళ్ల వద్ద రోజురోజుకు పెరుగున్న ట్రాఫిక్ రద్దీ కారణంగా వాహనదారులకు, ఇటు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ట్రాపిక్ సమస్య పరిష్కారం కోసం ఎస్పీ ఆదేశాలతో నిర్మల్ డిఎస్పి శ్రీనివాస్ తో పాటు ప్రత్యేక పోలీస్ బృందాలతో రద్దీ గల ప్రాంతాలు నిర్మల్ బస్టాండ్, ఆటో స్టాండ్, అంబేద్కర్ చౌక్, మయూరి హోటల్ కిషన్ మాల్ పరిసర ప్రాంతాల్లో గుర్తించి రోడ్లపై ఉన్న తోపుడు బండ్లను తొలగించాలని దుకాణదారులకు ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారం కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని అలాగే వాహన దారులు నియమ నిబంధనలు పాటించాలని ఎస్పీ అన్నారు. శుక్రవారం నుండి ట్రాఫిక్ ఇబ్బందులు కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట సిఐలు కృష్ణ ,సమ్మయ్య లు తో పాటు సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా ఊరిటీ వెంకట్రావు జన్మదిన వేడుకలు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ జులై 9:**



ఊరిటీ వెంకట్రావు జన్మదినాన్ని పురష్కరించుకొని శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని తారా నగర్ శివాజీ నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో గల శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారు. అన్నప్రసాదాలు కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని ఊరిటీ వెంకటేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలిపినారు యాదవ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్ భేరి రామచంద్ర యాదవ్ కట్ట మైసమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు నిండుగా ఉండాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఇంకా ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిల్డర్ రాఘవరావు, కుశాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బీసీ నాయకులు సుధాకర్, మరియు పెద్ద త్తున ప్రజా ప్రతినిధులు మహిళా సోదరులు యువజన నాయకులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా అర్బన్ అధికార ప్రతినిధులుగా ఆంజనేయులు సాగర్



**శేర్లింగంపల్లి మీడియా టుడే న్యూస్ జూన్ 9:**

భారతీయ జనతా పార్టీ కార్యాలయం మసీదు బండ, కొండాపూర్ లో నూతనంగా నియమింపబడిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధికార ప్రతినిధులను కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ సమక్షంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బాధ్యతను నిజాయితీ ,క్రమశిక్షణతో నిర్వహించి అందరిని కలుపుకొని పార్టీ ప్రతిష్టను పెంచి, పార్టీ ఎదుగుదలకు మార్గ ,నిర్దేశం చేస్తూ వ్యూహాత్మకమైన ప్రణాళికలతో ముందుకు సాగుతూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీ సంస్థాగత ఎదుగుదలకు కృషి చేయాలని రవి కుమార్ యాదవ్ తెలియజేస్తూ .పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు లభిస్తుందని కార్యకర్తలకు సూచించారు. మాపై నమ్మకం ఉంచి బాధ్యతాయుతమైన పదవులు అప్పజెప్పినందుకు పార్టీ అధిష్టానానికి విధేయులుగా ఉంటూ, అందరితో కలగొలుపుగా మెదులుకొని, పార్టీ సూచించిన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని , పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని హామీ వస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కనకయ్య, శ్రీనివాసులు,వేణు,వేణుగోపాల స్వామి,పద్మ, సైదమ్మ, ,నర్సింగ్, చందు ,ఆంజనేయులు, రత్నకుమార్ మొదలవారు పాల్గొన్నారు.

## మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ముఖ్య విజ్ఞప్తి

**మీకు ఎన్యుమరేషన్ ఫారం (Enumeration Form) వచ్చిందా? రాలేదా?**

**ఫారం వచ్చినా ఎలా నింపాలో తెలియక ఇబ్బంది పడుతున్నారా?**

**2002 ఓటరు డేటా మీ వద్ద లేదా?**

**బాలాపూర్ మండల్ (మీడియాటుడే రిపోర్టర్ ) జూలై 09న్యూస్,**



ఇలాంటి సందేహాలు ఉన్న వారందరికీ మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (KLR) గారు ముఖ్య సూచనలు చేశారు. ఈ రోజు నుంచి మీ పరిసర ప్రాంతాలకు సంబంధించిన పోలింగ్ స్టేషన్/బూత్‌లలో దీూాలు, సంబంధిత ఎన్నికల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీకి చెందిన దీూాలు అందుబాటులో ఉంటారు. - మీకు ఇంకా ఎన్యుమరేషన్ ఫారం రాకపోయినా, అక్కడే ఫారం అందజేస్తారు. - ఫారం ఎలా నింపాలో పూర్తిగా మార్గదర్శనం చేస్తారు. - అవసరమైతే వారే ఫారం నింపడంలో సహాయం చేస్తారు. - మీ 2002 ఓటరు డేటా కూడా సంబంధిత అధికారులు అందుబాటులో ఉంచుతారు.

కావున, ప్రతి ఓటరు తమకు సంబంధించిన పోలింగ్ స్టేషన్/బూత్‌కు వెళ్లి, తాజా పాస్‌పోర్ట్ సైజు ఫోటో వెంట తీసుకెళ్లాలని ఖూ= గారు సూచించారు. - ఇట్లు,మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ

## సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైనది గోమాత



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 9 :**

వేల్పూర్ గోవింద సాయి దివ్య యోగాశ్రమంలో గురువారం గోమాతను పూజించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. ప్రాంగణమంతా భజనలతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. గోమాతను ఉద్దేశించి కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ గోమాతలో సకల దేవతలు కొలువై ఉంటారని నమ్ముతారు. గోపూజ చేయడం వల్ల సకల తీర్థాలను దర్శించిన ఫలితం, గ్రహదోషాలు, పితృ దోషాల నివారణ కరుగుతాయని అన్నారు. గోమాతకు నమస్కరించి ప్రదక్షిణలు చేశారు. గోవుకు పండ్లు, బెల్లం, పచ్చగడ్డిని తినిపించారు. ఈ కార్యక్రమంలో సాయిరాం బాల్రాజ్, కూశన్నగారి నర్సయ్య, నోముల గంగారెడ్డి, అబ్బోగోని జగదీశ్వర్ గౌడ్, కాపర్తి రమేష్ గుప్తా, గడ్డం మల్లేష్, కోరెం నర్సాగౌడ్, కొండ అశోక్ గౌడ్, దమ్మాయి లక్ష్మి, కుంట సువర్ణ, మెండె మహేందర్, సీతారాం పల్లె, అంక్సాపూర్ గ్రామాలకు చెందిన సాయి సేవకులు, గోవింద సాయి దివ్య యోగాశ్రమ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## “తాడ్వాయి ఎర్రచెరువు మట్టి అనుమతిపై అనుమానాలు

### - సమగ్ర విచారణకు డిమాండ్”

**మునగాల, జూలై 09 (మీడియా టుడే ప్రత్యేక కథనం)–:**



తాడ్వాయి గ్రామ పరిధిలోని ఎర్రచెరువు నుండి 700 క్యూబిక్ మీటర్ల మట్టిని చిలుకూరు మండలంలోని ఒక ఇటుక బట్టీకి తరలించేందుకు కొడాడ ఇరిగేషన్ డివిజన్ నెం.04 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనుమతి జారీ చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది, అనుమతి ఉత్తర్వు ప్రకారం, మట్టి తవ్వకాలు నీటిపారుదల శాఖ అధికారుల సమక్షంలో మాత్రమే జరగాలని, అధికారులు గుర్తించిన ప్రాంతంలో మాత్రమే తవ్వాలని,చెరువు కట్టకు 20 మీటర్ల దూరం పాటించాలని, 1.20 మీటర్ల కంటే ఎక్కువ లోతు తవ్వకూడదని,అలాగే ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని షరతులు విధించారు,అయితే,ఈ అనుమతి ఏ చట్టం,ఏ ప్రభుత్వ ఉత్తర్వు (+.ా.) లేదా ఏ శాఖా మార్గదర్శకాల ప్రకారం మంజూరు చేయబడిందనే అంశంపై ఉత్తర్వులో స్పష్టత లేదని స్థానికులు మరియు సామాజిక కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు,700 క్యూబిక్ మీటర్ల మట్టి పరిమాణాన్ని ఏ సర్వే ఆధారంగా నిర్ణయించారో, Pre-Excavation Survey, Post-Excavation Survey, DGPS Survey,Total Station Survey, Measurement Book (MB),Level Book,Cross Sections వంటి సాంకేతిక రికార్డులు సిద్ధం చేశారా లేదా అనే అంశంపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి,మట్టి నిజంగా చెరువు పూడిక (ాఅశ్రీ)నా లేక సాధారణ మట్టి (ాతీసఅఅఖతీఎ ఋఖతీష్ట్ర)నా, సంబంధిత గనులు మరియు భూగర్భ శాఖ అభిప్రాయం తీసుకున్నారా,ఇటుక బట్టీకి అవసరమైన పర్యావరణ మరియు ఇతర చట్టబద్ధ అనుమతులు ఉన్నాయా అనే అంశాలపై కూడా విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు,అదేవిధంగా,700 క్యూబిక్ మీటర్ల మట్టి రవాణాకు ఉపయోగించిన వాహనాల సంఖ్య, ట్రిప్ వివరాలు, ట్రాన్సిట్ పర్మిట్లు,చెల్లించిన రాయల్టీ మరియు ఇతర ప్రభుత్వ రుసుముల వివరాలను కూడా బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నారు,ఈ వ్యవహారంపై ఇరిగేషన్, గనులు,రెవెన్యూ,విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖలతో కూడిన సంయుక్త విచారణ కమిటీని ఏర్పాటు చేసి,అనుమతి ప్రక్రియ,మట్టి తవ్వకాల పరిమాణం, రవాణా మరియు ప్రభుత్వ నిబంధనల అమలుపై సమగ్ర దర్యాప్తు జరిపి,ఏవైనా అక్రమాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు వెలుగులోకి వస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## సోన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**నిర్మల్ జులై 09 మీడియా టుడే జిల్లా ప్రతినిధి**




సోన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ గురువారం వార్షికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది నిర్వహించిన పరేడ్‌ను పరిశీలించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్టేషన్‌లోని రికార్డులు, కేసు ఫైళ్లు, మాల్ఖానా, ఆయుధాగారం, సీసీటీఎన్ఎస్ నిర్వహణ తదితర అంశాలను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదుల కోసం వచ్చే ప్రతి ఒక్కరితో పోలీసులు మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ప్రజల సమస్యలను ఓర్పుతో విని, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు సేవలు పారదర్శకంగా, ప్రజలకు అందుబాటులో ఉండేలా సిబ్బంది పనిచేయాలని అధికారులకు ఎస్పీ సూచించారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, సీఐ గోవర్ధన్ రెడ్డి, ఎస్సైలు గోపి, హనుమాన్లు, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలి

**ప్రణాళికాబద్ధమైన పాలనతోనే గ్రామాభివృద్ధి సాధ్యం.**

**గ్రామాభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర.**

**16వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనల ప్రకారమే వినియోగించాలి.**

**రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**




**ములుగు జిల్లా జులై09(మీడియా టుడే)**

గ్రామ పంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయాలని, ప్రణాళికాబద్ధమైన పాలనతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని, గ్రామాభివృద్ధిలో సర్పంచులే కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని,16వ ఆర్థిక సంఘం నిధులను నిబంధనల ప్రకారమే వినియోగించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు.గ్రామ పంచాయతీలను బలోపేతం చేసి ప్రజలకు నాణ్యమైన సేవలు అందించే లక్ష్యంతో గురువారం ములుగు లీలా గార్డెన్ లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక, సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇటీవల ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పాలన, చట్టాలు, విధివిధానాలు, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపకల్పన, నిధుల వినియోగం, గ్రామ పంచాయతీ స్థిరమైన యాక్షన్ ప్లాన్ అమలు, ఆర్థిక నిర్వహణ, పారదర్శక పాలనపై సమగ్ర అవగాహన కల్పించేందుకే ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామ పంచాయతీ ప్రజాప్రతినిధులు గ్రామ పంచాయతీ చట్టాలు, తమ అధికారాలు, బాధ్యతలు, విధులు, ఆర్థిక నిబంధనలు, పరిపాలనా విధానాలపై పూర్తి అవగాహనతో పనిచేయాలని సూచించారు. గ్రామాభివృద్ధి పనులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వార్షిక కార్యాచరణ ప్రణాళిక ఆధారంగా చేపట్టాలని, గ్రామసభలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలని అన్నారు.16వ ఆర్థిక సంఘం నిధులు అమల్లోకి వస్తున్న తరుణం లో ప్రతి సర్పంచ్ నిధుల మార్గదర్శకాలు, వినియోగ విధానం, అనుమతించబడిన పనులు, వ్యయ నియమాలను పూర్తిగా తెలుసుకోవాలని తెలిపారు. గతంలో అవగాహన లోపంతో కొందరు సర్పంచులు నిబంధనలకు విరుద్ధంగా నిధులు వినియోగించి ఇబ్బందులు ఎదుర్కొన్న సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు.టైడ్ ఫండ్స్, అన్‌టైడ్ ఫండ్స్, రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు, గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరులకు వంటి ప్రతి నిధికి ప్రత్యేక నిబంధనలు ఉంటాయని, ఆయా నిబంధనలకు అనుగుణంగానే ఖర్చు చేయాలని సూచించారు. గ్రామ పంచాయతీల స్వంత ఆదాయాన్ని పెంపొందించేందుకు పన్నులు, ఫీజుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించి ఆర్థికంగా గ్రామ పంచాయతీలను బలోపేతం చేయాలని అన్నారు.జీపీ-సాప్ ద్వారా గ్రామ అవసరాలను గుర్తించి, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాల నిర్వహణ, హరితహారం, పర్యావరణ పరిరక్షణ, గ్రామ రహదారులు, మురుగు నీటి పారుదల, ప్రజా ఆరోగ్యం, పరిశుభ్రత, మౌలిక సదుపాయాల కల్పన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి పనిని నాణ్యతతో, పారదర్శకంగా, ప్రజలకు జవాబుదారీతనంతో అమలు చేయాలని తెలిపారు.ఎమ్మెల్యేలు, మంత్రులు ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా వచ్చే ప్రత్యేక నిధులకు ప్రత్యేక విధానాలు ఉంటాయని, వాటిని గ్రామ పంచాయతీ నిధులతో కలిపి వినియోగించరాదని స్పష్టం చేశారు. ప్రతి నిధిని దాని ఉద్దేశానికి అనుగుణంగా మాత్రమే వినియోగిస్తూ ప్రభుత్వ మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు.గ్రామాభివృద్ధిలో సర్పంచులు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు ప్రజలకు చేరువవుతాయని, గ్రామ పంచాయతీలను స్వయం సమృద్ధి దిశగా తీర్చిదిద్దేందుకు ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.అంతకు ముందు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, స్వచ్ భారత్ మిషన్ డైరెక్టర్ ములుగు జిల్లా ప్రత్యేక అధికారి సురేష్ బాబు సర్పంచులకు శిక్షణ కార్యక్రమం పై అవగాహన కల్పించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి,వైస్ చైర్మన్ సారంగం డి పి ఓ వెంకయ్య, పంచాయతీరాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ఎం డి ఓ లు, ఎంపి ఓ లు, గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేతగాఎంపీ వద్దిరాజురవిచంద్ర నియామకం పట్ల హర్షం

**చెరువు మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ అమర గాని ఎల్లయ్య**


**నేలకొండపల్లి జూలై 10 మీడియాటుడే**

బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేతగా రాజ్యసభ సభ్యుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్రను నియమిస్తూ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు(కేసీఆర్) ప్రకటించారు.ఈ సందర్భంగా గురువారం నేలకొండపల్లిలో చెరువుమాదారంగ్రామపంచాయతీ సర్పంచ్అమరగని ఎల్లయ్య. మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ.నిజాయితీకి మారుపేరు అయినారాజ్యసభ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించడం పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుభాకాంక్షలుతెలిపారు.పార్లమెంటులో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు,రాష్ట్ర హక్కులు, అభివృద్ధి అంశాలను మరింత బలంగా వినిపిస్తూ,రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో వద్దిరాజు రవిచంద్ర సమర్థవంతమైనపాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ నియామకం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని నింపుతుందని,పార్టీ బలోపేతానికి కొత్త ఊపు తీసుకో స్తుందని ఎల్లయ్యపేర్కొన్నారు.

# పారదర్శకంగా భూముల సర్వే నిర్వహించాలి

**మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే**

**రెవెన్యూ శాఖ కార్యదర్శి డీ ఎస్ లోకేష్ కుమార్ - అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**




**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాప్ రిపోర్టర్: మీడియా టుడే, జూలై 09**

: భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ ఆదేశించారు. భూముల రీ సర్వే, నక్ష సర్వే, రెవెన్యూ, సబ్ రిజిస్టార్ కార్యాలయాలకు స్థలాల కేటాయింపుపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సము దాయంలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడం తోపాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు.డీజీపీఎస్ (ఐ+ూా), రోవర్స్, జీఐఎస్ (+×ూ) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు.రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లాస్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటు లో ఉందని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు.భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం చేయవద్దని సూచించారు. త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో, వీర్నపల్లి, తంగళ్లపల్లి, వేముల వాడ, రుద్రంగిలో నూతన రెవెన్యూ కార్యాలయాలు, వేములవాడ సబ్ రిజిస్టార్ కార్యాలయం నిర్మాణానికి స్థలాలు గుర్తించాలని ఆదేశించారు వేములవాడ లో నక్ష సర్వే నిబంధనల ప్రకారం గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. భూముల రీ సర్వే కోసం కావలసిన సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసుకొని.. పని పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, సర్వే ఏడీ శ్రీనివాస్, సబ్ రిజిస్ట్రార్లు, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## కోదాడ యూనిట్ కార్యాలయంలో విధుల్లో చేరిన అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ పి. శ్రావంతి

**కోదాడ, జూలై 9 (మీడియా టుడే)–:**

అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ (ఏఎంవీఐ) పి. శ్రావంతి కోదాడ యూనిట్ కార్యాలయంలో విధుల్లో చేరారు. పోలీస్ అకాడమీలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అనంతరం ఆమె మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షేక్ జిలానీ రిపోర్ట్ చేశారు.పోలీస్ అకాడమీలో నిర్వహించిన శిక్షణలో శ్రావంతి మోటార్ వాహన చట్టాల అమలు, రహదారి భద్రత, ట్రాఫిక్ నిర్వహణ, రోడ్డు ప్రమాదాల దర్యాప్తు, ప్రజాసేవ తదితర అంశాల్లో సమగ్ర శిక్షణ పొందారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తిచేయడం ద్వారా ఆమె మోటార్ వాహన శాఖలో తన సేవా ప్రస్థానాన్ని ప్రారంభించారు విధుల్లో చేరిన సందర్భంగా మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీ షేక్ జిలానీ మరియు కోదాడ యూనిట్ కార్యాలయ సిబ్బంది ఆమెకు హృదయపూర్వక స్వాగతం పలికారు. ఆమె నియామకం ద్వారా కోదాడ పరిధిలో మోటార్ వాహన చట్టాల సమర్థవంతమైన అమలు, రహదారి భద్రతపై అవగాహన పెంపు, ప్రజలకు వేగవంతమైన మరియు నాణ్యమైన సేవల అందింపులో మరింత బలోపేతం కలుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.శిక్షణ పొందిన యువ అధికారులనుశాఖలో



చేర్చుకోవడం ద్వారా పారదర్శక పరిపాలన, వృత్తిపరమైన నైపుణ్యం మరియు ప్రజా సేవ పట్ల శాఖ నిబద్ధత మరింత బలపడుతోంది. ఈ సందర్భంగా కోదాడ యూనిట్ కార్యాలయ అధికారులు మరియు సిబ్బంది శ్రీమతి పి. శ్రావంతి ఉజ్వలమైన సేవా భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## పశు ఔషధ బ్యాంక్ పశుపోషకులకు ఒక వరప్రదాయిని

**డా . బోడేపూడి శ్రీనివాసరావు, జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి**




**కోదాడ, జూలై 09 (మీడియా టుడే)–:**

కోదాడ పట్టణం ప్రాంతీయ పశువైద్యశాలను సందర్శించిన జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక అధికారి డా బోడేపూడి శ్రీనివాసరావు. పశువైద్యశాలలో పశుపోషకుల కోసం నిర్వహిస్తున్న పశు ఔషధ బ్యాంక్ ద్వారా పశు ఔషధాలను తీసుకువెళ్తున్న రైతులతో ముచ్చటించి, పశు ఔషధ బ్యాంక్ వారికి ఏ విధంగా ఉపయోగపడుతుందో స్వయంగా అడిగి తెలుసుకున్నారు. మంచి నాణ్యత కలిగి ఉన్నాయని, బహిరంగ మార్కెట్ రేటుకంటే నాలుగింతలు తక్కువ రేటుకే వస్తున్నాయని వీటి వాడకం ద్వారా డబ్బులు మిగిలి, పాడిగేదెల్లో పెరిగిన పాలు గొర్రెలు మేకల్లో అధిక మాంసం తో అధికలాభాలు వస్తున్నాయని అన్నారు. అలాగే అగ్గువ ధరకు మంచి మందులు ఉన్నాయని దూరం ఎక్కువైనా ఔషధాలకోసం మహబూబ్నగర్ జిల్లానుండి వచ్చిన గొర్రెల పెంపకం దారులు జిల్లా అధికారితో తమసంతోషాన్ని పంచుకు న్నారు. స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ ద్వారా ఇంతవరకు రైతులకు అందించిన ఔషధాలను వాటి ద్వారా రైతులకు అదనంగా సృష్టించబడిన ఆదాయం 15 కోట్ల పైగా ఉన్నట్లు తెలుసుకుని ఇంత తక్కువ సమయంలో సుమారు ఐదువేల రైతులకు ఔషధాలు అందించి 15 కోట్ల అదనపు సంపద సృష్టించడం అత్యంత అరుదైన గొప్ప విజయం అంటూ వ్యయప్రయాసలకోర్చి, విలువైన సమయాన్ని రైతులకోసం మూగజీవాలకోసం వెచ్చిస్తూ నిరంతరం శ్రమిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్యని తనికి సహకరిస్తున్న సిబ్బందిని అభినందించారు .పశుపోషకుల కోసం ఇలాంటి వినూత్న ఆలోచన తో అన్ని జిల్లాల్లోని పశు వైద్యులు పశుపోషకులకోసం పశు ఔషధ బ్యాంక్ లు అందుబాటులోకి తెస్తే దూరభారాలు తిరిగే కష్టాలు పెంపకందారులకు తగ్గుతాయని అలాగే కోదాడకు కూడా పని వత్తిడి తగ్గుతుంది అన్నారు. కార్యక్రమములో పశు వైద్యశాల వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా సిరిపురపు సురేంద్ర, సిబ్బంది బడేటి శివ, కంపాటి చంద్రకళ పాల్గొన్నారు.

## ఆర్టిఐ లైబ్రరీ డాట్ ఇన్ RTILibrary.in వారి వినూత్న బహుమతులు అందుకోండి

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, జులై 09:**

ఈ నెల (జూలై) నుండి ఆర్టిఐ లైబ్రరీ డాట్ ఇన్(RTILibrary.in) వెబ్‌సైట్‌కు సమాచారాన్ని అందించే సభ్యులు, వారు ప్రచురించిన సమాచారానికి వచ్చిన వీక్షణల (ఎఱవఴ) ఆధారంగా 60,000 రూపాయలు నుండి 1,00,000 వరకు బహుమతులు పొందే అవకాశం కల్పించారు నిర్వాహకులు.ఎలా పాల్గొనాలిలి ఆర్టిఐ లైబ్రరీ డాట్ ఇన్ RTILibrary.in వెబ్‌సైట్‌ను సందర్శించి ప్రజా ప్రయోజనానికి సంబంధించిన అంశాలను గుర్తించండి.లి ఆ అంశాలకు సంబంధించిన సమాచారం, పత్రాలు మరియు రికార్డులను సేకరించి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయండి.లి నెలవారీ వీక్షణల ఆధారిత బహుమతులతో పాటు, ఆ నెలలో అత్యధిక సంఖ్యలో నాణ్యమైన RTI దరఖాస్తులు మరియు సమాచారాన్ని అప్‌లోడ్ చేసిన సభ్యులకు ప్రత్యేక బహుమతులు కూడా అందజేయబడతాయి.లి మీ సమాచారం ఎక్కువ మంది వీక్షించి, ప్రజల్లో ఎక్కువ ఆదరణ పొందిన కొద్దీ మరింత పెద్ద మొత్తంలో నెలవారీ బహుమతులు పొందే అవకాశం ఉంటుంది.పారదర్శకత కోసం వెబ్‌సైట్ ఆదాయ (=వజవఅబవ) వివరాలు మరియు బహుమతుల పంపిణీ వివరాలను ఈ వాట్సాప్ గ్రూపులో ఎప్పటికప్పుడు పంచుకుంటాము.ఈ బహుమతులను డా. జయప్రకాశ్ నారాయణ్ (జేపీ), ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, =ు× ఉద్యమకారులు, జర్నలిస్టులు, పదవీ విరమణ చేసిన అధికారులు మరియు సమాజంలోని ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అందజేయడానికి ప్రయత్నం జరుగుతోంది అని నిర్వాహకులు తెలిపారు.మీరు RTI గురించి ఏ విషయంపై ఫైల్ చేయాలనుకుంటున్నారో వివరించండి. మేము దానిని సరైన అధికార సంస్థ, విభాగం మరియు విషయానికి స్వయంచాలకంగా వర్గీకరిస్తాము అని తెలిపారు. RTILibrary.in ఆర్టిఐ లైబ్రరీ డాట్ ఇన్ ద్వారా విలువైన ప్రజా సమాచారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి, పారదర్శకత, జవాబుదారీతనం మరియు ప్రజా చైతన్యాన్ని పెంపొందించడానికి మనందరం కలిసి పనిచేద్దాం అని అన్నారు.గమనిక: ఈ వెబ్‌సైట్ ప్రస్తుతం అభివృద్ధి దశలో ఉంది మరియు అనేక కొత్త సదుపా యాలు త్వరలో అందుబా టులోకి రానున్నాయి. మీకు ఏదైనా సమస్య ఎదురైతే, దయచేసి admin@ rtiarchive .in కు తెలియజే యవచ్చు అని అన్నారు.

## బండారుపల్లి ప్రజల కష్టాలు తీర్చిన మున్సిపల్ కౌన్సిలర్ 12వ వార్డులో యుద్ధప్రాతిపదికన మొరం రోడ్డు నిర్మాణం

**ములుగు మున్సిపాలిటీ బండారుపల్లి జులై 09(మీడియా టుడే)**

సమస్య ఏదైనా సరే.. ప్రజలకు కష్టం వస్తే నేనున్నానంటూ ముందుంటానని ములుగు మున్సిపాలిటీ 12వ వార్డు కౌన్సిలర్ పోరిక రాజు నాయక్ గారు మరోసారి నిరూపించుకున్నారు. బండారుపల్లి గ్రామ పరిధిలోని స్మశాన వాటిక రోడ్డుతో పాటు, రైతులకు అత్యంత కీలకమైన వ్యవసాయ దారి రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారి ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఆయన గుర్తించారు.గ్రామ ప్రజల కష్టాలను చూసి చలించిన కౌన్సిలర్ రాజు నాయక్ గారు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. జేసీబీ, ట్రాక్టర్ యజమానులతో స్వయంగా మాట్లాడి, నేడు (09.07.2026)



సుమారు 50 ట్రిప్పుల మొరం పోయించి ఆ రోడ్లను యుద్ధప్రాతిపదికన బాగు చేయించారు. గుంతలమయమైన దారి కాస్తా ప్రయాణానికి అనుకూలంగా మారడంతో బండారుపల్లి గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సమస్యల పరిష్కారమే నా ధ్యేయం – కౌన్సిలర్ రాజు నాయక్:ఈ సందర్భంగా 12వ వార్డు కౌన్సిలర్ గారు మాట్లాడుతూ.. బండారుపల్లి గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. వార్డులో ఎలాంటి సమస్యలున్నా తన వంతు సహకారం అందిస్తూ, వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలపై తక్షణమే స్పందిస్తూ, సొంత చొరవతో పనులు పూర్తి చేయిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ పోరిక రాజు నాయక్ గారి అద్భుతమైన పనితనంపై గ్రామ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు

# బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేతగాఎంపీ వద్దిరాజురవిచంద్ర నియామకం పట్ల హర్షం

**చెరువు మాదారం గ్రామపంచాయతీ సర్పంచ్ అమర గాని ఎల్లయ్య**

**నేలకొండపల్లి జూలై 10 మీడియాటుడే**



బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ నేతగా రాజ్యసభ సభ్యుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్రను నియమిస్తూ పార్టీ అధినేత కె. చంద్రశేఖర్ రావు(కేసీఆర్) ప్రకటించారు. ఈ సందర్భంగా గురువారం నేలకొండపల్లిలో చెరువుమాదారంగ్రామపంచాయతీ సర్పంచ్అమరగనిఎల్లయ్య. మీడియా టుడే ప్రతినిధితో మాట్లాడుతూ. నిజాయితీకి మారుపేరు అయినారాజ్యసభ సభ్యుడు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను పార్లమెంటరీ పార్టీ నేతగా నియమించడం పట్ల మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శుభాకాంక్షలుతెలిపారు. పార్లమెంటులో తెలంగాణ ప్రజల ఆకాంక్షలు,రాష్ట్ర హక్కులు, అభివృద్ధి అంశాలను మరింత బలంగా వినిపిస్తూ,రాష్ట్ర ప్రయోజనాల పరిరక్షణలో వద్దిరాజు రవిచంద్ర సమర్థవంతమైనపాత్ర పోషిస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ నియామకం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ శ్రేణులకు మరింత ఉత్సాహాన్ని నింపుతుందని,పార్టీ బలోపేతానికి కొత్త ఊపు తీసుకో స్తుందని ఎల్లయ్యపేర్కొన్నారు.

## కన్నాయిగూడెం మండలంలో మంత్రివర్యులు సీతక్క గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు

**ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం జులై09(మీడియా టుడే)**



తెలంగాణ పంచాయతీరాజ్ మరియు స్త్రీ, శిశు, సంక్షేమ శాఖ మాత్యులు శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క )గారి ఈరోజు జన్మదిన సందర్భంగా కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ నాయకులు....ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు మరియు జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ, అప్సర్ పాషా గార్లు మాట్లాడుతు,సీతక్క గారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకొని నిండు నూరేళ్లు చల్లగా ఉండి నిరంతరం ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషికి అంకితభావానికి మా మండల తరుపున నమస్కారాలు తెలియజేసి సీతక్క గారు ఆయురారోగ్యాలతో ,అష్టైశ్వర్యలతో ,వర్ధిల్లి,ప్రజలకు మరింత సేవ చేసి ముందు ముందు ఇంకా గొప్ప గొప్ప పదవుల్లో ఉండాలని మనసారా కోరుకుంటూ మరొకసారి మా కన్నాయిగూడెం మండల తరుపున జన్మదిన శుభాకాంక్షలు అక్క అని తెలియజేసారు .అలాగే నూతనంగా ఎన్నికైన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాంబాబు మరియు ప్రజా సంక్షేమం కోసం మండల కాంగ్రెస్ అధ్యక్షులుగా కన్నాయిగూడెం మండల అధ్యక్షులుగా కొనసాగి పదవి విరమణ అయినా ఎండీ, అప్సర్ పాషా గార్లకు ఏటూరు, సింగారం గ్రామ కాంగ్రెస్ నాయకులు శాలువతో సత్కరించి హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల అనుబంధ సంఘల నాయకులు యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, చైర్మన్లు, డైరెక్టర్ లు, సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ కుటుంబానికి అండగా భూక్య జంపన్న

**దుఃఖంలో ఉన్న నాయకుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం**

**ములుగు జిల్లా వెంకటాపూర్ జూలై09(మీడియా టుడే)**



కష్టసుఖాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులకు అండగా నిలవడమే నిజమైన నాయకత్వమని మరోసారి నిరూపించారు బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు.ములుగు జిల్లా,వెంకటాపురం మండలం, పాలంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు కనకం సంపత్ గారి కుమార్తె తేజశ్రీ (17) ఇటీవల స్వర్గస్తులయ్యారు ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న గారు, వారి నివాసానికి వెళ్లి మృతురాలికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తీవ్ర మనోవేదనలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, వారి కష్టసమయంలో తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. అనంతరం కుటుంబానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వామి గారు, రవీందర్ గారు, యూత్ అధ్యక్షులు ప్రశాంత్ గారు, మహమ్మద్ అఖిల్ గారు, పైడి గారు, రాజుగారు, అంజి గారు, కిషోర్ గారు, కళ్యాణ్ గారు, సందీప్ గారు, రాజు గారు, సాధిగారు, రామ్ గారు, బాబి గారు, వంశి గారు, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మంత్రి సీతక్క జన్మదిన వేడుకలు



**ములుగు జిల్లా వాజేడు మండలం జులై09(మీడియా టుడే)**

ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు ప్రసాద్ బాబు ఇంటి ఆవరణంలో జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ బాబు కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ చెన్నం ఎల్లయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ గిరిజన కుటుంబంలో పుట్టిన ఆమె ఎంతో ఎత్తుకు ఎదిగి మంత్రిగా ములుగు జిల్లాకు ఎనలేని సేవలు అందిస్తున్నారని కొనియాడారు ఆమెలాగా మహిళలు మహిళ ప్రజా ప్రతినిధులు పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు ములుగు జిల్లాకే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆమె సేవలను అందిస్తూ ప్రజల ఆశీస్సులను పొందుతున్నారని ఆయన అన్నారు ఆమె నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వాజేడు మండల మాజీ అధ్యక్షులు దాట్ల సీతారామరాజు సొసైటీ ఉపాధ్యక్షులు వత్సవాయి జగన్నాధరాజు మాజీ జెడ్పిటిసి తల్లడి పుష్పలత. మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ. వాజేడు నాగారం సర్పంచ్ బోధిబోయిన స్వరూప ఆత్మ డైరెక్టర్ గౌరారపు వెన్నెల వార్డ్ మెంబర్ జాక పార్వతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కాకర్లపూడి కళ్యాణ్ ఎస్కే కాజావాలి షబ్బీర్ , చెన్నం శ్రీను , చెన్నం సరబాబు చెన్నం మోహన్ రావు ఎట్టి లక్ష్మయ్య అనుముల సంజీవ్

# భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

**రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ - మొదటి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే.**

**డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్ సాంకేతికతతో పారదర్శక సర్వే. - 60 రోజులకు మించి భూ భారతి దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు.**

**రీ సర్వే గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి.**

**భూముల రీ సర్వే, నక్ష భూములపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రెవెన్యూ శాఖ కార్యదర్శి.**



**ములుగు జిల్లా జులై09(మీడియా టుడే)**

భూముల రీ సర్వేను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అత్యంత పారదర్శకంగా నిర్వహించి ప్రతి భూమికి స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే, నక్ష భూముల అంశాలపై రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూముల రీ సర్వేను దశలవారీగా చేపడుతోందని తెలిపారు. తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ సర్వేతో ప్రతి సర్వే నంబర్‌కు స్పష్టమైన యాజమాన్య హక్కులు నిర్ధారించడంతో పాటు ప్రతి భూమికి ప్రత్యేక భూధార్ యూనిక్ నంబర్ కేటాయించనున్నట్లు తెలిపారు. డీజీపీఎస్ (ఆ+ఆా), రోవర్స్, జీఐఎస్ (+×ా) వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రీ సర్వే చేపట్టాలని ఆదేశించారు. రీ సర్వే జరుగుతున్న ప్రతి గ్రామంలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, ఆయా గ్రామసభల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులను భాగస్వాములను చేయాలని సూచించారు. రీ సర్వేలో రెగ్యులర్ సర్వేయర్లతో పాటు లైసెన్స్‌డ్ సర్వేయర్ల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. సోమవారం నుంచి సర్వేయర్లు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బందికి బ్యాచ్‌ల వారీగా సమగ్ర శిక్షణ నిర్వహించి అనంతరం అన్ని గ్రామాల్లో రీ సర్వే కార్యక్రమాలు ప్రారంభించాలని ఆదేశించారు. జిల్లా స్థాయిలో కూడా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రీ సర్వే పూర్తయ్యే వరకు రెగ్యులర్ సర్వేయర్లలో 25 శాతం మందిని రొటేషన్ పద్ధతిలో విధుల్లో వినియోగించాలని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ల పనితీరును శాఖ సర్వేయర్లు నిరంతరం పర్యవేక్షించాలని, డిప్యూటీ తహసీల్దార్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో రీ సర్వే నాణ్యతతో నిర్వహించాలని, సర్వేలో ఉపయోగించే ఆధునిక పరికరాల వినియోగాన్ని సాంకేతికంగా పర్యవేక్షించే వ్యవస్థ అందుబాటులో ఉందని, వాటిని సమర్థవంతంగా ఉపయోగించాలని సూచించారు. రీ సర్వేలో పాల్గొనే లైసెన్స్‌డ్ సర్వేయర్లకు ప్రభుత్వం గౌరవ వేతనం అందజేస్తుందని తెలిపారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారంలో అసాధారణ జాప్యం పై ఉన్నత న్యాయస్థానం తీవ్ర వ్యాఖ్యలు చేసిన విషయాన్ని ప్రస్తావిస్తూ, సాధారణ విధులు నిర్వహించడానికి కోర్టు ఆదేశాలు అవసరమా అని హైకోర్టు ప్రశ్నించిందని తెలిపారు. ప్రస్తుతం ప్రతి అధికారి వద్ద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై హైకోర్టు వివరణ కోరుతోందని, స్పందించేందుకు నాలుగు వారాల గడువు లభించిందన్నారు. రెవెన్యూ కార్యాలయంలోనూ భూ భారతి దరఖాస్తులు 60 రోజులకు మించి పెండింగ్‌లో ఉండకూడదని, పెండింగ్ దరఖాస్తులను అత్యంత త్వరగా పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

ఆంకాలజిస్ట్,సర్జికల్ వైద్యులు చిన్నబాబు, సుంకవల్లి...

**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 09...**

ఫ్లోరోసెన్స్ గైడెడ్, రోబోటిక్ టెక్నాలజీతో క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు వచ్చాయని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ ఆంకాలజిస్ట్,సర్జికల్ వైద్యులు చిన్నబాబు సుంకవల్లి తెలిపారు. గురువారం నగరంలోని ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్జికల్, ఆంకాలజీ వైద్యులు చిన్నబాబు సుంకవల్లి మాట్లాడుతూ.. గత దశాబ్దంలో క్యాన్సర్ చికిత్సలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయి. ట్యూమర్ బయాలజీపై మెరుగైన అవగాహన పెరగడంతో,నేటి క్యాన్సర్ శస్త్రచికిత్సల లక్ష్యం కేవలం వ్యాధిని తొలగించడం మాత్రమే కాకుండా, రోగికి మంచి జీవన నాణ్యతను అందిస్తూ పూర్తి నయం చేయడం. ఈ మార్పులో అత్యంత ముఖ్యమైన సాంకేతిక ఆవిష్కరణలలో ఒకటి రోబోటిక్ శస్త్రచికిత్స, ఫ్లోరోసెన్స్ గైడెడ్ సర్జరీ. ఈ ఆధునిక టెక్నాలజీలు అత్యంత ఖచ్చితత్వం,తక్కువ టిష్యూ డ్యామేజ్, తక్కువ రక్తనష్టం మరియు వేగవంతమైన కోలుకునే అవకాశాలను అందిస్తున్నాయన్నారు .హై-డెఫినిషన్ 3డి విజన్, ట్రెమర్-ఫ్రీ ఇన్స్ట్రుమెంట్స్, మనిషి చేతి కదలికలను అనుకరించే ట్విస్టెడ్ ఇన్స్టుమెంట్ ద్వారా క్లిష్టమైన శస్త్రచికిత్సలను అత్యంత నైపుణ్యంతో నిర్వహించవచ్చు అని తెలిపారు. సాధారణంగా చెప్పాలంటే పెద్ద కోతలు లేకుండా కేవలం 8 ఎం ఎం చిన్న రంధ్రాల ద్వారా శస్త్రచికిత్స నిపుణుడు తన చేతులు శరీరం లోపల పనిచేస్తున్నట్లుగా ఆపరేషన్ చేయగలుగుతారన్నారు. దీని వలన రోగికి తక్కువ నొప్పి,చిన్న మచ్చలు,తక్కువ రక్తనష్టం కలుగుతుంది. ఇంకా స్మార్ట్ టెక్నాలజీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) కలయికతో శస్త్రచికిత్సలు మరింత ఖచ్చితంగా, సురక్షితంగా మారుతున్నాయన్నారు. క్యాన్సర్ శస్త్రచికిత్సల్లో ఫ్లోరోసెన్స్-గైడెడ్ రోబోటిక్ టెక్నాలజీ ఒక విప్లవాత్మక మార్పును తీసుకువచ్చాయని,ప్రత్యేకమైన ఫ్లోరోసెంట్ రంగులను ఉపయోగించి క్యాన్సర్ కణాలను మెరిసేలా చేయడం ద్వారా,రోబోటిక్ చేతులతో అత్యంత కచ్చితత్వంతో శస్త్రచికిత్సలు చేయడం సాధ్యమవుతుందన్నారు. దీనివల్ల ఆరోగ్యకరమైన కణజాలం దెబ్బతినకుండా కేవలం కణితిని మాత్రమే సురక్షితంగా తొలగించవచ్చని,రోబోటిక్ ఫ్లోరోసెన్స్ గైడెడ్ పద్ధతుల ద్వారా శస్త్రచికిత్స చేయడం వలన రక్తస్రావం చాలా తక్కువగా ఉంటుందన్నారు. రోగులు ఆసుపత్రిలో తక్కువ రోజులు ఉండవలసి వస్తుందని సాధారణ జీవితానికి త్వరగా కోలుకుంటారన్నారు. తక్కువ నొప్పి,తక్కువ





రక్తనష్టం,తక్కువ ఆసుపత్రి రోజులు,త్వరగా పనికి తిరిగి వెళ్లే అవకాశం,మెరుగైన జీవన నాణ్యత,తక్కువ మచ్చలు,కుటుంబ,భావోద్వేగ ఆర్థిక ఒత్తిడి తగ్గడం వంటివి రోగులకు కలిగే ప్రధాన ప్రయోజనాలు అని తెలిపారు. ఈ విధంగా రోబోటిక్, ఫ్లోరోసెన్స్ గైడెడ్ టెక్నాలజీలు క్యాన్సర్ శస్త్రచికిత్సలను కేవలం వ్యాధి నివారణకే పరిమితం చేయకుండా,రోగి జీవన నాణ్యతను కాపాడే దిశగా ముందుకు తీసుకెళ్తున్నాయన్నారు. క్యాన్సర్‌ను నయం చేయడమే కాదు, రోగి జీవితాన్ని మరింత మెరుగ్గా మార్చడం కూడా ఆధునిక శస్త్రచికిత్సల లక్ష్యం అని తెలియజేశారు. ఈ సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ పిఆర్వో మధు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలి**

**జూలై 15 తర్వాత జలాశయాల నీటి నిల్వల ఆధారంగా పంటలపై రైతులకు మార్గదర్శకాలు.**

**మహారాష్ట్ర, కర్ణాటక వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలి.**

**సూపర్ ఎల్‌నినోను పంటల వైవిధ్యీకరణకు అవకాశంగా మలుచుకోవాలి.**

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**





**ములుగు కలెక్టరేట్ జులై09(మీడియా టుడే)**

సూపర్ ఎల్‌నినో ప్రభావం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని, జూలై 15 తర్వాత జలాశయాల నీటి నిల్వల ఆధారంగా పంటలపై రైతులకు మార్గదర్శకాలు జారీ చేయాలని, మహారాష్ట్ర, కర్ణాటక వరద పరిస్థితులను నిరంతరం సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని, సూపర్ ఎల్‌నినోను పంటల వైవిధ్యీకరణకు అవకాశంగా మార్చుకోవాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. గురువారం హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర నీటి పారుదల, కమాండ్ ఏరియా అభివృద్ధి, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవసాయం, సాగునీరు, వర్షపాతం, ఎల్-నినో ప్రభావం, నివారణ చర్యలపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి ములుగు జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం లోటు వర్షపాతం నమోదయిందని తెలిపారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం,19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని పేర్కొన్నారు. కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ఇప్పటివరకు ఎగువ రాష్ట్రాల నుంచి ఎలాంటి నీటి ప్రవాహం రావడం లేదన్నారు. శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో తాగునీటికి మాత్రమే సరిపడా నీరు అందుబాటులో ఉందని,గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్, సింగూరు, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఇప్పటివరకు వరద నీరు రాలేదని, వచ్చే వారం రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం లేదని వాతావరణ శాఖ స్పష్టం చేసిందన్నారు. నిపుణుల అంచనాల ప్రకారం ఆగస్టులో మాత్రమే సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జూలైలో 25 శాతం, ఆగస్టులో 9 శాతం, సెప్టెంబరులో 42 శాతం, అక్టోబరులో 55 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు ప్రణాళికలు లేవని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి ఆదేశించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల పరిధిలో సాధ్యమైన మేరకు నీటిని తరలించి చెరువులు, కుంటలు నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, ప్యాక్స్‌ల ద్వారా రైతులకు నీటి లభ్యత, వర్షపాతం అంచనాలపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి రైతు వాస్తవ పరిస్థితులను తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం, జలాశయాల్లో నీటి కొరతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.య వసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి పంటల వైవిధ్యకరణను విస్తృతంగా ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులతో జిల్లాలోని నీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఇరిగేషన్ అధికారి అప్పలనాయుడు, వ్యవసాయ శాఖ అధికారి సురేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కోదాడలో కాంగ్రెస్ అవినీతికి అంతే లేదు!

గద్దెనెక్కింది ప్రజాపాలన కాదు... 'పద్మావతి రెడ్డి' మైనింగ్ మాఫియా!

కోదాడ నియోజకవర్గంలో కొండలను కరిగించేస్తున్నారు, చెరువులను మింగేస్తున్నారు,

కాంగ్రెస్ రాబందులు - కోదాడ చెరువులు, కాలువలపై కాంగ్రెస్ కబ్జాదారుల దాడి



కోదాడ, జూలై 09 (మీడియా టుడే)–: కోదాడ మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న చెరువులో సుమారు 20 ఎకరాలు ఆక్రమణకు గురయ్యాయి. చెరువు ఎండిపోయిన తర్వాత మట్టిని పోసి, చదును చేసి, రియల్ ఎస్టేట్ ప్లాట్లు ఏర్పాటు చేసే ప్రయత్నాలు బహిరంగంగా వెలుగులోకి వచ్చాయి.ఇది ఒక్క గ్రామం కథ కాదు. "కబ్జా కోరల్లో చెరువులు... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా ఇదే భూ దందా" అనే శీర్షికతో వచ్చిన కథనం, భూముల ధరల దాహం కోసం చెరువులను మట్టిమాఫియా, భూకబ్జాదారులు ఎలా ఆక్రమిస్తున్నారో స్పష్టంగా చూపించింది.కోదాడ పట్టణంలోని ఎర్రకుంట కాలువ వద్ద కూడా కాలువలో మట్టి పోసి సొంత స్థలంగా మార్చుకునే ప్రయత్నాలు బహిరంగంగా కనిపిస్తున్నాయి. కాలువల ఎఫ్ టి ఎల్ భూములు, శిఖం భూములు, చెరువుల బండ్లు... ఇవన్నీ ఈ ప్రభుత్వంలో మట్టిమాఫియాకు అడ్డాగా మారిపోయాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఊర్లగొండ రాయికుంట చెరువులో అక్రమ మట్టి తవ్వకాలుసూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని ఊర్లగొండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రాయికుంట చెరువులో గత కొంతకాలంగా అక్రమ మట్టి తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, ఎలాంటి అనుమతులు లేకుండా రాత్రి వేళల్లో జేసీబీలు, వందలాది ట్రాక్టర్ల సహాయంతో భారీ ఎత్తున మట్టిని తరలిస్తున్నారు.రాత్రి సమయంలో మట్టి తరలించే ట్రాక్టర్లు గ్రామ రహదారులపై అతివేగంగా ప్రయాణిస్తుండటంతో తీవ్రమైన శబ్ద కాలుష్యం ఏర్పడటమే కాకుండా, స్థానిక ప్రజలు, వాహనదారులు ప్రాణభయంతో వణికిపోతున్నారు. ఇప్పటికే గ్రామంలోని ప్రధాన రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి.ఈ అక్రమ మైనింగ్ దందా వెనక కొంతమంది స్థానిక నాయకుల ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసినా, చెరువుల ఇరిగేషన్ శాఖ పరిధిలోకి వస్తాయని చెబుతూ కాలయాపన చేస్తున్నారే తప్ప, అక్రమార్కులపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.హైవే–తొగారాయి రహదారి నిర్మాణం పేరుతో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే మైనింగ్ నిబంధనలను ఉల్లంఘిస్తూ ఈ దందా కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి.మొదట కొండను తొలిచి అక్రమంగా మట్టిని తరలించడం, అనంతరం ఏర్పడిన భారీ గోతులను బండరాళ్లతో పూడ్చి సాక్ష్యాలను మాయం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.దీనివల్ల ప్రభుత్వ ఆదాయానికి కోట్ల రూపాయల నష్టం వాటిల్లుతుండగా, అధికార యంత్రాంగం మాత్రం ప్రేక్షక పాత్ర పోషిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.సుమారు 15 ఎకరాల కొండ కనుమరుగవుతున్నా, రెవెన్యూ, మైనింగ్, పోలీసు శాఖలు స్పందించకపోవడం వెనుక అధికార పార్టీ ఒత్తిళ్లే కారణమని ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట రోడ్డుపై రూ.20 కోట్ల విలువైన చెరువు భూమికోదాడ––సూర్యాపేట ప్రధాన రహదారిపై, పెట్రోల్ బంకు పక్కన ఉన్న సుమారు 2,000 గజాల చెరువు భూమి విలువ దాదాపు రూ.20 కోట్లు.ఈ ప్రభుత్వ చెరువు భూమి నేడు బహిరంగంగా ఆక్రమణకు గురవుతోంది.నీటిపారుదల శాఖ అధికారులు గానీ, మున్సిపల్ అధికారులు గానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.భూకబ్జాదారుల పక్షాన నిలుస్తున్న వ్యవస్థ, అధికార పార్టీ నేతల ఆదేశాలకు బంధీగా మారిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతోంది. యాదవ్ నగర్‌లో మున్సిపల్ స్థలం కబ్జాకోదాడ మున్సిపాలిటీ 32వ వార్డు యాదవ్ నగర్‌లో మున్సిపల్ స్థలంలో ఒక్క రాత్రిలో భారీ దబ్బా కొట్టు వెలిసింది.ఆ స్థలం ప్రభుత్వానికి చెందినదేనని స్థానికులు చెబుతున్నారు.ఆ వార్డుకు చెందిన ఓ నాయకుడి ప్రమేయంతోనే ఈ నిర్మాణం జరిగిందని ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.మున్సిపల్ కార్యాలయంలో రికార్డులు ఉండగా...కమిషనర్ ఉన్నారు...కార్పొరేటర్ ఉన్నారు.....అయితే ఒక్క రాత్రిలో ఈ నిర్మాణం ఎలా జరిగింది?అధికార పార్టీ అండ లేకుండా ఇది సాధ్యమేనా?ఇది ఒక్క సంఘటన కాదు.కోదాడ ప్రధాన రహదారి వెంట కూడా మున్సిపల్ స్థలాలపై వాణిజ్య నిర్మాణాలు వెలుస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి.ప్రభుత్వ భూమి అయినా, మున్సిపల్ భూమి అయినా... అధికారం ఉన్నవారే పాగా వేస్తున్న పరిస్థితి ఏర్పడిందని ప్రజలు అంటున్నారు.చెరువులను కాపాడాల్సిన వారే చూస్తూ ఊరుకుంటున్నారాచెరువులను పరిరక్షించాల్సిన వ్యవస్థ మౌనంగా ఉండగా...అక్రమార్కులు చెరువుపై మట్టి పోసి వెంచర్లు వేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా భూ ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రభుత్వ భూములు మాయమవుతున్నాయి చెరువులు కబ్జాకు గురవుతున్నాయి.హెలిప్యాడ్ భూమికి సంబంధించిన ఫైల్ కూడా మాయమైందనే ఆరోపణలు ఉన్నాయి.అయినా అధికారులకు వినిపించడం లేదా?కనిపించడం లేదా? కొండను మాయం చేసినా... అధికారులకు మాత్రం కనిపించడం లేదావచ్చిని చెట్లు, పొదలతో కళకళలాడాల్సిన కొండను అడ్డగోలుగా తవ్వేసి బోడిగుట్టగా మార్చేశారు.అయినా అధికారులకు మాత్రం ఇంకా అక్కడ కొండే కనిపిస్తున్నట్టుంది.బహుశా... "మామూళ్ల" మైకంలో కళ్లకు కనిపించడం మానేసిందేమో.రహదారి పనుల ముసుగులో ప్రభుత్వానికి రావాల్సిన రాయల్టీ, సీనరేజ్ చలాన్లను తప్పుడు పత్రాలతో తప్పించుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నప్పటికీ...మైనింగ్ మాఫియా సహజ వనరులను బహిరంగంగా కొల్లగొడుతున్నా స్పందన కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. భూకబ్జాలను ప్రశ్నిస్తే బెదిరింపులాకొన్ని రోజులుగా నేను ప్రభుత్వ భూముల ఆక్రమణలను ప్రశ్నిస్తున్నానని, భూకబ్జాలను బయటపెడుతున్నానని కొందరు నాపై అవాకులు, చవాకులు పేలుతున్నారు.నేను కూడా స్పష్టంగా చెబుతున్నాను...భూకబ్జాలపై, అవినీతిపై నేను మాట్లాడితే నా మాటలను తట్టుకోలేని వారు నన్ను లక్ష్యంగా చేసుకోవచ్చు.కానీ కోదాడ ప్రజల ఆస్తులను లక్ష్యంగా చేసుకోవడాన్ని మాత్రం నేను ఎట్టి పరిస్థితుల్లో సహించను.నా ప్రాణం పోయినా సరే వెనక్కి తగ్గను. . బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి... కాంగ్రెస్ పాలనలో ఆరోపణలుబీఆర్ఎస్ పాలనలో కోదాడ నియోజకవర్గ అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయల విలువైన పనులు జరిగాయని రికార్డులు చెబుతున్నాయి.మంచినీటి సరఫరా...మురుగునీటి వ్యవస్థ...రోడ్లు...ఇతర మౌలిక సదుపాయాలతో కోదాడ అభివృద్ధి చెందింది.కానీ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజల ముందుకు వస్తున్న అంశాలు మాత్రం భిన్నమైన చిత్రాన్ని చూపిస్తున్నాయి.ప్రజలు, పత్రికలు, వివిధ వేదికలపై వినిపిస్తున్న ప్రధాన ఆరోపణ ఒక్కటే...కోదాడ ఎమ్మెల్యే అండతో మట్టిమాఫియా, భూకబ్జాదారులకు కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ వదిలేస్తున్నారనే తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది."ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతికోదాడలో మీ పాలనలోనిదైన అభివృద్ధి: చెరువుల ఆక్రమణలు మట్టి మాఫియా భూకబ్జాలు(ప్రభుత్వ భూముల మాయంఅధికార వ్యవస్థ నిర్వీర్యంపోలీసు రాజ్యంరలిత బిల్లలపై అన్యాయాలు,మీ తీరు మారకపోతే...ప్రజాక్షేత్రంలో మీకుకోదాడ ప్రజలే బుద్ధి చెబుతారు!

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

జన్మదినాన్ని పురస్కరించుకొని మొక్కను నాటిన

రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క




ములుగు మున్సిపాలిటీ జూలై09(మీడియా టుడే) మంత్రి దనసరి అనసూయ సీతక్క తన జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ములుగు మున్సిపాలిటీ పరిధిలో మొక్కను నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి శుభకార్యాన్ని ఒక మొక్క నాటడంతో ప్రారంభించే అలవాటు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.నేటి అవసరాలకే కాకుండా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని అన్నారు.జన్మదినాలు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటడం ద్వారా సమాజానికి స్ఫూర్తినివ్వాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, మున్సిపాలిటీ చైర్పర్సన్ చింతనిప్పుల చంద్రకళ, మహిళలు, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి సీతక్కకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



ములుగు జిల్లా జూలై09(మీడియా టుడే) రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జన్మదినం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎం.సంపత్ రావు ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గురువారం ములుగు మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి, పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ అధికారులు కె. కొమురయ్య, శిరీష, రఫిక్, రాజు, వై. యశ్వంత్, డి. రాజు, సందీప్, గోపాల్ రావు, ధర్మనాయక్, సిద్దార్థ్ రెడ్డి, లాల్ నాయక్ తదితర నాయకులతో పాటు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ములుగు గురుకుల బాలికల కళాశాలలో పీఈటీ పోస్టుల భర్తీ

జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి. రామ్మోహన్

ములుగు జిల్లా జూలై09(మీడియా టుడే) ములుగు జిల్లా వెంకటాపూర్‌లోని తెలంగాణ మైనారిటీస్ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పీఈటీ (ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ ) పోస్టును అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నట్లు జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి బి. రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. 'అమ్మ సోషల్ సర్వీసెస్ ఏజెన్సీ' ద్వారా అర్హులైన నిరుద్యోగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.అర్హతలు మరియు నిబంధనలు:విద్యార్హతఅభ్యర్థులు బిపిఈడి లేదా ఎం .పి ఈ డి పూర్తి చేసి ఉండాలి.అనుభవం: సంబంధిత రంగంలో కనీసం 3 సంవత్సరాల పని అనుభవం తప్పనిసరి.దరఖాస్తు విధానంఅర్హత కలిగిన అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు విద్యార్హతలకు సంబంధించిన అన్ని జిరాక్స్ నకళ్లను సమర్పించాల్సి ఉంటుంది.ములుగు బస్టాండ్ సమీపంలో ఉన్న 'అమ్మ ఏజెన్సీ' కార్యాలయంలో నేరుగా దరఖాస్తులు అందజేయాలి.ముఖ్యమైన తేదీలు ఉ సమయం:దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం: 10-07-2026చివరి తేదీ: 13-07-2026సమయం: ఉదయం 11:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు మాత్రమే.మరిన్ని వివరాల మరియు సందేహాల కోసం అమ్మ ఏజెన్సీ ప్రతినిధులను 9550065474, 8688627772 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి రామ్మోహన్ స్పష్టం చేశారు.

## క్షత్రియ సమాజ్ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం

-ప్రమాణ స్వీకారం చేయించిన అధ్యక్ష, కార్యదర్శులు



మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 9 : ఆర్మూర్ పట్టణంలోని క్షత్రియ సమాజ్ నూతన కార్యవర్గ సభ్యులతో అధ్యక్ష, కార్యదర్శులు గటడి ఆనంద్, డికె. రాజేష్ లు ప్రమాణస్వీకారం చేయించారు. ఆర్మూర్ పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో గురువారం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ క్షత్రియ సమాజ్ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేద్దామని చెప్పారు. ఓటర్లు తమను ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విషయాన్ని సమిష్టిగా నిర్ణయం తీసుకొని చర్చించి అమలు చేస్తామన్నారు. కోశాధికారిగా వైద్య సంజయ్, నూతన కార్యవర్గ సభ్యులుగా దమాంకర్ రవీందర్, బాదం రాజేందర్, సాత్ పుతే శ్రీనివాస్, బారడ్ గణేష్, బోదడే గంగా కిషన్, పండిత్ ప్రేమ్, కర్ణన్ దినేష్, డీకే శ్రీనివాస్, జివి. అరవింద్, కర్తన్ ధర్మేందర్, బొచ్కర్ డిటివి కృష్ణ, గుజరాతి రామ్ అర్జున్ అశోక్, మాణిక్ ప్రవీణ్, డీకే. శ్రీహరి, బచ్చేవాల్ రాజు, గటడి అరుణ్, పోహార్ క్రాంతి, బాదం వినోద్, సగిరి వినోద్, నవీన్, బచ్చే వాల్ రెడ్డి ప్రవీణ్, లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ సమాజ్ మాజీ అధ్యక్ష కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, యువజన సమాజ్ మాజీ అధ్యక్షుడు సాత్ పుతే సంతోష్, బొచ్కర్ దత్తాద్రి, బారడ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి నుంచి నిర్మల్‌లో ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ

నిర్మల్ జూలై 09 మీడియా టుడే జిల్లా ప్రతినిధి: నిర్మల్ పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రత్యేక పోలీసు బృందాన్ని ఏర్పాటు చేశారు.



ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించడం, రహదారులపై రద్దీని తగ్గించడం ఈ బృందం ప్రధాన లక్ష్యంగా పనిచేయనుంది.డీఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పనిచేసే ఈ ప్రత్యేక బృందం పట్టణంలోని ప్రధాన కూడళ్లు, అధిక రద్దీ ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ నిర్వహించనుంది. ముఖ్యంగా నిర్మల్ బస్టాండ్, ఆర్టీసీస్టాండ్, అంబేద్కర్ చౌక్, మయూరి హోటల్ జంక్షన్, కిసాన్ షాపింగ్ మాల్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను సజావుగా సాగేలా చర్యలు చేపట్టనున్నారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే అక్రమ పార్కింగ్, రహదారుల ఆక్రమణలు, రోడ్లపై వ్యాపారం నిర్వహించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు. చిరు వ్యాపారులతో చర్చించి రహదారులను ఆక్రమించకుండా చూడటంతో పాటు వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలిపేలా అవగాహన కల్పించి అవసరమైతే చర్యలు తీసుకోనున్నారు.ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ కార్యక్రమం శుక్రవారం నుంచి అమల్లోకి రానుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజలందరూ ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, వాహనాలను నిర్దేశిత పార్కింగ్ ప్రదేశాల్లోనే నిలపాలని, రహదారులను ఆక్రమించకుండా పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ట్రాఫిక్ సమస్యలను సమర్థవంతంగా నియంత్రించి నిర్మల్ పట్టణంలో సురక్షితమైన, క్రమబద్ధమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయగలమని ఆమె పేర్కొన్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై సిబిఐకి ఇవ్వడానికి జాప్యం ఏలా

కవిత చేసిన ఆరోపణలపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరిన ఎంపీ అర్వింద్ ధర్మపురి




నిజామాబాదు జూలై 09 (మీడియా టుడే ప్రతినిధి): కవిత చేసిన ఆరోపణలపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశించాలి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఎంపీ అర్వింద్ ధర్మపురి కోరారు. స్వయంగా కెసిఆర్ కుటుంబ సభ్యురాలు,ఇంటి మనిషి కవిత బి ఆర్ ఎస్ పార్టీ ,కేటీఆర్ ,హరీష్ రావుల మీద చేసిన అవినీతి,క్విడ్ ప్రో కో ఆరోపణల మీద సిబిఐ చేత వెంటనే విచారణ జరిపించాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్ ధర్మపురి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ పార్టీ నిధులు, క్విడ్ ప్రో కో లావాదేవీలు, ప్రదీప్ కన్‌స్ట్రక్షన్స్‌తో జరిగినట్లు ఆరోపించిన ఒప్పందాలు, ఫీనిక్స్ సంస్థకు రాజకీయ అండ, గత ప్రభుత్వం మరియు ప్రస్తుత ప్రభుత్వం ఆంధ్రా కాంట్రాక్టర్లకు భూముల కేటాయింపులపై కల్వకుంట్ల కవిత చేసిన ఆరోపణలు అత్యంత తీవ్రమైనవని ఎంపీ అర్వింద్ పేర్కొన్నారు.ఈ ఆరోపణలు ప్రజా ప్రయోజనాలకు సంబంధించినవని, వీటిపై ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా స్వతంత్ర సీబీఐ దర్యాప్తు జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి మీద దర్యాప్తును సిబిఐ కి అప్పగించడంలో జరిగిన జాప్యం,ఈ-కార్ రేసులో అవినీతికి పాల్పడ్డట్టు ఆధారాలున్నా విచారణ చేపట్టకుండా కేటీఆర్ ని రక్షించడం ,ఫోన్ టాపింగ్ కుంభకోణం బాధ్యులపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంవల్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్తశుద్ధిని ప్రజలు ఇప్పటికే శంకిస్తున్నారని,కాంగ్రెస్– బీఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని ప్రజలు భావిస్తున్నారని అర్వింద్ పేర్కొన్నారు.ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలంటే ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారాన్ని సీబీఐకి అప్పగించాలని, పూర్తి పారదర్శకతతో నిజానిజాలను వెలుగులోకి తీసుకువచ్చి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ అర్వింద్ ధర్మపురి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు.

## అరూర్, టేకుల సోమారం గ్రామలలో న్యాయ విజ్ఞాన సదస్సు

మీడియా టుడే వలిగొండ : 09

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూర్, టేకుల సోమారం గ్రామాలలో గురువారం రోజు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు ఏ. జయరాజు ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత సూచనల మేరకు వలిగొండ మండలం టేకుల సోమారం, ఆరూరు గ్రామాలలో గ్రామ పంచాయతీ ఆవరణలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన సదస్సులో చీఫ్ డిప్యూటీ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ కట్ట భూపాల్ రెడ్డి, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ నారగోని రాజశేఖర్





పాల్గొన్నారు. టేకుల సోమారం గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన సదస్సులో గ్రామ సర్పంచ్ పనుమటి మమతారెడ్డి, అరూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు అధ్యక్షతన ప్రజలకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. వయోవృద్ధుల సంక్షేమ చట్టం, మ బాల్య వివాహాల నిర్మూలన చట్టం, మాదకద్రవ్యాలు నిరోధక చట్టం, జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో అందజేస్తున్న వివిధ న్యాయ సేవల పథకాల గురించి వివరించడం జరిగినది. నల్సా ఆధ్వర్యంలో అందజేస్తున్న ఉచిత న్యాయ సేవలు గురించి 15100 టోల్ ఫ్రీ నెంబర్ గురించి తెలియజేశారు. రాజ్యాంగం అందించిన ప్రాథమిక హక్కులతో పాటు ప్రాథమిక విధులు ఉంటాయని ప్రతి పౌరుడు బాధ్యతగా తమ విధులను పాటించాలని సూచించారు. అవగాహన కరపత్రాలను ఆవిష్కరించి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటీర్లు కురిమేటి యాదయ్య, కానుగంటి శ్రీశైలం, వివిధ గ్రామ పంచాయతీల ఉప సర్పంచ్ లు పాలకవర్గ సభ్యులు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలసదనంలోని చిన్నారులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న మంత్రి సీతక్క

**చిన్నారులకు పాఠశాల బ్యాగులు, పుస్తకాల పంపిణీ.**



**ములుగు జిల్లా జులై09( మీడియా టుడే)**
రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క జన్మదిన వేడుకలను ములుగు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలసదనంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క బాలసదనంలోని చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.చిన్నారులు మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయగా,అనంతరం మంత్రి సీతక్క తన జన్మదినాన్ని పురస్కరించుకుని బాలసదనంలోని చిన్నారులకు పాఠశాల బ్యాగులు, పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి ఈ.పీ. ప్రేమలత,మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

# జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన కలెక్టర్



**నిజామాబాదు జులై 09 (మీడియా టుడే ప్రతినిధి):** జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను గురువారం కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ వి.భుజంగరావు తో కలిసి సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్రస్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీల్లను పరిశీలించారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఏ.ఓ బాలరాజు, ఎన్నికల విభాగం సిబ్బంది సాత్విక్, విజయేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి**

**జన జాగరణ పోస్టర్ ఆవిష్కరణ**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**
మెదక్ జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21న జరిగేటువంటి ర్యాలీ మరియు ఆగస్టు 23 తారీఖున హైదరాబాద్ జరిగేటువంటి చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని గురువారం నాడు మెదక్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చంద్రం రాష్ట్ర కార్యదర్శిలు ఎల్లం , సుభాష్ లతో పాటు అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజగోపాల్ గౌడ్ , ప్రనీద్ కుమార్ , సతీశ్ రావు, ఎల్.మల్లారెడ్డి , పద్మారావు, నర్సింగ రావు, సుంకరి కృష్ణ , నరేష్ మరియు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభం



**మహబూబ్నగర్ మీడియా టుడే ప్రతినిధి:**
జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో 3 యంగ్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ నడపబడుచున్నా యోని, కేజీబీవీ మహబూబ్నగర్ అర్బన్ యందు ఐఐటి/జెఈఈ శిక్షణ ప్రారంభం అయిందని డిఇఓ విజయ్ కుమారి తెలిపారు . అలాగేమహబూబ్నగర్ రూరల యందు నీట్ శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. మరియుకేజీబీవీ బూత్పూర్ యందు క్లాట్ లా సెట్ కొరకు శిక్షణ ఇవ్వబడుతున్నది అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ లలో నమోదు అయిన ఆరవ తరగతి విద్యార్థులకు ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా యంగ్ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కేజీబీవీ లలో శిక్షణ ఇచ్చుటకు గాను ప్రవేశ పరీక్ష తేదీ 12. 7.2026 నాడు కేజీబీవీ భూత్పూర్ కేజీబీవీ మహబూబ్నగర్ అర్బన్ మహబూబ్నగర్ రూరల్ యందు నిర్వహించబడును. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలలో ఆరవ తరగతిలో నమోదైన విద్యార్థులు ప్రవేశ పరీక్షకు అప్లై చేసిన వారు పైన తెలిపిన కేజీబీవీ లలో హాల్ టికెట్లు తీసుకొనగలరని మరియు పరీక్షా సమయం కంటే ముందు హాల్ టికెట్లో కేటాయించబడిన సెంటర్ యందు కేజీబీవీలో రిపోర్ట్ చేయగలరని, ఐ. విజయకుమారి,జిల్లా విద్యాశాఖ అధికారి మహబూబ్నగర్ ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

# క్షత్రియ సమాజ్ అధ్యక్ష కార్యదర్శులకు సన్మానం

**-సన్మానించిన అయ్యప్ప పౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్**



**మీడియా టుడే ప్రతినిధి నిజామాబాద్ జిల్లా జూలై 9 :**
ఆర్మూర్ పట్టణంలో క్షత్రియ సమాజ్ లో ఇటీవల నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు గటడి ఆనంద్, డీకే రాజేష్ లకు మున్సిపల్ మాజీ చైర్మన్, అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ శాలువలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని లక్ష్మీనారాయణ మందిరంలో గురువారం ఘనంగా సన్మానించారు. నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులను అయ్యప్ప శ్రీనివాస్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ చేపూర్ గణేష్, సభ్యులు షేర్ ఒడ్డెన్న, చేపూర్ ధనుంజయ్, అలిశెట్టి నరేష్, వజ్ర వడ్డెన్న, గంగా సింగ్, సన్నీ, క్షత్రియ సమాజ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి తెలంగాణ కు దమ్మున్న నాయకుడు

**అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే**

**మాజీ మేయర్, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు ధర్మపురి సంజయ్**



**నిజామాబాద్ ( మీడియా టుడే ) జూలై 09..**
తెలంగాణ కు రేవంత్ రెడ్డి దమ్మున్న నాయకుడు అని, ఇటు సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలు, అటు బి ఆర్ ఎస్ చేసిన అప్పులు తీరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని మాజీ మేయర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్నూరు కాపు జిల్లా అధ్యక్షులు ధర్మపురి సంజయ్ అన్నారు.గురువారం ప్రగతి నగర్ మున్నూరు కాపు సంఘం లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ధర్మపురి సంజయ్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి నెరవేరుస్తూ, అభివృద్ధి కోసం ప్రణాళికలు రచిస్తుందన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్లనే అభివృద్ధి కొంత ఆలస్యం అవుతుందని గుర్తు చేశారు.రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి అభివృద్ధి చేయడం లేదని కాంగ్రెస్ విమర్శించడం సబబు కాదన్నారు.ఎప్పటికైనా సబ్బండ వర్గాలకు కాంగ్రెస్ తోనే న్యాయం జరుగుతుందన్నారు.గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి తెలంగాణ కుదౌర్భాగ్యపు పరిస్తితి వచ్చేలా చేశారన్నారు. అప్పులకుప్పగా మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేయడం లేదని మాట్లాడడం హాస్యస్పదంగా ఉందన్నారు.ఈ రాష్ట్రం ఇలా ఉండడానికి కారణం బి ఆర్ ఎస్ కాదా అని ప్రశ్నించారు. సోనియాగాంధీ చొరవ వల్లనే తెలంగాణ వచ్చిందనీ,. ఇచ్చిన మాట ప్రకారం బిల్లు పెట్టించి ఆమోదించేలా చేశారన్నారు.దేశం కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ, దేశానికి రాష్ట్రానికి స్వతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.రాష్ట్రాన్ని జిల్లాను ఇంకా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని,రేవంత్ రెడ్డి హయాంలోనే అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఆయనను మించిన నాయకుడు లేడన్నారు. ముఖ్యమంత్రి తెలంగాణను అభివృద్ధి చేయడం కోసం సెలవు తీసుకోకుండా అహర్నిశలు ఎ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి చేసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పై ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు కావస్తుందని,అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు.ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తున్నారని, కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించారన్నారు. కష్టపడి పని చేసిన వారికి పదవులు వస్తాయని,ఇలాంటి పదవులు లేకున్నా తాను ప్రజల కోసం పనిచేస్తున్నానన్నారు.

# సర్ కార్యక్రమంపై ప్రతి కార్యకర్త అవగాహనకలిగిఉండాలి

**భారతీయజనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధినంబూరి రామలింగేశ్వర రావు**




**నేలకొండపల్లి జూలై 10 మీడియా టుడే ప్రతినిధి**
నేలకొండపల్లి మండలంలో గురువారంబీజేపీ సీనియర్ నాయకుడుబావనాసి దుర్గారావు ఇంట్లో సార్ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ నకిరికంటి వీరభద్రం అధ్యక్షతన మండల నాయకులు,శక్తికేంద్ర ఇంచార్జ్ లకు పాలేరునియోజకవర్గ సార్ కార్యశాల జరిగింది,ఈ కార్యశాల ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నంబూరి రామలింగేశ్వరరావుపాల్గొన్నారు. ఈ సందర్భంగా నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ సార్ పై బూత్ స్థాయిలో ప్రతి బీజేపీ కార్యకర్త అవగాహనా ఉండేటట్లు ప్రతి నాయకుడు బాధ్యత తీసుకోవాలనిచెప్పారు, ప్రతిపక్షాలు.కెంద్ర ప్రభుత్వం ఓట్లు తొలిగిస్తుందని చేస్తున్న విష ప్రచారాలుతిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు,వాస్తవానికి సార్ అనేది ప్రతీ12సంవత్సరాల ఒకసారిఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో నడిచే ప్రక్రియ అని, ఆయన గుర్తు చేశారు.గతంలో 2002 లో సార్.ప్రక్రియ జరిగిందనిదానితర్వాత నడుస్తున్న ఓటు ప్రక్షాళన జరుగుతుందని ఈ నెల24వ వరకు సార్ ప్రక్రియ నడుస్తుందని ఆయన చెప్పారు,బూత్ స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్ లు అధికారులతో సమన్వయము చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సార్ జిల్లా కన్వీనర్ శ్యామ్ రాథోడ్.జిల్లా కోశాధికారి కొన్నతం లక్ష్మీనారాయణ.నేలకొండపల్లి మండల అధ్యక్షుడుసుధాకర్ రూరల్ మండల అధ్యక్షుడు జాటోత్ మధు. పాలేర్ టోలి అసెంబ్లీకన్వీనర్ ఉపేందర్ రెడ్డి.రాష్ట్ర నాయకుడుగడ్డం వెంకటేశ్వర్లు.సార్ మండల కన్వీనర్లు మల్లెబోయిన గోవిందరావు,నల్లమాస శ్రీనివాస్ లంకపల్లి సాగర్,శంకర్. నల్లగట్టు శ్రీనివాస్,మహేందర్, నరేష్,ఉపేందర్, హీరాలాల్ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బాజా రామకృష్ణ, ఉపాధ్యక్షుడు పురాణం దివాకర్, కొండా హర్షవర్ధన్,మండల నాయకులు సయ్యద్ మోహినుద్దీన్,పుట్టా సత్యనారాయణ,గెల్లాచక్రపాణి, కందరబోయినగోపి,జెల్లా సురేష్, పోతనబోయిన శేషగిరి, లింగనబోయిన వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్ట భద్రత

**1500 మంది పోలీసులతో భారీ బందోబస్తు - పోలీసులు విధుల్లో అప్రమత్తంగా ఉండాలి**

**భద్రతా విధులపై దిశానిర్దేశం చేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఖమ్మం జిల్లా, చింతకాని మండలం, జగన్నాధపురంలో ఏర్పాటు చేసిన రైతు ఆశీర్వాద సభకు విచ్చేయనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులు, సిబ్బందితో సమావేశమైన పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రతా ఏర్పాట్లు, విధుల నిర్వహణ, సమన్వయంపై సమగ్ర దిశానిర్దేశం చేశారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి సభ వేదిక సమీపంలో ప్రత్యేక బ్రీఫింగ్ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. సభా ప్రాంగణం మొదలు, హెలిప్యాడ్, వాహన పార్కింగ్ ప్రాంతాలు ఇతర కీలక ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పోలీస్ అధికారులతో సమీక్షించారు.ముఖ్యమంత్రి పర్యటన భద్రతా ఏర్పాట్లలో భాగంగా సుమారు 1500 మంది పోలీసు అధికారులు, సిబ్బందిని బందోబస్త్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేటాయించిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పర్యటనను విజయవంతం చేయాలని, విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా విధులు నిర్వర్తించాలని సీపీ సూచించారు. పోలీసు అధికారులకు విధి నిర్వహణలో పాటించాల్సిన భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం, వీఐపీ భద్రత తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, ఏసీపీ లు సారంగపాణి, తిరుపతి రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు. బందోబస్త్ ఫోర్స్ :అడిషనల్ డి సి పి.ఎస్ – 04ఎ సి పి.ఎస్ – 12సి ఐ.ఎస్/ఆర్ ఐ.ఎస్ – 58ఎస్ ఐ.ఎస్ /ఆర్ ఎస్ ఐ.ఎస్ –151ఎ ఎస్.ఐ /హెచ్ సి.ఎస్/పి సి.ఎస్ / హెచ్ జి.ఎస్ 1300

# పాత నేరస్థులపై "నిఘా"

**నిజామాబాద్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం**

**పోలీస్ కమిషనర్ సాయి చైతన్య - రాబోయే పండుగల నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు**

**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి**

**చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ**

**అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు**

**నిజామాబాదు జులై09 (మీడియా టుడే ప్రతినిధి):**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్ డివిజన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసుల పురోగతి పై నిజామాబాదు పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సమగ్ర సమీక్ష సమావేశం పోలీస్ కార్యాలయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించగా నిజామాబాద్ డివిజన్ ఏ.సీ.పీ , సర్కిల్ ఇన్స్పెక్టర్లు , ఎస్.హెచ్. ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూసమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు రాబోయే పండుగల నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , వాహనాల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు సమయంలో సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు.నిజామాబాద్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ , గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు , పాత నేరస్తులు , బెయిల్పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు.మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ , ఈగల్ టీమ్స్ , చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు , జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని , ఆన్లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు , రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.డ్రగ్స్ , గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై "పీడీ యాక్ట్ "వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు. అలాగే పేకాట , గుట్కా , ఇసుక మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత , సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు.చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు.ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని , రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమం నిజామాబాద్ అడిషనల్ డీ.సీ.పీ ( అడ్మిన్ ) ఎన్. శుభం ప్రకాష్ , నిజామాబాద్ ఏ.సి.పి ప్రకాష్ యాదవ్ , సి.సి.ఆర్.బి ఎ.సి.పి గురునాయుడు , సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ ఆర్.అంజయ్య,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, సీ.ఐ లు , ఎస్హెచ్ఓలు , ఎస్సై ,ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మీడియా టుడే
శుక్రవారం, జూలై 10, 2026

# అట్టహాసంగా పాలమూరు లయన్స్ క్లబ్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం

మహబూబ్నగర్ మీడియా టుడే



ప్రతినిధి:పాలమూరు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అట్ట హాసంగా జరిగింది. గురువారం మహబూబ్ నగర్ లోని ఏనుగొండ వద్ద ఉన్న లయన్ భవన్ లో 2026-27 సంవత్సరానికి సంబంధించి పాలమూరు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ వేడుకకు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు లయన్ డాక్టర్ కె. మహేందర్ కుమార్ రెడ్డి, లయన్ అంబటి నటరాజ్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ శశికాంత్,రీజియన్ చైర్మన్ లయన్ మోహన్ గౌడ్, జోన్ చైర్మన్ సుదర్శన్ యాదవ్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. పాలమూరు లయన్స్ క్లబ్ నూతన అధ్యక్షులు లయన్ సి. బాబుల్ రెడ్డి, కార్యదర్శి లయన్ ప్రవీణ్ కుమార్, కోశాధికారి యతిరాజ చారి, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ ప్రహ్లాద్ రెడ్డి, పి ఆర్ ఓ లయన్ అశ్విని చంద్ర శేఖర్ లతో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కె. మహేందర్ కుమార్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలను మరింతగా విస్తరించాలని పిలుపు నిచ్చారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గశీ రెట్టింపు ఉత్సాహంతో పని చేసి లయన్స్ క్లబ్ ప్రతిష్టను మరింతగా పెంచాలని కోరారు. కాగ డాక్టర్స్ డే వేడుకలను పురస్కరించుకొనిఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ మహేందర్ రెడ్డి ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్, డాక్టర్ శశి కాంత్, వైద్యులు డాక్టర్ జి.ఉదయ్, డాక్టర్ మౌనిక, డాక్టర్ రఘు సుప్రీత్ రెడ్డి, డాక్టర్ ఎ. జి. శంకర్, డాక్టర్ ఎన్. శ్రీకర్ లను ఘనశీ గా సన్మానించి జ్ఞాపికలను బహుకరించారు. అనంతరం నూతనంగా బాధ్యత లు స్వీక రించిన కార్యవర్గాన్ని పలువురు ప్రముఖులు సన్మానించి అభినందనలు తెలిపారు.

# కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆయురారోగ్యాలు బాగుండాలని అర్చన


ఇల్లంతకుంట మండల రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 09



గురువారం రోజున భారతీయ జనతా పార్టీ ఇల్లంతకుంట మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్ ఆధ్వర్యంలో రామోజీపేట గ్రామంలో శ్రీ సీతారాముల దేవస్థానంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ది ఈనెల11న .జన్మదిన సందర్భంగా ముందస్తు అర్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కరికె నవీన్ కుమార్ మాట్లాడుతూ బండి సంజయ్ అన్న ఆయురారోగ్యాలతో నిండు నూరేళు చల్లగా ఉండాలని మరియు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేయాలని దేవున్ని ప్రార్థించడం జరిగిందని అన్నారు. కర సేవకుడు, హిందుత్వ యోధుడు బండి సంజయ్ దేశ సేవలో ఇలాగే ముందుకెళ్లాలని వారి పుట్టినరోజు సందర్భంగా 11వ తేదీన ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉంటాయని ప్రజలందరూ ఈ పూజ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో బీజేపీ మండల కార్యవర్గ సభ్యులు పయ్యావుల బాలయ్య, మండల కార్యవర్గ సభ్యులు, పలుమారి రవి, సీనియర్ మండల నాయకులు దండవెని రజనీకాంత్, బూత్ అధ్యక్షులు అరుణ్, భూత్ అధ్యక్షులు శ్రీశైలం, సేరు శ్రీనివాస్,చెప్పరి వంశీ,కరికె బాబు,రేగుల ప్రశాంత్,ఎగుర్ల శ్రీనివాస్,చిక్కుడు శ్రీనివాస్, మహిళా నాయకురాలు బెజ్జంకి అశ్రుత,బర్ల శ్రీనివాస్ కంకటి శ్రీకాంత్ చింతమడక ఈశ్వర్, మరుపక దీక్షిత్,పలుమారి సాయి దుర్గ, తోపాటు తదితరులు పాల్గొన్నారు

# వలిగొండ మండలంలోని ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల భర్తీకి నోటిఫికేషన్ మండల తహసీల్దార్ జి. దశరథ


మీడియా టుడే వలిగొండ జూలై : 09



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని 5 గ్రామాలలో ఖాళీగా ఉన్న రేషన్ దుకాణం నిర్వహణ కొరకు రేషన్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల అయినట్లు వలిగొండ మండల తహసిల్దార్ జి. దశరథ ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. రేషన్ డీలర్లు దరఖాస్తు ఆహ్వానం 13 జులై నుండి 27 జూలై 2026 సాయంత్రం 5:00 గంటల వరకు దరఖాస్తులు అందజేయాలి. దరఖాస్తుదారులు దరఖాస్తులు ఆర్డిఓ ఆఫీస్ చౌటుప్పల్ నందు అందచేయవలెను. వలిగొండ మండల పరిధిలోని ఐదు గ్రామాలకు చెందిన రేషన్ డీలర్లకు ఖాళీల వివరాలు నర్సాపురం గ్రామ రేషన్ షాపు డీలర్ గా బిసిబి మహిళ, చిత్తాపురం గ్రామ రేషన్ షాపు డీలర్ గా ఓసి జనరల్ మహిళ, కేర్చిపల్లి గ్రామ రేషన్ డీలర్ గా బిసి.బి మహిళ, వెల్వర్తి గ్రామ రేషన్ డీలర్ -1 గా ఓసి జనరల్, నర్సాయిగూడెం (మధిరె) అరూర్ గ్రామ రేషన్ డీలర్ గా బిసి -బి జనరల్, దుపెల్లి గ్రామ రేషన్ డీలర్ గా బీసీ.బి జనరల్ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవలసిందిగా మండల తహసిల్దార్ గ్రామలలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సదా అవకాశాన్ని వినియోగించవలసిందిగా తెలిపారు. రేషన్ డీలర్లకు కావలసిన అర్హతలు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి, గ్రామానికి చెందిన నివాసి ఉండాలి, 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వయస్సు కలిగిన వారు మాత్రమే అర్హులు. అర్హత కలిగి ఉన్నా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించబడునని మండల తహసిల్దార్ జి. దశరథ తెలిపారు.

# హంపోలి గ్రామంలో గృహ ప్రవేశ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే.

కుభీర్, జూలై 09



కుభీర్ మండలం హంపోలి గ్రామంలో కదం సాయినాథ్ పటేల్ నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముధోల్ శాసనసభ్యులు శ్రీ పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా గృహ యజమానులు కదం సాయినాథ్ పటేల్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే అభినందించి, నూతన గృహంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం నిండుగా వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ప్రేమాభిమానాల మధ్య ఆయన కుటుంబ సభ్యులతో కలిసి గృహాన్ని సందర్శించి, ఆత్మీయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# అరుణోదయ నాగన్న మాట పాటల నివాళి సభ

## జయప్రదం కై కళాకారులచే పోస్టర్ ఆవిష్కరణ


ఖమ్మం జులై 9(మీడియో టుడే)



ఖమ్మం నగరం: విప్లవ సాంస్కృతిక సేనాని అరుణోదయ నాగన్న నివాళి సభఈనెల 11 తేదీన సాయంత్రం నాలుగు గంటలకు ఖమ్మం నగరం లోని భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగును. గురువారం పూలే ప్రాంగణంలో అరుణోదయ నాగన్న కళా మిత్రులు పోస్టర్ ఆవిష్కరణ చేయటం జరిగింది. నివాళి సభకు నాగన్న అభిమానులు పార్టీలకు అతీతంగా కళాకారులు మేధావులు ఉద్యమకారులు అన్ని సంఘాల నాయకులు విప్లవ సంఘాలు కవులు కళా కారులు వివిధ కళాకారుల సంస్థల బాధ్యులు అందరూ పాల్గొని జయప్రదం చేయా లని కోరారు. ఈ సభకు హైదరాబాద్ నుంచి ప్రజా వాగ్గేయకారులు సినీ రచయితలు ప్రజా గాయకులు పాల్గొంటారు ఈ కార్యక్రమంలో అరుణోదయ నాగన్న కళామిత్రులు తెలంగాణ శ్రీను, పాగి వెంకన్న పమ్మి రవి, కాల్వకట్ట జాన్, మిమిక్రీ సుధాకర్ బొమ్మెర ముత్యం, వెంగళ కుమారి, అలవాల నందు, గోవింద, గురవయ్య, దప్పు శ్రీకాంత్, గాదెర వెంకన్న, నకరికంటి వెంకటేశ్వర్లు, వల్లెపు సోమరాజు గోగుల ఆది ఇంకా అరుణోదయ నాగన్న మిత్రులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మం

## బోనకల్ మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు - -పోలీస్ కమీషనర్ సునీల్ దత్




మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :

రాష్ట్ర ముఖ్యమంత్రి శుక్రవారం ఖమ్మం జిల్లా చింతకాని మండలం జగన్నాథపురం మత్కేపల్లి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించనున్న రైతు ఆశీర్వాద సభ నేపథ్యంలో ఖమ్మం-- బోనకల్ ప్రధాన రహదారిపై ప్రత్యేక ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఖమ్మం జిల్లా చింతకాని మండలం, మత్కేపల్లి క్రాస్ రోడ్, జగన్నాథపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభకు వచ్చే రైతులు, ప్రజలు, అధికారులు, మీడియా, తదితర వాహనాలు మినహా ఖమ్మం నుండి బోనకల్ కు సాధారణ వాహనాల రాకపోకలు నిలిపివేయడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ రద్దీ ని దృష్టిలో పెట్టుకొని ఉదయం 6:00 గంటల నుండి రాత్రి 12:00 గంటల వరకు ఆంక్షలు అమలులో వుంటాయని, ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలు వెళ్లాలని సూచించారు.ఖమ్మం నుంచి వయా పందిళ్లపల్లి, చింతకాని, బోనకల్, ఆంధ్రకు వెళ్లే వాహనాలు నేలకొండపల్లి మీదుగా వెళ్లాలని, అదేవిధంగా బోనకల్లు నుంచి ఖమ్మం వైపు వచ్చే వాహనాలు వైరా మీదుగా రావాలన్నారు. ధాంసలాపురం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు దగ్గర నుంచి బోనకల్ బ్రిడ్జి వరకు సాధారణ వాహనాల రాకపోకలు అనుమతించ బడదన్నారు. హైదరాబాదు నుంచి మీటింగ్ కి వచ్చే విఐపి వాహనాలు కోదాడ, నేలకొండపల్లి, ముదిగొండ లోని వల్లపురం నుంచి మీటింగ్ స్థలం కి త్వరగా చేరుకోవచ్చు.రైతు ఆశీర్వాద సభ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం వాహనాల పార్కింగ్ మార్గాలు-చింతకాని మండలం, జగన్నాథపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలోరైతు ఆశీర్వాద సభ కు వచ్చే ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ రద్దీ నివారణకు మండలాల వారీగా ప్రత్యేక వాహనాల పార్కింగ్ ఏర్పాట్లు చేయడమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ప్రజలు తమకు కేటాయించిన మార్గంలో ప్రయాణించి, సంబంధిత పార్కింగ్ ప్రదేశాల్లో మాత్రమే వాహనాలను నిలిపివేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తమ మండలానికి కేటాయించిన రూట్ ద్వారా మాత్రమే ప్రయాణించాలన్నారు. పోలీసు అధికారులు మరియు ట్రాఫిక్ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలి. ప్రధాన రహదారులపై వాహనాలను నిలిపి వేయకుండా సభవిజయవంతానికి సహకరించాలన్నారు.---రూట్ నెం. -- 1 (పార్కింగ్ నెం. 1 నుండి 5 వరకు) క్రింది మండలాల నుండి వచ్చే ప్రజలు రూట్ నెం. 1 ద్వారా వచ్చి వారికీ కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలిపివేయాలి.---ఖమ్మం (టౌన్ & రూరల్)కామేపల్లినేలకొండపల్లిముదిగొండకామేపల్లిసింగరేణితిరుమలాయపాలెం.----రూట్ నెం. -- 2 (పార్కింగ్ నెం. 7, 8 మరియు 15) క్రింది మండలాల నుండి వచ్చే ప్రజలు రూట్ నెం. 2 ద్వారా రావాలి.చింతకానివైరాఏన్కూరుదమ్మపేట కల్లూరుపెనుబల్లిసత్తుపల్లివేంసూరుచంద్రుగొండ----రూట్ నెం. -- 3 (పార్కింగ్ నెం. 10, 11, 12, 13 మరియు 14)క్రింది మండలాల నుండి వచ్చే ప్రజలు రూట్ నెం. 3 ద్వారా రావాలి.మధిరఎర్రుపాలెంబోనకల్----వి ఐ పి పార్కింగ్ : 9ప్రత్యేక పార్కింగ్ వి.వి.ఐ.పి. పార్కింగ్ - నెం. 6: వి.ఐ.పి.లు మరియు ప్రభుత్వ అధికారులు :9

# ఖమ్మం జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై పెరుగుతున్న దాడులు

### కేసులను నీరుగారుస్తున్న అధికారులు

### ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్



మీడియా టుడే ఖమ్మం ఆర్సి

ఖమ్మం జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై దాడు లు రోజురోజుకు పెరిగిపోతున్నాయి, ఈ దాడులపై బాధితులు పెడుతున్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను అధికారులు నీరుగారుస్తున్నారని ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్ గురువారం ఒకప్రకటనలో ఆరోపించారు. బాణోతు కళా వతి అనే బాధిత మహిళ ఖమ్మంలోని రామచంద్రయ్య నగర్ నివాసి, ఒంట రి మహిళ తన తమ్ముడు వీరన్నపై కొందరు భౌతిక దాడికి పాల్పడగా అతని తరుపున స్థానిక పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు నిమిత్తం వెళ్లగా గత 3వ తేదీన రాత్రి 12 గంట ల సమయంలో బోడపట్ల నరేష్ తాగి వచ్చి తనపై అస భ్యంగా ప్రవర్తిస్తూ.., జాకెట్ చింపి, చీర గుంజి కులం పేరుతో మరో అన్ పార్లమెంట్ లాంగ్ వేజ్ తో తిడుతూ.. తనపై పాశవికం గా చేసిన దాడులపై అధికారులు చర్యలు తీసుకోవడంలో నిర్లిప్తంగా ప్రవర్తిస్తున్నారని విమర్శిం చారు. నిందితులకు ఖమ్మం మున్సి పల్ 20వ డివిజన్ మాజీ కార్పోరేటర్ భర్త, మాజీ మంత్రి అనుచరుడు అండ దండలు ఉన్నాయని ఆరోపించారు. అదేవిధంగా రఘునాథపాలెం మండ ల కేంద్రం నివాసి బాణోత్ వెంకటేష్ పై అదే గ్రామానికి చెందిన నామాల నరేష్ గత మాసం 5వ తేదీన కత్తుల తో దాడికి పాల్పడ్డాడని ఆరోపించా రు. నరేష్ తోపాటు పవన్ అనే వ్యక్తి కూడా ఈ దాడిలో పాల్గొన్నాడని పేర్కొంటూ.. ఈ కేసు విషయంలో కూడా అధికారులు సత్వర చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వహిస్తున్నారని ఆరోపించారు. తొలుత ప్రస్తావించిన బాణోత్ కళావతి అంశాన్ని ఎస్సీ ఎస్టీ కమిషన్ తో పాటు ఖమ్మం జిల్లా కలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేయడం జరిగిందని భద్రు నాయక్ తెలిపారు. ఇక బాధితుడు బాణోత్ వెంకటేష్ విషయంపై రఘునాథ పాలెం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ విధమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అధికారులు రాజకీయ ఒత్తిడిలకు తలొగ్గకుండా చిత్తశుద్ధితో దర్యాప్తు చేసి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో సంజీవరావు దాఖలు చేసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో స్టేషన్ బెయిల్ ఇచ్చారు. రఘునాథ పాలెం పీఎస్ లో మనకా వి విషయంలో పోలీసులు విచారణ చేయలేదు, కేసు నమోదు చేయలేదు. బాణోతు ఝాన్సీ కేసు విషయంలో కూడా పోలీసులు ఎటువంటి విచారణ, కేసు నమోదు చేయకుండా చేతులు దులిపేసుకున్నారు. కొన్ని కేసులలో ఎఫ్ఐఆర్ చేసీ, చార్జ్ షీటు విషయంలో ఈ అట్రాసిటీ కేసులను ఫాల్స్ కేసులుగా చిత్రీకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళావతి కేసు విషయంలోనైనా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. ఈ మేరకు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డికి భద్రు నాయక్, వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి బాధిత మహిళతో కలిసి ఫిర్యాదు చేశారు.

# శాతవాహనలో ఘనంగా బంజారాల 'తీజ్' ఉత్సవాలు



కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , జూలై 09 :

శాతవాహన విశ్వవిద్యాలయ లైబ్రరీ ప్రాంగణంలో బంజారా విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వర్షాకాల సాంస్కృతిక పండుగ 'తీజ్ ఉత్సవాలు' గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. బంజారా సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింబించేలా నిర్వహించిన ఈ వేడుకలకు విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు హాజరవగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాతవాహన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే తీజ్ పండుగ బంజారాల విశిష్ట సంస్కృతికి అద్దం పడుతుందని కొనియాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుంటూనే, తమ మూలాలను, సాంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. క్యాంపస్‌లో ఇలాంటి సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల మధ్య ఐక్యత, సృజనాత్మకత పెరుగుతాయని అన్నారు.గౌరవ అతిథిగా ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ బంజారా సమాజం చాలా భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ తీజ్ పండుగకు ఎంతో ప్రాముఖ్యత ఉందని ఇది వారి సంస్కృతికి అద్దం పడుతుందని ఈ ఉత్సవాలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలన్నారు. అలాగే విశిష్ట అతిథులుగా ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్, ఆర్ట్స్, లా కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ బంజారా సంస్కృతి కలకాలం నిలవాలంటే వారి ఆచార సంప్రదాయాలైన పండగలను వివిధ కార్యక్రమాలను జరుపుకోవాలని తెలిపారు. సైన్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రమాకాంత్ తదితరులు పాల్గొని వేడుకలను పర్యవేక్షించారు.అనంతరం ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించిన బంజారా విద్యార్థి సంఘం ప్రతినిధులను, విద్యార్థులను అతిథులు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు విశ్వవిద్యాలయ అధికారులను, ఆచార్యులను సాంప్రదాయబద్ధంగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు అనిల్, తరుణ్, రామక్రిష్ణ, వైష్ణవి, దివ్య బుల్లి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి అభివృద్ధికి రూ.4 కోట్లు,

### మూడు వార్డుల్లో సీసీ రోడ్ల పనులకు శ్రీకారం,

### 11, 28, 33వ వార్డుల్లో నిర్మాణాలకు ప్రారంభం

### - ప్రతి వార్డులో అభివృద్ధి పనులే లక్ష్యం : టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా మీడియా టుడే బ్యూరో, జూలై 9.** సంగారెడ్డి పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు మరో కీలక అడుగు పడింది. రూ.4 కోట్ల వ్యయంతో మూడు వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. 11వ వార్డులోని శిల్పా వెంచర్‌లో రూ.1.40 కోట్లతో, 33వ వార్డులో రూ.1.60 కోట్లతో, 28వ వార్డులో రూ.1 కోట్లతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ పనులతో ఆయా ప్రాంతాల్లో ఏళ్లుగా ఎదురవుతున్న రహదారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ఈ సందర్భంగా నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డి అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఎమ్మెల్యే జగ్గారెడ్డి కృషి, సహకారంతో పట్టణానికి భారీ స్థాయిలో నిధులు మంజూరవుతున్నాయని తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నాణ్యమైన పనులు చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులను స్వాగతిస్తూ, తమ ప్రాంతాల్లో రహదారి సమస్యలు పరిష్కారమవుతాయని హర్షం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనితా సంతోష్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డీఈ రఘు రాథోడ్, బ్లాక్ అధ్యక్షుడు జార్జ్, కూన సంతోష్, టౌన్ అధ్యక్షుడు కిరణ్ గౌడ్, మహేష్, రవి నాయక్, తులసిరామ్, దశరథ్ రెడ్డి, శైలేష్ రెడ్డి, శ్రీశైలం, సతీశ్ రెడ్డి, నవాజ్, అశ్విన్, కో-ఆప్షన్ సభ్యుడు బబ్బు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ప్రారంభం,

**కార్మికులకు స్థానికంగానే ఆధునిక వైద్య సేవలు**

**ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తాం.. రూ.200 కోట్లతో జిల్లా ఆసుపత్రి అభివృద్ధి: మంత్రులు**

**వివేక్ వెంకటస్వామి, దామోదర్ రాజనర్సింహ**

**ఈఎస్ఐ ఏర్పాటు చేసినందుకు మంత్రులకు జగ్గారెడ్డి కృతజ్ఞతలు**



**సంగారెడ్డిజిల్లా,మీడియా టుడే బ్యూరో, జూలై 9.** పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్న సంగారెడ్డి జిల్లాలో కార్మికులకు నాణ్యమైన వైద్య సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఈఎస్ఐ డిస్పెన్సరీని రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం ప్రారంభించారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కార్యక్రమంలో పాల్గొన్నారు మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు వైద్య చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సంగారెడ్డిలోనే అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు ఈ డిస్పెన్సరీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 80 లక్షల కుటుంబాలు ఈఎస్ఐ సేవలపై ఆధారపడుతున్నాయని, ఆసుపత్రులు, డిస్పెన్సరీల్లో అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు.ఆర్సీపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో ప్రస్తుతం లేని ప్రత్యేక వైద్య సేవలను వచ్చే ఆరు నెలల్లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు ప్రకటించారు. అక్కడ 20 పడకల డయాలసిస్ యూనిట్‌తో పాటు వచ్చే ఏడాది కార్డియాలజీ కేంద్రాన్ని కూడా ప్రారంభిస్తామని తెలిపారు. శంషాబాద్, రామగుండం, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు.మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే ఏడు ఈఎస్ఐ డిస్పెన్సరీలు పనిచేస్తుండగా, ఎనిమిదో డిస్పెన్సరీ ప్రారంభం కార్మికులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రూ.200 కోట్లతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని సూపర్ స్పెషాలిటీ కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. కార్డియాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, క్యాన్సర్ చికిత్స, ట్రామా కేర్, ఈఎన్‌టీ, నేత్ర వైద్య సేవలను జిల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 104 ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేస్తూ అత్యవసర వైద్య సేవలను మరింత బలోపేతం చేస్తున్నట్లు వెల్లడించారు.జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రధాన పారిశ్రామిక జిల్లాగా ఎదుగుతున్న సంగారెడ్డిలో కార్మికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, వారికి మెరుగైన వైద్య సదుపాయాల కల్పన అత్యంత అవసరమని పేర్కొన్నారు.టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మాట్లాడుతూ, సంగారెడ్డిలో ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు కోసం నిర్మలా జగ్గారెడ్డి చేసిన విజ్ఞప్తికి వెంటనే స్పందించి మంజూరు చేసిన మంత్రి వివేక్ వెంకటస్వామికి, సహకరించిన మంత్రి దామోదర్ రాజనర్సింహకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ డిస్పెన్సరీతో వేలాది మంది పారిశ్రామిక కార్మికులకు స్థానికంగానే వైద్య సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమన్నారు.కార్యక్రమంలో ఈఎస్ఐ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎన్. గౌతమ్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌లు వనిత సంతోష్, అంజమ్మ సత్యనారాయణ, వైద్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# సూపర్ ఎల్‌నినో ప్రభావం పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి

**రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో వరి సాగు చేయ వద్దు**

**తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను విస్తృతంగా ప్రోత్సహించాలి**

**జూలై 15 తర్వాత జలాశయాల నీటి నిల్వల ఆధారంగా పంటలపై రైతులకు మార్గదర్శకాలు**

**మహారాష్ట్ర, కర్ణాటక వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలి**

**సూపర్ ఎల్‌నినోను పంటల వైవిధ్యీకరణకు అవకాశంగా మలుచుకోవాలి**

**వ్యవసాయం, సాగునీరు, వర్షపాతం పరిస్థితులపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర మంత్రులు, సీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే జూలై 9**

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సూపర్ ఎల్‌నినో ప్రభావం, రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో నీటి నిల్వలు, ఖరీఫ్ పంటల ప్రణాళికపై రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ , జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ , ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్ మిషన్ భగీరథ ఇఇంట్రా నాగభూషణం ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, జూలై 9 నాటికి రాష్ట్రంలో 15 శాతం వర్షపాతం లోటు నమోదైందన్నారు. 14 జిల్లాల్లో సాధారణ వర్షపాతం, 19 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు.కృష్ణా బేసిన్‌లో గతేడాదితో పోలిస్తే నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని, ఇప్పటివరకు ఎగువ రాష్ట్రాల నుంచి ఎలాంటి ప్రవాహం రాలేదన్నారు. ప్రస్తుతం శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో తాగునీటికి మాత్రమే సరిపడా నీరు అందుబాటులో ఉందన్నారు. గోదావరి బేసిన్‌లోని ఎస్సారెస్పీ, నిజాంసాగర్, సింగూరు, కడెం, ఎల్లంపల్లి ప్రాజెక్టులకు ఇప్పటివరకు వరద రాలేదని, వచ్చే వారం రోజులపాటు భారీ వర్షాల అవకాశాలు లేవని వాతావరణ శాఖ అంచనా వేసిందన్నారు.నిపుణుల అంచనాల ప్రకారం ఈ సీజన్‌లో ఆగస్టులో మాత్రమే సాధారణానికి సమీపంలో వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, జూలైలో 25 శాతం, ఆగస్టులో 9 శాతం, సెప్టెంబరులో 42 శాతం, అక్టోబరులో 55 శాతం లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్నారు. మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వచ్చే వరదలపైనే కృష్ణా, గోదావరి ప్రాజెక్టులు నిండే పరిస్థితి ఆధారపడి ఉందని, ఆ అవకాశాలు కూడా పరిమితంగానే ఉన్నాయని తెలిపారు.గోదావరి, కృష్ణా బేసిన్ పరిధిలో నీటి నిల్వలు తక్కువగా ఉన్నందున ఈ ఖరీఫ్‌లో సాగునీటి విడుదలకు ప్రణాళికలు లేవని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని మంత్రి ఆదేశించారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల పరిధిలో సాధ్యమైన మేరకు నీటిని తరలించి చెరువులు, కుంటలు నింపేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.సాగునీటి లభ్యత లేని ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేయవద్దని స్పష్టమైన సందేశం ఇవ్వాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని సూచించారు. రైతు వేదికలు, ప్యాక్స్‌ల ద్వారా రైతులకు నీటి లభ్యత, వర్షపాతం అంచనాలపై విస్తృత అవగాహన కల్పించాలని, ప్రతి రైతు వాస్తవ పరిస్థితును తెలుసుకుని పంటలు సాగు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. సూపర్ ఎల్‌నినో ప్రభావం, జలాశయాల్లో నీటి కొరతపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని సూచించారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, వాతావరణం, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజాప్రతినిధులు, రైతులకు సమాచారం అందించాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, జూలై 15 తర్వాత జలాశయాల్లో నీటి నిల్వలను సమీక్షించి ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు స్పష్టమైన సూచనలు ఇవ్వాలని ఆదేశించారు.ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో వరద పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద వస్తే వెంటనే నీటిని ఎత్తిపోసేలా పంపింగ్ వ్యవస్థలను సిద్ధంగా ఉంచాలని, అప్పటివరకు అందుబాటులో ఉన్న నీటిని తాగునీటి అవసరాలకే ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ, సూపర్ ఎల్‌నినో పరిస్థితి వాస్తవమని, ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మలుచుకోవాలని అన్నారు. రాష్ట్రంలో 132 లక్షల ఎకరాల సాగు లక్ష్యానికి గాను ఇప్పటివరకు 55 లక్షల ఎకరాల్లో మాత్రమే సాగు జరిగిందన్నారు. జిల్లాలోని నీటి వనరుల పరిస్థితిని పరిశీలించి పంటల వైవిధ్యీకరణను విస్తృతంగా ప్రోత్సహించాలని, ఆయిల్‌పామ్, ఉద్యాన పంటలు, పట్టు పరిశ్రమకు అనుకూల పంటలు, తక్కువ నీటితో సాగయ్యే పంటలను ప్రోత్సహించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని, రైతులకు వాస్తవ పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలియజేస్తూ అవగాహన కల్పించాలని ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ సంబంధిత అధికారులతో.. జిల్లాలోని నీటి లభ్యత, పంటల సాగు పరిస్థితులను సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**ఇబ్రహీంపట్నం, జూలై 9(మీడియా టుడే):** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరంలాంటిదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హన్మంత్ రెడ్డి అన్నారు.ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంచాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 40 మంది లబ్ధిదారులకు రూ.14.47 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరుతున్నాయని వారు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి బైరిక రమాకాంత్ రెడ్డి, సహకార సంఘం డైరెక్టర్ పంది రమేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు నూకం బాలరాజు, కార్యదర్శి చిందం శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు గుడిమల్ల చంద్రయ్య, మార సురేష్, దాసరమోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## చిలుకూరు మండల నూతన ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరించిన బండి మోహన్ బాబు

**చిలుకూరు జూలై 09(మీడియా టుడే ప్రతినిధి):**



చిలుకూరు మండల నూతన ఎస్ఐగా బండి మోహన్ బాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఎస్ఐ గా పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా స్టేషన్ సిబ్బంది, పలువురు ప్రముఖులు మోహన్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారుఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాల అరికడతామని, దానితో పాటు మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, ఈ వ్ టీజింగ్, పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని ఎస్ఐ తెలిపారు.

## చెరుగుట్టపై విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలం ప్రత్యేక గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం

**సర్పంచ్ కంచ ఆంజనేయులు ఆధ్వర్యంలో గ్రామస్తులు, వార్డు సభ్యుల సమక్షంలో నిర్ణయం**



**మీడియా టుడే కల్వకుర్తి నియోజకవర్గ ప్రతినిధి జులై 09**

కల్వకుర్తి మండలం: జీడిపల్లి గ్రామంలో ప్రతిపాదిత విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటుకు చెరుగుట్ట ప్రాంతంలో స్థలాన్ని కేటాయిస్తూ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామ ప్రజలకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడం, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామపంచాయతీ ప్రతినిధులు తెలిపారు.సర్పంచ్ కంచ ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి చెరుగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా స్థలాన్ని కేటాయించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సబ్‌స్టేషన్ ఏర్పాటు వల్ల గ్రామంలో విద్యుత్ సరఫరా మరింత మెరుగుపడటంతో పాటు వ్యవసాయానికి, గృహ వినియోగదారులకు ప్రయోజనం కలుగుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం. శ్రీను, గ్రామపంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు పుష్పలత, భీమయ్య, ఖాజామైనది, భూలక్ష్మి, రామకృష్ణ, రాములమ్మ, భాస్కర్, గ్రామపంచాయతీ సిబ్బంది అర్జున్, నాగయ్యతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి దోహదపడే ఈ నిర్ణయాన్ని గ్రామ ప్రజలు స్వాగతించారు.

## భక్తిశ్రద్ధలతో బొడ్రాయి ప్రతిష్ఠ.

**-ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి.**



**మహబూబ్‌నగర్, జూలై09(మీడియా టుడే):-**

మహబూబ్‌నగర్ మండల పరిధిలోని అడవి వెంకటాపురం గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి. ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామస్తుల సంప్రదాయబద్ధంగా ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలో నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామదేవతలు, కులదేవతలు గ్రామ ప్రజలందరినీ కాపాడుతూ సుఖశాంతులు, ఐశ్వర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు. గ్రామ అభివృద్ధి, ప్రజల ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణలో ఇటువంటి ఆధ్యాత్మికంగా భావనతో గ్రామ ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగుతూ అభివృద్ధి పథంలో కొనసాగాలని సూచించారు. అలాగే ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని, మౌళిక వసతుల కల్పనతో పాటు ప్రతి వర్గానికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నదని వివరించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. గ్రామంలోని శివ ఆంజనేయ స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద ఆశీర్వాదం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం గ్రామంలోని హనుమాన్ గుట్ట పైన వెలసిన స్వయంభూ వినాయక స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు వెంకటాపురం శ్రీనివాస్ యాదవ్, గ్రమ సర్పంచ్ నారాయణ ఉప సర్పంచ్ గోపాల్, సుధాకర్ రెడ్డి , మన్యంకొండ దేవస్థానం కమిటీ సభ్యులు అలివేల, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.